



వివరాలు-2లో

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎన్నికల్లో

పాకలపాటి రఘువర్మని గెలిపించండి




నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

www.suryaa.com

బుధవారం
26-2-2025
పేజీలు 14

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం





# చూస్తే కల్తీ.. తింటే పట్టీ..!



- హెూటల్స్, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలపై కొరవడిన పర్యవేక్షణ
- నిల్వపదార్థాలు.. కల్తీ నూనెతో వంటకాలు
- అనారోగ్యం పాలవుతున్న ప్రజలు

**నరసన్నపేట, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:**

ఉత్తరాంధ్ర జిల్లాల్లో నిర్వహిస్తున్న హెూటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, డాబాలు అనారోగ్యానికి కేంద్ర బిందువులుగా మారుతున్నాయి. ఆహార భద్రత అధికారులు కనీస పర్యవేక్షణ కొరవడడంతో కల్తీ ఆహార పదార్థాలు, కల్తీ నూనెలు, వాడకూడని రసాయనిక పదార్థాలు ఉపయోగిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెడుగుడు ఆడుతున్నారు. ముఖ్యంగా నరసన్నపేట పట్టణంలో వున్న హెూటల్స్, దాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ల్లో నిల్వ ఉన్న ఆహారం తింటూ.. ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు.

అధిక వేడితో ఉన్న ఆహారాన్ని ప్లాస్టిక్ ప్లేట్లు కవర్లపై వేయగానే అది కరిగి రసాయనాలు విడుదలవుతాయి. అవి ఆహారంతో

మిగతా 2లో



# నేడు టిఎస్సార్ ఆధ్వర్యంలో ఆర్.కే. బీచ్ వద్ద 40వ మహా కుంభాభిషేకం

అవధాని మాడుగుల నాగఫణి శర్మకు ఆవధాన బ్రహ్మ బిరుదు ప్రదానం
కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి వెల్లడి



**విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :**

కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో విశాఖపట్నం ఆర్.కే.బీచ్ వద్ద గత 39 సంవత్సరాలుగా మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన మహా కుంభాభిషేకం ఈ ఏడాది కూడా వైభవంగా జరగనుంది. డా. టి. సుబ్బరామిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 26 న ఆర్.కే.బీచ్ వద్ద 40వ మహా కుంభాభిషేకం జరగనున్నట్లు టిఎస్సార్ తెలిపారు. మంగళవారం సిరిపురం సమీపంలోని టిఎస్సార్ నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహా కుంభమేళా పవిత్ర జలాలతో అభిషేకం ఈ ఏడాది ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళా నుండి తీసుకొచ్చిన పవిత్ర

మిగతా 2లో



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- పోలింగ్ ఏర్పాట్ల వివరాలను వెల్లడించిన రిటర్నింగ్ అధికారి ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలో ఓటు హక్కు వినియోగించుకోనున్న 22,493 మంది ఉపాధ్యాయులు



**విశాఖపట్టణం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :**

ఫిబ్రవరి 27వ తేదీన జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు యంత్రాంగం సిద్ధంగా ఉందని, ఆ దిశగా పటిష్ట ఏర్పాట్లు చేశామని రిటర్నింగ్ అధికారి, విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. 22,493 మంది ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద తాగునీరు, షామియానాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఓటర్లు సులభంగా పోలింగ్ కేంద్రంలోకి చేరుకునే విధంగా మహిళలకు, పురుషులకు వేర్వేరుగా క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కు 48 గంటల ముందుగానే సైలెంట్ పిరియడ్ అమల్లోకి వస్తుందని, 144 అమల్లోకి వస్తుందని, ఆ సమయంలో ఎలాంటి ప్రచారాలూ చేయరాదని పేర్కొన్నారు. 25వ తేదీ సాయంత్రం 4.00 గంటల నుంచి పోలింగ్ ముగిసే వరకు సైలెండ్ పిరియడ్ ఉంటుందని స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఏఆర్వో, ఈస్ట్ ఏసీపీతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లు, ఇతర అంశాల గురించి రిటర్నింగ్ అధికారి వివరించారు.

**123 పోలింగ్ కేంద్రాల్లో ఓటెయ్యనున్న 22,493 మంది**

ఉత్తరాంధ్ర పరిధిలోని 123 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటి వద్ద అన్ని రకాల కనీస వసతులు కల్పించామని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా 144 సెక్షన్

మిగతా 2లో



## ఆరుబయట చెత్త కనిపించరాదు

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

వివరాలు-2లో

## జిల్లాను ప్రమాద రహిత పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దాలి

జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

వివరాలు-2లో



# ఉపాధిలో ప్రగతి చూపించకపోతే చర్యలు తప్పవు



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 25 , మేజర్ న్యూస్ :**

ఉపాధిహామీ క్రింద చేపట్టిన సిసి రోడ్లు, డ్రైన్లు, బిటి రోడ్లు, గోకులాలు, వేతనాలు, పని దినాల కల్పనలో ప్రగతి కనిపించకపోతే, సంబంధిత ఏఈలు, ఏపిఓలపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ హెచ్చరించారు. ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టిన సాధారణ పనులు, కన్వర్జెన్సీ వర్క్స్ పై కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం సమీక్షా సమావేశం జరిగింది. ముందుగా మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు విడతలుగా సుమారు రూ.184 కోట్ల విలువైన 2900 కన్వర్జెన్సీ పనులను మంజూరు చేయడం జరిగిందని, వీటిలో 1728 పనులు పూర్తికాగా, మరికొన్ని ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. ఇంకా ప్రారంభం కాని 261 పనులను వచ్చే సోమవారంలోగా ప్రారంభించాలని ఆదేశించారు. విజయనగరం, గజపతినగరం, గరివిడి, గంట్యాడ, దత్తిరాజేరు డెంకాడ, జామి, వేపాడ మండలాల్లో ప్రారంభం కాని పనులు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. అలాగే పనులను పూర్తిచేయడంలో భోగాపురం, విజయనగరం, డెంకాడ, గజపతినగరం, గంట్యాడ, గరివిడి, వంగర,

మిగతా 2లో

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

రహదారుల భద్రతకు అవగాహన కల్పించాలి - జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ సమావేశ మందిరంలో నగర పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చితో కలసి రహదారి భద్రత కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం విశాఖ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల ద్వారా సంభవించిన మరణాలు క్షతగాత్రుల వివరాలను, వారికి ప్రభుత్వం

మిగతా 2లో

# అధ్యాపకులతో మద్యం అమ్మించిన చరిత్ర వైసీపీది

ఎవరు మంచి చేస్తారో బేరీజు వేసుకుని ఓటేయ్యండి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన రఘువర్మను గెలిపించాలన్న గంటా



**విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :బి**

భవిష్యత్ తరాలకు విద్యా బుద్ధులు నేర్పాల్సిన అధ్యాపకులతో మద్యం షాపుల దగ్గర ఉద్యోగాలు చేయించిన ఘనత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. టీడీపీ కార్యాలయంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం నాడు గురువులను ఘనంగా సత్కరించుకునే సత్ సంప్రదాయాన్ని తెలుగుదేశం పార్టీ తీసుకు వచ్చిందని తెలిపారు. ఎవరి హయంలో విద్యారంగం అభివృద్ధి చెందిందో బేరీజు వేసుకుని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన పాకలపాటి రఘువర్మకు మొదటి ప్రాధాన్య ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అందుబాటులో ఉండే వర్మ పట్ల ఉపాధ్యాయ లోకం సానుకూలతతో ఉందన్నారు. అధ్యాపకుల అభిప్రాయాలకు విలువనిచ్చే విద్యా శాఖ మంత్రి లోకేష్ నేతృత్వంలో ఆ రంగం విశేష అభివృద్ధి చెందుతుందని చెప్పారు.

**ఊసరవెల్లి మాటల జగన్**

టీడీపీకి 23 మంది ఎమ్మెల్యేల బలం ఉన్నప్పుడు కనుసైగ చేస్తే ప్రతిపక్ష హెూదా పోతుందని వెటకారంగా మాట్లాడిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు కేవలం 11 మంది ఎమ్మెల్యేల బలంతో ప్రతిపక్ష హెూదా డిమాండ్ చేయడం ఊసరవెల్లిని గుర్తు చేస్తుందని గంటా శ్రీనివాసరావు మండిపడ్డారు.

మిగతా 2లో



# అదనపు విద్యుత్ లోడును క్రమబద్ధీకరించుకోండి

గృహ విద్యుత్ వినియోగదారులకు

50 శాతం రాయితీతో మార్చి 1 నుంచి జూన్ 30 వరకు గడువు

ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి

2లో

సూర్య
విశాఖపట్నం, బుధవారం 26 ఫిబ్రవరి 2025

# ఆరుబయట చెత్త కనిపించరాదు

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్




**పార్వతీపురం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :**
స్వచ్ఛ సుందర పార్వతీపురంలో భాగంగా ఆరుబయట చెత్త కనిపించరాదని, ఆ దిశగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పంచాయతీ అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ పార్వతీపురంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ తన ఛాంబరులో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుబయట చెత్త కనిపించకుండా ఉండేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఇందుకు స్వచ్ఛంధ్రా కార్పొరేషన్ సహకారం తీసుకోవాలని చెప్పారు. ప్రతి మునిసిపాలిటీ, పరిసర పంచాయతీల నుంచి ఇద్దరు ఆసక్తి గల యువకులను ఎంపిక చేయాలని సూచించారు. ఇందుకు ఎంపీడీఓ, మునిసిపల్ కమిషనర్లు సంయుక్తంగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపిక చేసిన యువతకు మార్చి 1వ తేదీ నుంచి పారిశుధ్యంపై శిక్షణను నిర్వహిస్తామని, ఈ శిక్షణకు అవసరమైన ప్రతిపాదనలను సమర్పించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా రాబోయే ఆరు మాసాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అవసరమయ్యే నిధుల వివరాలను స్వచ్ఛంధ్రా కార్పొరేషన్ కు పంపించాల్సి ఉందని అన్నారు. భవిష్యత్తులో చెత్త ఆరుబయట కనిపించకుండా చర్యలు చేపట్టి, చెత్త నుంచి సంపదను సృష్టించాలని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, జట్టు ఆశ్రమం సభ్యులు వి.పద్మజ, డివిజనల్ పంచాయతీ అధికారి ఎం.నాగభూషణ రావు, డీఎల్డీఒలు రమేష్ రామన్, వి.వి.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను ప్రమాద రహిత పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్

**పరవాడ, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:**
ఫ్యాక్టరీలలో భద్రతా చర్యలు, నిబంధనలు తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. జె.ఎన్.పి.సి. పరవాడ లోగల ఎం ఏ ఎస్ ఆర్ ఎమ్ నందు ఫ్యాక్టరీలలో భద్రత ప్రక్రియ పై మంగళవారం జరిగిన వర్కుషాపుకు జిల్లా కలెక్టరు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆ కార్యక్రమం నకు హాజరైనటువంటి వివిధ ఫ్యాక్టరీల ప్రతినిధులను ఉద్దేశించి జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఫ్యాక్టరీలలో తీసుకోవలసిన భద్రతా చర్యలు గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, వాటిని తప్పకుండా పాటించాలని సూచించారు. అనకాపల్లి జిల్లా పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చెంది, ఎటువంటి ప్రమాదం జరగకుండా 'జీరో యాక్సిడెంట్' నినాదంతో ప్రతి యాజమాన్యం పనిచేయాలని సూచించారు. ఫ్యాక్టరీ, కార్మికుల భద్రతలో భాగంగా ప్రతి ఒక్క కార్మికుడు కలిసికట్టుగా యాజమాన్యంతో సహకరించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని సూచించారు. ఈ భద్రతా ప్రక్రియలో భాగంగా ప్రతి కెమికల్ ఫ్యాక్టరీ నందు జరుగుచున్న ప్రక్రియ పై వివిధ ప్రమాదాల గుర్తింపు అధ్యయనాలు చేయించి వాటికి తగు విధమైన భద్రతా వ్యవస్థలను ఏర్పాటుచేయాలని తెలిపారు. మరియు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగ పరచుకుని ఆ ఫ్యాక్టరీలో పనిచేసే మిగతా కార్మికులకు వాటిని వివరించి, భద్రతా చర్యలను పటిష్ట పరచుకోవలసినదిగా కోరారు. అనకాపల్లి జిల్లాను ప్రమాద రహిత పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దాలని పరిశ్రమల యాజమాన్యానికి తెలియజేసారు. ఈ కార్యక్రమం నందు. జె న్ పి సి సెక్రెటరీ జెట్టి సుబ్బారావు, ఎస్.ఓ.హెచ్.ఎస్ ప్రెసిడెంట్ రామ్ సుబ్బారావు, జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, విశాఖపట్నం జే.శివశంకర్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, విజయనగరం జీ.వీ.వీ.ఎస్ నారాయణ, అచ్యుతాపురం ఇండస్ట్రీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మన్నే ప్రసాద్, వివిధ ఫ్యాక్టరీల ప్రతినిధులు, సుమారు 170 మంది మరియు సేఫ్టీ నిపుణులు పాల్గొన్నారు.

# అదనపు విద్యుత్ లోడును క్రమబద్ధీకరించుకోండి

## గృహ విద్యుత్ వినియోగదారులకు

## 50 శాతం రాయితీతో మార్చి 1 నుంచి జూన్ 30 వరకు గడువు

## ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :**
అదనవు లోడును స్వచ్ఛందంగా క్రమబద్ధీకరించుకొనే గృహ విద్యుత్ వినియోగదారులకు డెవలప్మెంట్ ఛార్జీల చెల్లింపులో రాయితీని అందించనున్నామని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆదేశాలకు అనుగుణంగా అదనపు లోడు ను క్రమబద్ధీకరించుకొనే గృహ వినియోగదారులకు 50 శాతం రాయితీ ని మార్చి 1 వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు ఇవ్వనున్నామని తెలిపారు. లి సంస్థ పరిధిలోని 11 జిల్లాలలో ఉన్న గృహ విద్యుత్ వినియోగదారుల లో కొంతమంది వినియోగదారులు తాము ఏపీఈపీడీసీఎల్ తో కుదుర్చుకున్న ఒప్పందపు లోడుకన్న ఎక్కువ లోడ్ కలిగిన విద్యుత్ పరికరాలను (ఎయిర్ కండిషనర్లు, వాటర్ హీటర్లు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు మొదలగు వాటిని) ఎప్పటికప్పుడు తమ గృహాలలో విద్యుత్ శాఖ అధికారులకు నివేదించకుండా, అదనపు లోడును క్రమబద్ధీకరించుకోకుండా విద్యుత్ ను వినియోగించటం వలన ఊహించని విద్యుత్ లోడ్ పెరిగి, ట్రాన్స్ఫార్మర్లపై అధికభారం పడటం వలన విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు, లో వోల్టేజీ, ఫ్యూజ్ పోవటము, ట్రాన్స్ ఫార్మర్లలో లోపములు లేక కాలిపోవటము వంటివి జరుగుతున్నాయన్నారు. లి ఈ లోపాలను అధిగమించేందుకు గృహ విద్యుత్ వినియోగదారులకు స్వచ్ఛందంగా అదనపు లోడును క్రమబద్ధీకరించుకోనేందుకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. లి వినియోగదారులు విద్యుత్ కనెక్షన్ పొందే సమయంలో తీసుకున్న లోడు కంటే అదనపు లోడు ను క్రమబద్ధీకరించుకోవాలనే గృహ వినియోగదారులు ప్రస్తుతం ఒక కిలోవాట్ కి రూ.2200 (డెవలప్మెంట్ చార్జీలు రూ.2000, సెక్యూరిటీ డిపాజిట్ రూ.200 తో కలిపి) చెల్లించవలసి ఉంటుందని, కానీ అదనపు లోడు క్రమబద్ధీకరణకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేవారు కిలోవాట్ కి సెక్యూరిటీ డిపాజిట్ తో కలిపి కేవలం రూ.1200 చెల్లిస్తే సరిపోతుందన్నారు. లి అదేవిధంగా రెండు కిలోవాట్లకు ప్రస్తుతం రూ.4400 ఐతే రాయితీ పోగా రూ.2400, 3 కిలోవాట్లకు ప్రస్తుతం రూ.6600 ఐతే రాయితీ పోగా రూ.3600, 4 కిలోవాట్లకు ప్రస్తుతం రూ.8800 ఐతే రాయితీ పోగా రూ.4800 చెల్లించవచ్చని తెలిపారు. లి ఈపీడీసీఎల్ పరిధిలో ఉన్న 61,12,989 మంది గృహ విద్యుత్ వినియోగదారులకు రాయితీ వర్తిస్తుందని తెలిపారు. జూన్ 30వ తేదీ వరకు వినియోగదారులు అన్ని ఎలక్ట్రిసిటీ రెవిన్యూ కార్యాలయాల్లోను, మీ సేవ కేంద్రాల ద్వారా, ఈపీడీసీఎల్ వెబ్సైట్ www.apeasternpower.com లో దరఖాస్తు చేసుకుని తగిన చార్జీలను చెల్లించి అదనపు లోడును క్రమబద్ధీకరించుకోవచ్చన్నారు. లి ఇప్పటివరకు 11 జిల్లాల్లో 8,84,116 కిలోవాట్లను క్రమబద్ధీకరించుకోవలసిన 8,35,755 సర్వీసులను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ రాయితీ ని వినియోగించుకొని అదనపు లోడును జూన్ 30 లోపు క్రమబద్ధీకరించుకోవాలని సంస్థ పరిధిలోని గృహ వినియోగదారులకు సీఎండీ విజ్ఞప్తి చేసారు. పూర్తి వివరాలకు 1912 నంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు.

# ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎన్నికల్లో పాకలపాటి రఘువర్మని గెలిపించండి

**విజయనగరం టౌన్ , ఫిబ్రవరి25, మేజర్ న్యూస్ :**
ఈనెల 27న జరగనున్న ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ గెలుపునకు టీడీపీ, జనసేన క్యాడర్ కృషిచేయాలని జనసేన నేతలు గురాన అయ్యలు, ఆదాడమోహనరావు, పెంటతిరుపతిరావు పిలుపునిచ్చారు. మంగళవారం గురాన అయ్యలు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో వాళ్ళు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా ఉన్నత సేవలు అందించి, ఉత్తరాంధ్ర సమస్యలు మీద పోరాటాలు చేసిన ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి రఘు వర్మ కు మద్దతు ఇస్తున్నామన్నారు.పాకలపాటి రఘువర్మ ఒక పర్యాయం శాసన మండలి సభ్యునిగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషిచేశారని, మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు.రఘువర్మ వంటివారు శాసన మండలిలో ఉంటే విద్యా రంగ సంబంధమైన అంశాలపై మంచి నిర్ణయాలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తంచేశారు.రఘువర్మకి తెలుగుదేశం, జనసేన మద్దతు ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయ ఓటర్లు రఘువర్మకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పిన్నింటి జయకృష్ణ , దంతులూరి రామచంద్రరాజు పాల్గొన్నారు

# చూస్తే కల్తీ... తింటే పట్టీ..!

కలిసి పేగుల్లో చేరి క్యాన్సర్, భయానక వ్యాధులకు కారణమవుతున్నాయి. పిల్లల్లో ఎదుగుదల సమస్య హార్మోనుల సమతుల్యతకు ప్లాస్టిక్ లో రసాయనాలే కారణమని నిపుణుల మాట, చర్మవ్యాధులు థైరాయిడ్ వంటి పెరిగిపోతున్నాయి. మెరిసేదంతా బంగారం కాదు, మనం తినేదంతా మంచి ఆహారం ఏమీ కాదు, ఉరుకుల పరుగుల జీవితంలో ఏమి తింటున్నామో ఏమి తాగుతున్నాము చాలామంది పట్టించుకోవడం లేదు. ఆకలైతే ఆ సమయానికి అందుబాటులో ఉన్న ఆహారంతోనో.. హోటల్ ను ఆశ్రయించడంతోనూ.. ఆకలి తీర్చుకుంటున్నారు. అయితే అక్కడ దొరుకుతున్న ఆహారంలో జరుగుతున్న కల్తీ తినే ప్లేట్ల నుంచి, మొదలై నిషేధిత ప్లాస్టిక్ విచ్చలవిడి ఉపయోగంతో ప్రజా ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నేడుతుంది.

**కాగితాల్లోనే చట్టాలు**

కల్తీ ఆహారాన్ని తయారుచేసిన అమ్మిన దాచిన ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ యాక్ట్ 2006 ప్రకారం శిక్ష జరిమానా విధిస్తారు. ఆహార విక్రయ కేంద్రాల్లో నెలకు 12 ప్రాంతాల్లో నమూనాల సేకరించి, పరీక్షలు నిర్వహిస్తారు. ఆహారంలో కల్తీ జరిగినట్లు గుర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. పాలు, టీ, తేనె, పసుపు, నెయ్యి, పప్పు , హోటలలో ఆహారము, శీతల పానీయాల నాణ్యత గుర్తింపునకు నమూనాలు తీసుకోవాలి. వాటిని లేపకు పంపి ఫలితాల ఆధారంగా చర్యలు చేపట్టాలి. అయితే పట్టణంలో తనిఖీలే జరగకపోవడంతో ఇంక చర్యలు ప్రసక్తి ఎలా ఉంటుంది. ప్రజారోగ్యముతో చెడుగుడు ఆడుతూ నిర్వహిస్తూ ధనార్జనే ధ్యేయముగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న వర్తకులు, కనీస తనిఖీలు నిర్వహించని అధికారులు ఉన్నన్నాళ్ళు ప్రజా ఆరోగ్య భద్రత గగనమే.

**ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్**

పార్వతీపురం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ : స్థానిక మార్కెట్ యార్డ్ లోని ఈవీఎంల గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ మంగళ వారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ వి ఎమ్ లు నిక్షిప్తంగా భద్రపరచిన గోడౌన్ ను పీరియాడిక్ తనిఖీల్లో భాగంగా అక్కడ భద్రత, గోడౌన్ కు వేసిన సీల్ లను నిశితంగా పరిశీలించారు. ఈవిఎమ్ గోడౌన్ వద్ద భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఒ కే.హేమ లత, కలెక్టర్ కార్యాలయ ఇన్ చార్జి పరిపాలనాధికారి జయ, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

తరపున అందజేసిన వివరాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా గుర్తు తెలియని వాహనాల ద్వారా ప్రమాదానికి గురైన బాధితులకు అందుతున్న పరిహారం గురించి సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యల గూర్చి కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మేజర్ రోడ్లలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు, పాఠశాల, కళాశాలల పరిసర ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయవలసిందిగా జివియంసి అధికారులను ఆదేశించారు. రోడ్ల పై జీబ్రా మార్కింగ్, రోడ్డుకు ఇరువైపులా మార్కింగ్ లు ఏర్పాటు చేయాలన్నారు. పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్ ను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలన్నారు. అవసరమైన చోట బస్ షెల్టర్ల ఏర్పాటుతో పాటు భారీ వాహనాలు నిలిపేందుకు ట్రక్-బేలు ఏర్పాటు చేసేందుకు జివియంసి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో అనుమతించబడిన హోర్డింగ్ లు మాత్రమే ఉండాలని, ప్రమాదకరమైన అనుమతి లేని హోర్డింగులు , బ్యానర్లు తదితర ప్రకటనలను తొలగించాలన్నారు. నగరంలో ఫుట్ పాత్ లు ఆక్రమణలకు గురి కాకుండా ప్రజలు వినియోగించుకునేలా పోలీస్ , జివియంసి అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన కూడళ్లతో పాటు అవసరమైన చోట సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. రోడ్డు మధ్యలో ఉన్న చెట్ల వల్ల రోడ్లపై వాహనదారులకు లైటింగ్ ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి గత సమావేశంలో చర్చించిన అంశాలను చేపట్టిన పురోగతిని సభ్యులకు తెలియజేసారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా అధికారి సిహెచ్ శ్రీనివాసరావు, డిసిపి-2 మేరీ శాంతి, పోలీసు, వైద్యారోగ్య శాఖ అధికారులు , జీవీఎంసీ అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధిలో ప్రగతి చూపించకపోతే చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

బొండపల్లి, గుర్ల, జామి మండలాల పనితీరు అధ్వాన్నంగా ఉందని చెప్పారు. వారం లోగా ప్రతీ మండలంలో కనీసం 50 శాతం పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. రాజాం, వేపాడ, పూసపాటిరేగ, బాడంగి మండలాల పనితీరుపట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇప్పటివరకు సుమారు రూ.62 కోట్ల విలువైన పనులు మాత్రమే పూర్తి అయ్యాయని, మిగిలిన రూ.120 కోట్లలో వారానికి రూ.30 కోట్లు ఖర్చు చేసేవిధంగా లక్ష్యాలను నిర్దేశించాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న రూ.51 కోట్ల విలువైన బిల్లులు ఈ వారంలో వచ్చే అవకాశం ఉందని చెప్పారు. బిటి రహదారుల నిర్మాణంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సుమారు రూ.47 కోట్లతో 60 కిలోమీటర్ల మేర 39 బిటి రోడ్ల నిర్మాణానికి పనులు మంజూరు చేయగా, ఇప్పటివరకు కేవలం రూ.3కోట్లు విలువైన ఒక్క పని మాత్రమే పూర్తి అయ్యిందని చెప్పారు. ఉపాధి పథకంలో పనిచేస్తున్న ఏపిఓల పనితీరుపై కలెక్టర్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పేదలకు పని కల్పించడంలో ఎందుకు నిర్లక్ష్యం చూపిస్తున్నారని నిలదీశారు. ఇప్పటివరకు 1016 గోకులాలను మంజూరు చేయగా, ఇంకా పూర్తి చేయకపోవడం పట్ల అంసతృప్తిని వ్యక్తం చేశారు. సోమవారం నాటికి ఈ పనులు పూర్తి చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. వంద రోజుల పని కల్పన తీరు కూడా అధ్వాన్నంగా ఉందన్నారు. సుమారు 54వేల కుటుంబాలకు వంద రోజుల పని కల్పించాల్సి ఉండగా, ఇప్పటివరకు 13,247 కుటుంబాలకు మాత్రమే పని కల్పించడం జరిగిందన్నారు. వారంలో ప్రతీ మండలంలో కనీసం 30 శాతం ప్రగతి కనిపించాలని ఆదేశించారు. జిల్లాలో సగటు వేతనంపైనా అసంతృప్తి వ్యక్తం చేశారు,. ప్రస్తుతం ఉన్న రూ.227.81 సగటు వేతనాన్ని, రేపటినుంచి పని గంటలను పెంచడం ద్వారా కనీసం రూ.250కి పెంచాలని ఆదేశించారు. జిల్లాలో ఈ ఏడాది 7750 ఫారమ్ పాండ్స్ నిర్మాణం లక్ష్యం కాగా, ఇప్పటివరకు 889 మాత్రమే నిర్మాణం చేపట్టడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ మండలంలో కనీసం 25 శాతం పనులు ప్రారంభం కావాలని ఆదేశించారు. అదేవిధంగా 11,158 సోక్ పిట్స్ నిర్మాణం లక్ష్యం కాగా, ఇప్పటివరకు 850 మాత్రమే పూర్తి అయ్యాయని అన్నారు. వచ్చే సోమవారం నాటికి కనీసం 50 శాతం సోక్పిట్స్ నిర్మాణం పూర్తి కావాలని అన్నారు. ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ప్రతీ అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి, ఇంకో నెల మాత్రమే గడవు ఉందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, పనులను వేగవంతం చేయడం ద్వారా ఈ ఏడాది లక్ష్యాలను ఖచ్చితంగా సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఎస్ఈ ఎం.శ్రీనివాస్, డ్వామా పిడి ఎస్.శారదాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేడు టిఎస్సార్ ఆధ్వర్యంలో ఆర్.కే. బీచ్ వద్ద 40వ మహా కుంభాభిషేకం

(మొదటి పేజీ తరువాయి)


జలాలతో అభిషేకం చేయడం విశేషమని టి. సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. సాగరతీరాన బుధవారం ఉదయం 9.30 గంటల నుండి కోటి 8 లక్షల శివలింగాలకు మహా కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. పంచామృతం, సుగంధ ద్రవ్యాలు, పళ్ళరసాలతో భక్తులచే స్వయంగా అభిషేకం చేయించి, వారికి రుద్రాక్షలు, పసుపు తాళ్ళు అందజేయడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు స్వామి వారి కళ్యాణం, 4.30 గంటలకు హోమం జరుగుతుందన్నారు. అనంతరం భక్తులను ఉద్దేశించి టి. సుబ్బరామిరెడ్డి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ హాస్య నటులు బ్రహ్మానందం, అవధాని మాడుగుల నాగఫణి శర్మ హాజరుకానున్నారు. కార్యక్రమం లో డా. మాడుగుల నాగఫణి శర్మకు ఆవధాన బ్రహ్మ బిరుదు ప్రదానం చేయనున్నట్లు టిఎస్సార్ తెలిపారు. కైలాసాన్ని తలపించే దృశ్యకావ్యం సాయంత్రం 6 గంటల నుండి ఓం నమః శివాయ సంగీత, నృత్య, నాటక వైభవం లో నాట్యం, నాటకం, పద్యం కీర్తన, గానం సమ్మిళితమైన కళా ప్రదర్శన తో శివ పార్వతుల కల్యాణ కథ,దక్ష యజ్ఞ దృశ్యకావ్యం ప్రదర్శితమవుతుందని టిఎస్సార్ తెలిపారు .ప్రఖ్యాత కళాకారులు గుమ్మిడి గోపాలకృష్ణ దర్శకత్వం, పద్యరచన లో ఆకట్టుకోనున్న ఈ కళారూపాల్లో 45 మంది కళాకారులు పాల్గొనున్నారు. అనంతరం నంది అవార్డు గ్రహీత వంకాయల మారుతి ప్రసాద్ బృందం చే పౌరాణిక డ్రామా ప్రదర్శించబడుతుంది.

# అధ్యాపకులతో మద్యం అమ్మించిన చరిత్ర వైసీపీది

(మొదటి పేజీ తరువాయి)

వై నాట్ 175 అంటూ ఎన్నికలకు వెళ్లి 11 సీట్లకు పరిమితమైన జగన్ ప్రజా తీర్పు నుంచి గుణపాఠం నేర్వకపోవడం విచారకరమన్నారు. సభ్యత్వం పోతుందనే తపనతోనే అసెంబ్లీకి హాజరయ్యారు తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాదని మాజీ సీఎం వైఖరిని తప్పు పట్టారు. అయిదేళ్ల అధికారంలో ఓకే ఒక్కసారి మీడియా సమావేశాన్ని నిర్వహించిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఆ మీడియా ద్వారానే ప్రభుత్వంపై పోరాడతానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకప్పుడు వైసీపీ అనే పార్టీ ఉండేదని, తర్వాత చరిత్ర పుటల్లో కలిసి పోయిందని భావితరాల వారు పుస్తకాల్లో చదువుకుంటారని తెలిపారు. వైసీపీ మునిగిపోయిన పడవ అని ఏరోజు ఎవరు ఆ పార్టీ వీడుతారో తెలీని పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. ఆఖరికి ఏ-2 విజయసాయి రెడ్డి కూడా ఆ పార్టీకి గుడ్ బై చెప్పారని, దీనంతటికీ జగన్మోహన్ రెడ్డి ఒక్కరే కారణమన్నారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి పాల్గొన్నారు.

# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రఘువర్మ విజయానికై నాయకుల ప్రచారం



**పరవాడ, ఫిబ్రవరి 25 ,మేజర్ న్యూస్:**
ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాకలపాటి రఘువర్మ అభ్యర్థత్వాన్ని బలపరచడానికి జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఆదేశాలతో పరవాడ జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ లో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను కలిసి మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కూటమి నాయకులు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు లక్ష్మణరావు , పంచకర్ల ప్రసాద్ , మాజీ ఎంపీపీలు పైల జగన్నాథ రావు,మాసవరపు అప్పలనాయుడు , పెందుర్తి మాజీ జెడ్పిటిసి రెడ్డి నారాయణరావు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , పరవాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా , రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు , పరవాడ పెద్దచెరువు ఆయకట్టు దారుల సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు , అవగడ్డ అప్పలనాయుడు గారు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు

# సర్వం సిద్ధం



విధిస్తామని చెప్పారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు వీలుగా సుమారు 739 మంది అధికారులను, సిబ్బందిని కేటాయించామని వివరించారు. అందులో 148 మంది పీవోలు, 148 మంది ఏపీవోలు, 295 మంది ఓపీవోలు ఉన్నారని తెలిపారు. వీరితో పాటు 148 మంది మైక్రో అబ్జర్వర్లు కూడా ఉంటారని చెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలో మొత్తం 22,493 మంది ఓటర్లు ఉన్నారని వారిలో పురుషులు 13,508, మహిళలు 8,985 ఉన్నారని, వారంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. వారందరికీ ఓటర్ స్లిప్పులను కూడా పంపిణీ చేశామని వివరించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ ఛైర్లు సమకూర్చామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం ఎండ వేడిమి తగలకుండా షామియానాలు, తాగునీరు, బయోటాయిలెట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

**ఉత్తరాంధ్రలో పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల వివరాలు**

శ్రీకాకుళంలో 31, విజయనగరంలో 29, పార్వతీపురం మన్యంలో 15, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 11, విశాఖపట్టణంలో 13, అనకాపల్లిలో 24 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని రిటర్నింగ్ అధికారి వివరించారు. ఇదిలా ఉండగా శ్రీకాకుళంలో మొత్తం 5,035 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 3,416, మహిళలు 1,619 ఉన్నారని తెలిపారు. విజయనగరంలో 3,270 మంది పురుషులు, 1,953 మంది మహిళలు కలిసి 5,223 మంది ఓటర్లు ఉన్నారన్నారు. పార్వతీపురంలో 1,574 మంది పురుషులు, 759 మంది మహిళలు వెరసి 2,333 మంది, అల్లూరి సీతారామరాజు జిల్లాలో మొత్తం 1,488 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 920, మహిళలు 568 మంది ఉన్నారని చెప్పారు. విశాఖపట్టణంలో 2,539 మంది పురుషులు, 2,990 మహిళలు వెరసి 5,529 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. అనకాపల్లి జిల్లాలో 2,885 మంది ఓటర్లు ఉండగా వారిలో 1,789 మంది పురుషులు, 1,096 మంది మహిళలు ఉన్నట్లు పేర్కొన్నారు.

**ఫిబ్రవరి 27 ఉదయం 08.00 నుంచి సాయంత్రం 04.00 గంటల వరకు పోలింగ్**

పోలింగ్ ఫిబ్రవరి 27వ తేదీ ఉదయం 08.00 నుంచి సాయంత్రం 04.00 గంటల వరకు జరగనుందని, దీనికి సంబంధించిన అన్ని రకాల ప్రక్రియలను అధికార యంత్రాంగం మొదలు పెట్టిందని విశాఖపట్టణం జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అన్ని రకాల చర్యలు చేపట్టామన్నారు. మార్చి 03వ తేదీన కౌంటింగ్ ప్రారంభమవుతుందని, 08వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని స్పష్టం చేశారు.

**ఏయూలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు**


పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేసేందుకు అనువుగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. 26వ తేదీ ఉదయం 6.00 గంటల నుంచి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వద్ద పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ అందజేస్తారని చెప్పారు. అలాగే 27వ తేదీ సాయంత్రం 6.00 గంటల నుంచి పోలింగ్ సిబ్బంది నుంచి రిసెప్షన్ కేంద్రం వద్ద మెటీరియల్ స్వీకరిస్తారని పేర్కొన్నారు. మెటీరియల్ ను, సిబ్బందిని తరలించేందుకు అనువుగా తగినన్ని వాహనాలను అందుబాటులో ఉంచామని వెల్లడించారు. అన్ని జిల్లాలకు తగినంత మెటీరియల్ సిద్ధం చేశామని పేర్కొన్నారు.

**శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా.. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు**

ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా తగినంత మందిని నియమించామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ ఏజెంట్లు, సిబ్బందితో పాటు ఓటర్లు కూడా పోలింగ్ కేంద్రం లోపలికి సెల్ ఫోన్లు తీసుకెళ్లరాదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. హోటళ్లు, లాడ్జిలు, ఫంక్షన్ హాళ్లలో ముందస్తు తనిఖీలు నిర్వహిస్తామని, అనుమానిత వ్యక్తులు ఉంటే చర్యలు తీసుకుంటామని చెప్పారు. సైలెంట్ పిరియడ్ అమల్లో ఉన్న సమయంలో బయట జిల్లాల వ్యక్తులు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో ఉండరాదని స్పష్టం చేశారు. సమావేశంలో ఏఆర్వో, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, తూర్పు ఏసీపీ మూర్తి పాల్గొన్నారు.

# నకిలీ ఉద్యోగ నియామకాలపై నిగ్గు తేల్చాలి

**చీపురుపల్లి ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్:**



ఆర్ ఈ సీ ఎస్ లో గత ప్రభుత్వ హయంలో జరిగిన నియామకాల్లో నకిలీ ధ్రువపత్రాల ఉద్యోగాలు పొందిన వారి గుట్టు విప్పాలని సామాజిక న్యాయ పోరాట కమిటీ అధ్యక్షుడు గంటాన అప్పారావు డిమాండ్ చేశారు. రెస్కో సంస్థలో గత తొమ్మిదేళ్లుగా అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని కూటమి ప్రభుత్వంలోనైన న్యాయం జరగాలని గంటాన అప్పారావు కోరారు. స్థానిక విలేకరులకు ఆయన సోమవారం ప్రకటన విడుదల చేశారు. తాను గత నాలుగు ఏళ్లుగా ఆర్ఇసిఎస్ లో ఎనర్జీ అసిస్టెంట్లు నియామకం 116 సి ప్రకారం రిజిస్ట్రార్ వారి ఆమోదం లేకుండా నియామకాలు జరగడమే కాకుండా అందులో అనేక అక్రమాలు జరిగాయని, ముఖ్యంగా నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు ఇచ్చి ఉన్నారని అనేకమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. కానీ ఇప్పుడు ఆరుగురు అభ్యర్థులకు మాత్రమే నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. మిగతా నకిలీ వారికి నోటీసులు ఎందుకు ఇవ్వలేదు, అసలు విషయం బయటకు రావాలంటే ఏపీ ఈపీడీసీఎల్ విజిలెన్స్ వారి నివేదిక బయట పెట్టాలని డిమాండ్ చేశారు. విజిలెన్స్ నివేదికతో ఆధారలుతో అక్రమాలు బయట పడతాయన్నారు. గచ్చల వలస సుబస్టేషన్ లో రేవల్ల కన్నం నాయుడు దొంగ సర్టిఫికెట్లుతో పనిచేస్తున్న వ్యక్తి పై ఆరోపణలపై విచారణలో నిర్ధారణ కాగా ఈపీడీసీఎల్ వారు కన్నం నాయుడు ని ఉద్యోగం నుండి తొలగించి ఎఫ్ఐఆర్ ను నమోదు చేసి ఉన్నారని తెలిపారు. సదరు కన్నం నాయుడు ఉత్తర ప్రదేశ్ లో చదివినట్లు ఉండడం అది దొంగ సర్టిఫికేట్ అని నిర్ధారణ అయ్యిందని చెప్పారు. అదే కాలేజీలో చదివిన వాళ్ళు పేర్లను విచారణలో నివేదించుగా వారిలో కొందరికి మాత్రమే నోటీసులు ఇచ్చినట్టుగా తెలిసిందన్నారు. సదురు ఎండి పై ఎంక్వయిరీలు వేసినప్పటికీ ఎం డి వారి క్రింద పనిచేసిన వారి డిపార్ట్మెంట్ వారినే ఎంక్వైరీ ఆఫీసర్ గా ఉండడం వలన తనకు నచ్చినట్లు నివేదికలో వ్రాయించు కుంటున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే ని మెప్పించుట కొరకు, తన తప్పులను కపిపుచ్చుకోవడానికి కొత్తగా ఆరుగురిని నియమించినట్లు తెలిసిందన్నారు. వారిలో సుధీర్, కరకం, లావణ్య. రాంబాబు, రవి, నాగమణి, చిన్న బంటుపల్లి కి చెందిన మరో వ్యక్తిని నియమించారని ఆరోపించారు. వీటికి కూడా ఎటువంటి ఆమోదాలు, ఉత్తర్వులు లేవని చెప్పారు. కావున తక్షణమే ఆర్ఇసిఎస్ ఎండిని తొలగించి ఎండి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అతను చేసిన అక్రమాలు పై ఎంక్వయిరీ జరగాలంటే ఐ ఏ ఎస్ స్థాయి అధికారిని నియమించి ఎంక్వైరీ చేయించాలని కోరారు. ఒక అధికారి గత 9 ఏళ్లుకు పైబడి ఒకే సంస్థలో ఉద్యోగంలో కొనసాగడం ప్రభుత్వం కూడా ఆయననే కొనసాగించడానికి గల కారణాలు కేవలం అతను చేసిన అక్రమాలను, దోపిడీని కప్పి పుచ్చు కోవడానికి మాత్రమే అని ఆయన ఆరోపించారు.



## ప్రకృతి వ్యవసాయ రైతు రావడమోహనరావు ఘన సన్మానం..

**నరసన్నపేట ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ :**

ప్రకృతి వ్యవసాయమే ప్రధాన వృత్తిగా అవలంబిస్తూ, తను పండించే పంటల ద్వారా అందరికీ ఆరోగ్యాన్ని పంచి పెట్టాలనే ఉద్దేశంతో తన సొంత వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని నిర్వహిస్తున్న రావాడ మోహనరావుకు ఆమదాలవలస ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. నరసన్నపేట పట్టణంలో నివాసముంటున్న రావాడ మోహనరావు, సారవకోట మండలం పద్మాపురం వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయం నిర్వహిస్తూ, ఆదర్శవంతమైన వ్యవసాయాన్ని సేంద్రీయ ఎరువులతో నిర్వహణ బాధ్యతలు సమర్థవంతంగా గత కొన్ని ఏళ్ళు నుండి నిర్వహిస్తున్నారు. ఆరోగ్యవంతమైన పంటల అందించేందుకు తన వంతు చేస్తున్న ప్రయత్నానికి గుర్తింపునిస్తూ ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ కేంద్రం ఆమదాలవలస కృషివిజ్ఞాన్ కేంద్రం నందు గౌరవ సన్మానం నిర్వహించి ప్రకృతి వ్యవసాయ రైతుగా పురస్కారాన్ని అందించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ అధికారి త్రినాధ స్వామి రావడ మోహనరావుని అభినందించారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్న మోహన్ రావు ను ఆదర్శంగా తీసుకొని, ప్రకృతి పరిరక్షణ, సేంద్రియ ఎరువులతో నిర్వహించే వ్యవసాయాన్ని వలంబించాలని అన్నారు.

## పీసా చట్టంపై శిక్షణ కార్యక్రమం ముగింపు.




**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్).**

గుమ్మలక్ష్మీపురం మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 13 నుంచి 25 వరకు నిర్వహించిన పీసా చట్టం అవగాహన శిక్షణ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. పీసా చట్టంపై 27 పంచాయతీల్లో ఉన్న సర్పంచులు, ఎంపిటిసి లు, వార్డ్ మెంబర్లు, పీసా సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్ , మండల స్థాయి అధికారులకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు, సచివాలయం ఉద్యోగులకు పిసా చట్టం అధికారాలు, విధులు, హక్కులు అనే అంశాలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సాల్మన్ రాజు, పర్యవేక్షణ అధికారి దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## సుంకర వీధి యూత్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్సై రాజేష్ .





**సీతానగరం ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్.....**

మండల కేంద్రంలోని సుంకరవీధిలో మహాశివరాత్రి సందర్భంగా సుంకర వీధి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాలీబాల్ టోర్నమెంట్ ను సీతానగరం ఎస్ఐ ఎం.రాజేష్ ప్రారంభించారు. ముందుగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవడంవలన ఆరోగ్యంతో పాటు మానసిక విల్లాసం కలుగుతుందన్నారు. యువకులు క్రీడల్లో రాణించడం ఎంతో అవసరం అన్నారు. క్రీడలు యువతను ఉత్తేజ పరుస్తాయన్నారు. క్రీడ సర్టిఫికెట్లకు ఎంతో విలువ ఉంటుందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు, సైబర్ నేరాలు పట్ల కూడా అవగాహన కలిగి యువత సన్మార్గంలో నడవాలని కోరారు.ఎల్ వి ఆర్ సేవా సంస్థ చైర్మన్, పెదబోగీల మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్, కంకణపల్లి అరవింద్ కుమార్ మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలన్నారు. యువతకు, సేవా కార్యక్రమాలకు తమ సంస్థ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. రెండు రోజులపాటు నిర్వహించనున్న ఈ టోర్నమెంట్లో 14టీములు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.సుంకరవీధి నుండి 3 టీములు,బుడ్డిపేట, పెదభోగిలి నుండి 4, చినభోగిలి నుండి 3 టీములు,ఉన్నత పాఠశాల, దేవరవీధి నుండి టీములు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్లో ప్రధమ విజేత టీంకు 5000, ద్వితీయ విజేత టీముకు 3000 రూపాయల నగదు ఎల్ వి ఆర్ సేవా సంస్థ అందజేస్తున్నట్లు జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ,సుంకర వీధి యూత్ సభ్యులు. క్రీడాకారులు. గ్రామ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థికి ఓటు వేయాలి.




**పాయకరావుపేట ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్.**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థి పాకాలపాటి రఘువర్మ కు మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు కోరారు.ఈ మేరకు ఇంద్ర కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను,జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరి,కసింకోట సత్తిబాబు, ఇంజరపు సూరిబాబు,బోడపాటి శ్రీను,కువల కుమార్, శివలంక నాగమల్లి తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి మోక్షమెప్పుడు!



**దుంబ్రిగుడ,ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:-**

భక్తిభావాలు చాటుకునే వేదికగా నిలిచే దేవాలయాలు అసంపూర్తి నడుమ దర్శనమిస్తోంది. మండల కేంద్రం దుంబ్రిగుడలో మూడేళ్ల కిందట చాపరాయి జలవిహారి నిర్వాహణ బాధ్యత టెండర్ ద్వారా కొనసాగేది. జలవిహారి అభివృద్ధి, శివాలయం నిర్మాణానికి తీర్మాణం చేశారు. కాలక్రమేణ చాపరాయి జలవిహారి అభివృద్ధి బాధ్యతను ఐటీడీఏ ఎకో టూరిజంతో అభివృద్ధి చేసింది. దేవాలయ నిర్మాణానికి కొంతమేర నిర్మించి అసంపూర్తిగా వదిలేశారు. రెండేళ్లుగా అసంపూర్తి నడుమ దర్శనమిస్తుండడంతో భక్తులు ఆందోళన గురవుతున్నారు. ఇప్పటికైన ఐటీడీఏ యంత్రాంగం దృష్టిసారించి శివాలయ నిర్మాణాన్ని పూర్తి చేయించి భక్తులకు అందుబాటులో తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

## చక్కని విద్యను అందించడమే శంకర్ స్కూల్ లక్ష్యం

**విద్యార్థులు పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలి**
**శంకర్ స్కూల్ డైరెక్టర్ బొంతాడ మహేష్, శంకర్రావులు వెల్లడి**
**ఉల్లి భద్ర శంకర్ స్కూల్ లో ఘనంగా ఫేర్వెల్ ఫంక్షన్**




**గరుగుబిల్లి , ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్:**

చక్కని విద్యాబోధనే ఉల్లిభద్ర జంక్షన్ లో వున్న శంకర్ స్కూల్ లక్ష్యం అని శంకర్ స్కూల్ డైరెక్టర్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్ ), మరడాన శంకర్రావులు అన్నారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర జంక్షన్లో ఉన్న శంకర్ స్కూల్ ఫేర్వెల్ ఫంక్షన్ వేడుకలను మంగళ వారం పాఠశాల యాజమాన్య ప్రతి నిధులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమా లు ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన సమావేశంలో శంకర్ స్కూల్ డైరెక్టర్ బొంతాడ మహేశ్వర రావు, మరడాన శంకర్రావులు మాట్లాడు తూ విద్యార్థులు బాగా చదువుకుని ఇటు పాఠశాలకు అటు తల్లిదండ్రు లకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేకంగా ఒలింపి యాడ్ మరియు నవోదయ ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుంద న్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రైవే ట్ పాఠశాలల ఉపాధ్యక్షులు రౌతు వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్య దర్శి ఎస్ శ్రీనువాసరావు, తదితరు లు పాల్గొన్నారు.

## ముగిసిన జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం

**అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసేందుకు జ్ఞానజ్యోతిపై శిక్షణ**
**మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు వెల్లడి**
**జ్ఞానజ్యోతిలో నేర్చుకున్న అంశాలను చిన్నారులకు నేర్పించాలి**
**హెచ్ఎం ఎస్ ఎల్ పాత్రుడు, ఎంఈవో కొండలరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి..**

**గరుగుబిల్లి, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగ న్వాడి వర్కర్లకు జ్ఞానజ్యోతి కార్య క్రమంపై నిర్వహిస్తున్న శిక్షణా కార్య క్రమం మంగళవారంతో ముగిసింది. ఈసందర్భంగా జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయడంతో పాటు చిన్నారుల మాన సిక శారీరక అభివృద్ధి పరుగుపరి చేందుకు గాను అంగన్వాడీలకు జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమమును నిర్వహించడం జరిగిందన్నారు. జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా బాల్య సంరక్షణ విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈశిక్షణా కార్యక్రమం ద్వారా అంగన్వాడీ వర్కర్ల సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యమన్నారు. అదే విధంగా మూడు నుంచి 8 సంవత్సరాల వయస్సు లోపు పిల్లల యొక్క శారీరక మానసిక మేధోభివృద్ధికి కృషిలో భాగంగా ఈశిక్షణ కార్య క్రమం నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి(2) కె కొండలరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి, డి ఆర్ పి లు పి వెంకట నాయుడు, వి ధను%శీ%జయ నాయు డు, కె సింహాచలం, సి.ఆర్.పి బోను రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ అధికారులకు ఘన సన్మానం

**సన్మానించిన శంకర్ స్కూల్ యాజమాన్యం ప్రతినిధులు**
**శాలువ కప్పి సన్మానించిన డైరెక్టర్లు బొంతాడ మహేష్, శంకర్రావులు...**



**గరుగుబిల్లి,ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్:**

మండల విద్యాశాఖ అధి కారి (1) దత్తి అప్పలనాయుడు తోపాటు, విద్యాశాఖ అధికారి (2) కె కొండలరావులను శంకర్ స్కూల్ యాజమాన్య ప్రతినిధులు మంగళ వారం ఘనంగా సన్మానించారు. శంకర్ స్కూల్ లో మంగళవారం ఫేర్వెల్ వేడుకలను డైరెక్టర్ లు బొంతాడ మహేశ్వరరావు (మహేష్), మరడాన శంకర్రావులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా మండల విద్యాశాఖ అధికారి అప్పలనాయుడుతోపాటు, విద్యా శాఖ అధికారి(2) కొండలరావులకు శంకర్ స్కూల్ డైరెక్టర్లు బొంతాడ మహేష్, మరడాన శంకరరావులు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.

## నైపుణ్యతతోనే ఉపాధి అవకాశాలు

**సందడిగా పద్మావతి ఫేర్వెల్ డే**



**నరసన్నపేట డిసెంబర్ 25 మేజర్ న్యూస్:**

విద్యార్థులకు నైపుణ్యతతోనే ఉపాధి అవకాశాలు పొందవచ్చని వ్యక్తిత్వ వికాస నిపుణులు దుప్పల రవికుమార్ అన్నారు. మంగళవారం స్థానిక పద్మావతి జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫేర్వెల్ డే సందడిగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర్చుకున్న జ్ఞానం పది మందికీ ఉపయోగపడుతూ సమాజహితం కావాలని ఆయన అన్నారు. సాంకేతికంగా ప్రపంచం మారుతోందని ,రేపటి రోజుల్లో విప్లవాత్మకమైన మార్పులు రాబోతున్నాయన్నారు.దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం యువత పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గా ప్రసాద్ , పాగోటి రామచంద్ర రావు , ఎన్ కైలాస రావు, అధ్యాపక, విద్యార్థుల బృందం పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకుగా సాగాయి .

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

**ఎన్ వైకె, డిడి కె.వెంకట్ ఉజ్వల్**

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:**




పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని నెహ్రూ యువకేం ద్రం డిప్యూటీ డైరెక్టర్ కె.వెంకట్ ఉజ్వల్ పేర్కొన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళా శాల ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. యువత లక్ష్య సాధనవైపు అడుగులు వేయాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండా లన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్సీసీ అధికారి కెప్టెన్ వై.పోలినాయుడు, ఎన్ఎస్ ఎస్ పీవో డాక్టర్ ఆర్.శ్రీనివాస పాత్రో,ఎంవీ సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కూటమితోనే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం

**రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సన్యాసిరావు**

**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:-**

కూటమి ప్రభుత్వంతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సన్యాసిరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాలలో సందర్శించి ఏపీటీఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను గాలిలో వదిలేసి, అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ఇబ్బందులు పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల నిభద్ధతతో పని చేస్తోందన్నారు. రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఆయన కోరారు. పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలరాజు, తెదేపా మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు, విశాఖ 12వ వార్డు సర్పంచి సత్యం, మాజీ ఎంపీపీ దన్నేరావు, మాజీ సర్పంచ్ సుబ్బారావు, నాయకులు మారాజ్ తదితరులు పాల్గొన్నారు.



## తపాలా సేవలకు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ

**పోస్టల్ సూపరింటెండెంట్ వి హరిబాబు**

శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:



చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్, కె.ప్రకాష్, ఆంధ్రప్రదేశ్ లోని తపాలా కార్యాలయాలలో అందించే సేవలకు సంబంధించిన ఫిర్యాదులు , ఏదైనా ఇతర ప్రజా ఫిర్యాదులను మర్చి 6వ తేదీన సర్కిల్ ఆఫీస్, విజయవాడ 520 013 లో స్వీకరించుటకు నిర్ణయించినారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు నీలంరాజు రంగారావు, అసిస్టెంట్ డైరెక్టర్ (ఫిర్యాదులు %ఁ% నిర్వహణ), చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ వారి కార్యాలయం, ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్, విజయవాడ–520013 వారి కార్యాలయంకు పోస్ట్ ద్వారా ఫిబ్రవరి 28వ నాటికీ లేదా అంతకు ముందు చేరేలా పంపించ ప్రార్ధన. పోస్ట్ కవర్ పై "డాక్ అదాలత్" అని పెద్ద అక్షరములతో వ్రాసి పంపగలరు. ఫిర్యాదుదారు నేరుగా ఫిర్యాదుల పరిష్కారం కోసం మార్చి 06వ తేదీ 06 ఉదయం 11 గంటలకు డాక్ అదాలత్ కు చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ వారి కార్యాలయం, ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్, విజయవాడ –13 నందు హాజరుకావచ్చును. డాక్ అదాలత్ నందు గూగుల్ లింక్ https://meet.google.com /wsw-jeqa-jyi ద్వారా మార్చి 06 వ తేదీ ఉదయం 11:00 గంటల నుండి వర్చువల్ గా కూడా పాల్గొనవచ్చును. డాక్ అదాలత్ లో ఫిర్యాదును పరిశీలించిన తర్వాత ఫిర్యాదుదారునికి ఫిర్యాదు/ ఆర్జీ యొక్క పరిష్కారం లెటరు / ఇమెయిల్ ద్వారా తెలియజేయట జరుగుతుందని పోస్టల్ సూపరింటెండెంట్ వి హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆర్జీయుకేటి విజయవంతంగా నిర్వహించిన వైద్య శిబిరం

**డైరెక్టర్ బాలాజీ**



శ్రీకాకుళం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:

ఆర్జీయుకేటీ శ్రీకాకుళం క్యాంపస్–2 లో మంగళవారం, ఫిబ్రవరి 25 సహాయ మిత్ర సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరం ఆర్జీయూకేటీ శ్రీకాకుళం డైరెక్టర్ బాలాజీ, ఏఓ రామకృష్ణ, ఎఫ్ఓ వాసు, డీన్ అకడెమిక్స్ మోహన్ కృష్ణ చౌదరి,డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ రవి గేదల,క్యాంపస్2 ఇన్చార్జ్ సాగర్ సహకారంతో నిర్వహించబడింది. మెడికోవర్, జెమ్స్ హాస్పిటల్స్, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ తో కలిసి ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించగా, 300 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది ఇందులో పాల్గొన్నారు. శిబిరంలో చర్మ సంబంధిత సమస్యలు, సాధారణ ఆరోగ్య సమస్యలు, కంటి సమస్యల వంటి చికిత్సలను వైద్యులు అందించారు. ి హాయ మిత్ర సంస్థ మంచి విధంగా కొనసాగేందుకు ఆర్జీయూకేటీ శ్రీకాకుళం పరిపాలన విభాగం ఆశీర్వాదాలు అందజేసింది. ఈ సందర్భంగా నిర్వాహకులు వైద్య శిబిరం విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## యాత్రను విజయవంతం చెయ్యాలి

**సహాయ కమిషనర్**



చీపురుపల్లి ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్:

ఉత్తరాంధ్ర కల్పవల్లి, చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి యాత్రను సమర్ధవంతంగా నిర్వహించాలని జ ధర్మాదాయ దేవాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ కె శిరీష సూచించారు. మార్చి రెండు, మూడు, నాలుగు తేదీలలో చీపురుపల్లిలో జరగనున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి వార్షిక జాతర ఏర్పాట్లు ఆమె మంగళవారం పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల దర్శనార్థం ఏర్పాటుచేసిన బారికేడ్లను భక్తుల రద్దీ సమయములో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలన్నారు. అమ్మవారి దర్శనం అయిన తరువాత భక్తులు మరొక మార్గం నుండి ఆలయం వెలుపలకు వెళ్లే విధంగా క్యూ లైన్ వుండాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా త్రాగునీరు, అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రసాద వితరణ, మొక్కుబడి చెల్లింపుల వద్ద గందరగోళ పరిస్థితి లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. చీపురుపల్లి పరిధిలోని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఆమె తో పాటు దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాసరావు ఉన్నారు.

## శ్రీశివపార్వతుల కల్యాణ మహోత్సవంకు ఏర్పాట్లు పూర్తి

**ప్రముఖ యజ్ఞ యాగ కర్త ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజీ ఆధ్వర్యంలో కళ్యాణం**

**బివిపురంలోని జగదీశ్వర స్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవం**

**బొత్స సత్యమునాయుడు బ్రదర్స్ మరియు చక్రధర్, జగదీష్...**

గరుగుబిల్లి,ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్:



మండల పరిధిలోని బురద వెంకటాపురం గ్రామంలోని శ్రీజగదీశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం నిర్వహించనున్న శివపార్వతుల కళ్యాణ మహోత్సవముకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ ధర్మకర్తలు బొత్స సత్యము నాయుడుతోపాటు, బొత్స చక్రధర్, బొత్స జగదీష్ లు తెలిపారు. ఈమేరకు ఉదయం అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు. అనంతరం శ్రీజగదీశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వీరఘట్టముకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగ కర్త ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ పర్య వేక్షణలో శ్రీశివపార్వతుల కల్యాణ మహోత్సవంను అంగరంగ వైభ వంగా నిర్వహించనున్నామని బొత్స చక్రధర్, బొత్స జగదీష్ లు తెలిపారు. ఈమేరకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించాలని చక్రధర్, జగదీష్ లు కోరారు. కళ్యాణ మహో త్సవం సందర్భంగా మధ్యాహ్నం భారీ ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమమును నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదమును స్వీకరిం చాలని పేర్కొన్నారు.

## ఫారం పాండ్స్ నిర్మాణాల పనులు పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి

**పెద్దూరులో చేపడుతున్న ఫారం పాండ్స్ పనులు పరిశీలన**

**ఉపాధి పనుల్లో నిర్దేశించిన లక్ష్యాల ను అధిగమించాలి... ఏపీఓ గౌరీనాథ్**



గరుగుబిల్లి, ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్:

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో నిర్మాణం చేపడుతున్న ఫారం పాండ్స్ పను లను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల పరిధి లోని పెద్దూరు గ్రామపంచాయతీలో చేపడుతున్న ఫారం పాండ్స్ పనుల ను మండల ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీనాథ్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈసం దర్భంగా ఎంపీడీవో పైడితల్లి మాట్లా డుతూ గ్రామపంచాయతీల వారిగా ఫారం పాండ్స్ నిర్మాణం పనులకు సంబంధించి ఆయా గ్రామ పంచా యతీల క్షేత్ర సహాయకులకు లక్ష్యా లను నిర్దేశించారు. నిర్దేశించిన లక్ష్యా లు మేరకు ఫారం పాండ్స్ పనులను పూర్తి చేయాల్సి ఉందని తెలియ జేశారు. గ్రామ పంచాయతీల్లో ఫారంపాండ్స్ పనులుతో పాటు, పండ్ల తోటల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీల్లో చేపడుతున్న ఉపాధి పనులకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించా ల్సి ఉందని మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ మండల గౌరీనాథ్ తెలిపారు.

## ముగిసిన జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం

**అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసేందుకు జ్ఞానజ్యోతిపై శిక్షణ**


**మండల విద్యాశాఖ అధికారి జి.సూర్యదేవుడు వెల్లడి.**



సీతానగరం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:

మండలలో జోగంపేట కేజీబీవీ పాఠశాలలో అంగ న్వాడి వర్కర్లకు జ్ఞానజ్యోతి కార్య క్రమంపై నిర్వహిస్తున్న శిక్షణా కార్య క్రమం మంగళవారంతో ముగిసింది. ఈసందర్భంగా జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి జి.సూర్యదేవుడు మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయడంతో పాటు చిన్నారుల మాన సిక శారీరక అభివృద్ధి పరుగుపరి చేందుకు గాను అంగన్వాడీలకు జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమమును నిర్వహించడం జరిగిందన్నారు. జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా బాల్య సంరక్షణ విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈశిక్షణా కార్యక్రమం ద్వారా అంగన్వాడీ వర్కర్ల సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యమన్నారు. అదే విధంగా మూడు నుంచి 8 సంవత్సరాల వయస్సు లోపు పిల్లల యొక్క శారీరక మానసిక మేధోభివృద్ధికి కృషిలో భాగంగా ఈశిక్షణ కార్య క్రమం నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. అనంతరం శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అంగనవాడి సిబ్బందికి ఆమె చేతుల మీద సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి(2) రమణ. ఐసిడిఎస్ సూపర్వైజర్ పూర్ణిమ .ఆర్పీలు పి. కుర్మి నాయుడు సిహెచ్ గణపతి. ఎస్ రవికుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అవతార్ మెహర్ బాబా 131 వ జయంతోత్సవాలు..



నరసన్నపేట ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్:

నరసన్నపేట పట్టణం ఆదివారం పేటలోని అవతార్ మెహర్ బాబా కేంద్రంలో 131 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మానవులను ప్రేమించుటే భగవంతుని ప్రేమించుట అనే నినాదంతో సర్వ మానవుల్లో భగవత్ తత్వాన్ని ప్రచారం చేయడం ద్వారా అవతార్ మెహర్ బాబా జ్ఞాన బోధ చేశారని, ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు గొద్దు చిట్టిబాబు, మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ సాసు పల్లి కృష్ణబాబు, వార్డు సభ్యులు బోయిన సతీష్, సరిపల్లి మధు స్వామిని దర్శించుకున్న సందర్భంగా అన్నారు.

## చికెన్ పకోడీ కోసం ఎగబడ్డ జనం...!

**- కొనేందుకు భయం తినేందుకు లేదా ? - గుసగుసలాడిన జనం. - బర్డ్ ఫ్లూ భయం లేదు.**
**- హాయిగా ఆరాగించండి. - నిర్వాహకుల విజ్ఞప్తి..**



నరసన్నపేట ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్:

నరసన్నపేట పట్టణ మారుతి నగర్ జంక్షన్ వద్ద చికెన్ పకోడీ, ఉడకబెట్టిన గుడ్డు ఉచితంగా అందించిన వెన్ కాబ్ చికెన్ సంస్థ, స్థానిక చికెన్ విక్రయ దారులు. విషయం తెలుసుకున్న ప్రజలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని చికెన్ అందుకునేందుకు తాపత్రయపడ్డారు. స్వల్ప తోపులాటతో జరిగింది. అక్కడకు చేరుకున్న పోలీసులు క్యూలైన్ నిర్వహణ ఏర్పాటు చేయడంతో చికెన్ పకోడీ, ఉడకబెట్టిన గుడ్డు సంతోషంతో ఆరగించారు. ఇది చూసిన జనం కొనడానికి భయమా తినడానికి లేదా అంటూ నిట్టూర్చారు. కోడి మాంసం తినడం వల్ల ఎటువంటి హాని జరగదని, ఆరోగ్యం అంతమైన బ్రాయిలర్ కోళ్లు అమ్మకాలు జరుపుతున్నామని, ప్రజలు గుడ్లు, కోడి మాంసాన్ని వినియోగించవచ్చునని నిర్వాహకులు తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి వి.సి పరామర్శ.

పలాస,ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్.



మృతుని కుటుంబానికి తెదేపా పలాస నియోజకవర్గ సమన్వయకర్త వై వెంకన్న చౌదరి మంగళవారం పరామర్శించారు.పలాస మండలం బ్రాహ్మణ తర్లా గ్రామంలో లో గోరు శాంతమ్మ ఇటీవల మృతి చెందింది.ఈ మేరకు గోరు శాంతమ్మ కుమారుడు,ప్రజా శక్తి రిపోర్ట్ గోరు భాస్కరరావు కుటుంబాన్ని వెంకన్న చౌదరి ఓదార్చి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈయన వెంట జి.కె.నాయుడు తదితరులు ఉన్నారు.

## నేడు, రేపు ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా బ్రాందీ షాపులు సెలవు

మునగపాక ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా 26వ తేదీ, 27 తేదీలలో బ్రాందీ షాపులను పూర్తిగా బంద్ చేస్తున్నట్లు ఎక్సైంజ్ సి ఐ వై ఎల్ నాయుడు, ఎక్సైంజ్ ఎస్ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు మునగపాక మండలంలో మునగపాక, తోటాడ, నాగవరం, చూచుకొండ గ్రామాలలో బ్రాందీ షాపులు ఉన్నాయని షాప్ నిర్వాహకులు బుధ గురువారాలలో ఎవరైనా అక్రమ మద్యం, బెల్ట్ షాపులు, నిర్వహించిన, దాడులలో దొరికిన వారిపై కఠిన చర్యలు తప్పవని మరియు అక్రమ మద్యం బెల్ట్ షాపు ఎక్కడనుంచి సరుకు తెచ్చారు ఆ షాపును సీజ్ చేస్తామని హెచ్చరించారు, రేపు మహాశివరాత్రి సందర్భంగా రాత్రి సమయంలో మా సిబ్బంది, రైడ్ చేస్తారని దొరికినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైంజ్ సిఐ వై ఎల్ నాయుడు, ఎక్సైంజ్ ఎస్సై గణేష్ తెలిపారు

## రఘువర్మ గెలుపు ఉపాధ్యాయలకు అవసరం-"కొప్పిశెట్టి"

నక్కపల్లి:

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కూటమి మద్దతుతో పోటీలో ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ గెలుపు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయులకు ఎంతో అవసరమని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బాలుర ,బాలికల, అంబేద్కర్ గురుకుల పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాల లలో ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో వెంకటేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగుల పక్షాన ఎప్పుడు కట్టుబడి ఉండేదని అందులో ప్రధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటతో కట్టుబడే వ్యక్తిని అన్నారు. ఒక ఉపాధ్యాయురాలుగా పనిచేసిన అనితమ్మను రాష్ట్ర హోం మంత్రిగా గుర్తింపు ఇచ్చారంటే ఆమె పట్ల మీ అందరూ చూపించిన ఆదరభిమానాలేలని అన్నారు. అదే స్ఫూర్తితో రఘువర్మను మరోసారి ఎమ్మెల్సీగా శాసన మండల కి పంపించండి తను ఉపాధ్యాయ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో వారధిగా పనిచేస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏవైతే హామీలు ఇచ్చారో హామీలను తప్పనిసరిగా ఈ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని అందులో సందేహ పడాల్సిన అవసరం లేదని అన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటును రఘువర్మకు వేయాలని కోరారు. ఆయనతోపాటు ప్రచారంలో రాష్ట్ర మహిళ నాయకురాలు, పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల పరిశీలకురాలు ఈతలపాక సుజాత, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురం దాసు నూకరాజు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, టిడిపి నాయకులు వెలగా శ్రీనివాసరావు, మీగడ సత్యనారాయణమూర్తి, ఆకేటి శాంతి, దేవవరపు లోవరాజు, అడ్డూరి లోవరాజు, సర్పంచ్ రెడ్డి వరహాలు, కొప్పిశెట్టి వీరబాబు, నాగిరెడ్డి నరేష్ ,దార్ల కృష్ణ ,ఆకేటి సత్యనారాయణ, స్కూల్ చైర్మన్ శ్రీను పేదిరెడ్డి రమేష్ లతోపాటు పలువురు ఉన్నారు.

## శివరాత్రి సందర్భంగా ముస్తాబవుతున్న శివాలయాలు.

గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 25, (మేజర్ న్యూస్).

నేడు మహా శివరాత్రి సందర్భంగా మండలంలో పలు శివాలయాలు ముస్తాబవుతున్నాయి. ఈ మేరకు మండల కేంద్రంలో ఉన్న శ్రీశ్రీశ్రీ నామాలేశ్వరుని శివాలయం, కైలాసనాథ స్వామి శివాలయం, దుమ్మంగి పంచాయతీ బుద్ధడి గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ పంచముఖేశ్వర స్వామి శివాలయం, బొమ్మ గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ నీలకంటేశ్వర స్వామి శివాలయాలు శివరాత్రి సందర్భంగా ముస్తాబవుతున్నాయి. శివరాత్రి సందర్భంగా భక్తులు రద్దీని తట్టుకునేందుకు వీలుగా శివాలయాల దగ్గర భారికేడ్లను కమిటీ సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి నుండి బుధవారం అర్ధరాత్రి వరకు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు అందుబాటులో ఉన్న శివాలయాలను దర్శించుకుంటారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో పాఠశాల కు మంచి పేరు తీసుకురావాలి.

**ప్రధానోపాధ్యాయులు ఎస్ వి రమణ రావు.**

పలాస,ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్,

విద్యార్థులు చదువు కుంటున్న తమ పాఠశాల కు, వారి తల్లిదండ్రులు కు మంచి పేరు తీసుకురావాలని పలాస మండలం బ్రాహ్మణ తర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వి రమణ రావు కోరారు.బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం మరియు పదవ తరగతి,ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ.. జీవితంలో ఎదైనా సాధించాలంటే పక్కా ప్రణాళికతో పాటు నిరంతర శ్రమ అవసరమని,ఒక్కొక్కరిలో ఒక్కో టాలెంట్ ఉంటుందని దాన్ని తెలుసుకోగలిగితే ఆయా రంగాల్లో మీరే గొప్ప వ్యక్తులు కాగలరని ఎవరూ మిమ్మల్ని మీరు తక్కువుగా అంచనా వేసుకోవద్దని అన్నారు. ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ వి రమణ రావు ఆధ్వర్యంలో జరగగా.. ఉపాధ్యాయ సిబ్బంది ఈశ్వర రావు,మధుబాబు,రమేష్, కొయ్యల శ్రీనివాసరావు, సుధాకుమారి ,పద్మ లోచనం, జనార్ధన రావు,పద్మ, చంద్రశేఖర్, శివప్రసాద్, యామిని,మెహర్ సుధా,కిషోర్,రజని కుమారి, జ్యోతమ్మ, అరుణకుమారి,క్రిష్ణవేణి, చిన్నారావు,లక్ష్మి భాయి,విష్ణాచారి,మధుసూదన్,రవితేజ,కోటేశ్వరరావు, తులసీరాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలను పూర్తిగా నివారించాలి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్






**పార్వతీపురం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :**

జిల్లాలో రహదారి ప్రమాదాలను పూర్తిగా నివారించాలని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ యస్.వి.మాధవ్ రెడ్డి అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పట్టణ ప్రాంతాల్లోని రద్దీ ప్రదేశాల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని సంబంధిత మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. అలాగే రద్దీ ప్రాంతాలు, ప్రముఖ కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటుచేయడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగంతో చాలావరకు ప్రమాదాలను నివారించవచ్చని కలెక్టర్ వివరించారు. ఈగల్ మాదిరిగా గ్రామ స్థాయిలో పటిష్ట నిఘా వ్యవస్థను ఏర్పాటుచేయాలని, పాఠశాల, కళాశాల స్థాయిలో ఈగల్ క్లబ్బులు ఏర్పాటు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ క్లబ్బుల ద్వారా ఈగల్ కు మద్దతుగా రహదారి భద్రత, మత్తు పదార్థాల నివారణ తదితర అంశాలపై సచివాలయ స్థాయిలో అవగాహన ప్రజలకు కల్పించాలని సూచించారు. ఈగల్ క్లబ్బుల ఏర్పాటుకు కమిటీని నియమించాలని, శిక్షణ ఇచ్చిన అనంతరం ఈగల్ క్లబ్ విధులు, బాధ్యతలను కేటాయించాలని చెప్పారు. అలాగే ఆసక్తిగా పనిచేసే స్వచ్ఛంధ సంస్థలను కూడా సమన్వయం చేసుకోవడం ద్వారా రహదారి భద్రతపై కొంతవరకు అవగాహన కల్పించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రహదారి భధ్రతపై తీసుకోవలసిన, తీసుకుంటున్న చర్యలపై సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని, కరపత్రాలను పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. పోలీస్ శాఖ తీసుకున్న పటిష్ట చర్యలతో రహదారి ప్రమాదాలు చాలావరకు తగ్గాయని, ప్రమాదాలను పూర్తిగా నివారించేలా విశేష కృషిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రహదారి ప్రమాదాలను, మత్తుపదార్థాల అక్రమ రవాణాను అడ్డుకోవడంలో పోలీస్ యంత్రాంగం చూపిన పనితీరుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. రిమోట్ ప్రాంతాల్లో నిఘాను పెంచేందుకు పోలీస్ యంత్రాంగం వినియోగిస్తున్న డ్రోన్ విధానాన్ని ఎక్సైజ్ శాఖ కూడా వినియోగించడం ద్వారా నాటు సారా, మత్తు పదార్థాల తయారీ కేంద్రాలను నివారించేందుకు సహాయపడుతుందని తెలిపారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యస్.వి.మాధవ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందని, ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు జిల్లా యంత్రాంగంతో కలిసి కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే హెల్మెట్ ధారణ, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిపై అపరాధ రుసుమును విధించడం జరుగుతుందని తెలిపారు. రహదారి భద్రతపై ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని అన్నారు. లారీ, ఆటో డ్రైవర్లు , ఆర్టిసి డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడా ఎటువంటి సమస్య లేకుండా చేసేందుకు పోలీస్ యంత్రాంగం తరపున అన్ని కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన వివరించారు. బ్లాక్ స్పాట్ ల వద్ద బోర్డులను ఏర్పాటుచేయడం ద్వారా కొంతమేర ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ సురాన అంకిత్ మహావీర్, డీఎస్పీ ఎం.రాంబాబు, జిల్లా ప్రోహిబీషన్ అండ్ ఎక్సయిజ్ అధికారి బి.శ్రీనాధుడు, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రా రెడ్డి, మునిసిపల్ కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, వైద్య ఆరోగ్య శాఖ నోడల్ అధికారి డా. ఎం.వినోద్ కుమార్ , జిల్లా రవాణా అధికారి ఎం.శశికుమార్, జిల్లా వికలాంగుల సంక్షేమ అధికారి కె.కవిత, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి బి. చంద్రశేఖర్ ఆర్ అండ్ బి ఈఈ ఎస్.రామచంద్రరావు, జిల్లా ఎస్సీ, బీసీ సంక్షేమ అధికారులు ఎండి. గయాజుద్దీన్, ఎస్.కృష్ణ, ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్లు ఈ.ఎస్.కె.దుర్గ, పి.వెంకటేశ్వరరావు, ఎ.భాస్కర్ రెడ్డి, ఇతర శాఖాధికారులు డా. కె.చిత్ర, పి.దామోదరరావు, కమిటి సభ్యులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడికోసం గలింపు చర్యలు ముమ్మరం

### -పార్వతీపురం జిల్లా ఎస్ పి ఎస్. వి. మాధవ్ రెడ్డి






**పార్వతీపురం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :**

పార్వతీపురం మన్యం జిల్లా పోలీసులు ఇటీవల చినమెరంగి, వీరగట్టం, గరుగుబిల్లి, తెర్లం, సీతానగరం, బలిజిపేట ఏరియాలో మారుమూల ప్రాంతాల్లో సుమారు 7 గొలుసు దొంగతనాలకు పాల్పడిన ఒక వ్యక్తిని పట్టుకోవడానికి పార్వతి పురం మన్యం జిల్లా పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. సదరు నిందితుడు నల్లని పల్సర్ మోటార్ సైకిల్ పై, ముఖానికి మాస్కు ధరించి, హెల్మెట్ పెట్టుకొని, తన గుర్తింపును దాచిపెట్టి, గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో ఒంటరిగా వెళుతున్న మహిళలను లక్ష్యంగా చేసుకుంటున్నాడు.ఆ వ్యక్తి బస్సు కోసం లేదా పొలం పనుల కోసం వెళుతున్న ఒంటరి మహిళలను మంచిగా మాట్లాడి, బండిపై లిఫ్ట్ ఇస్తానని నమ్మించి, కొంత దూరం తీసుకెళ్లి, నిర్మానుష్య ప్రాంతాల్లోకి వెళ్లిన తర్వాత, చుట్టుపక్కల ఎవరూ లేని సమయంలో, వారి మెడలో ఉన్న బంగారు ఆభరణాలను బలవంతంగా తెంపుకొని పారిపోతున్నాడు. ఈ ఘటనలు వీరఘట్టం, గరుగుబిల్లి, తెర్లాం, బలిజిపేట, చిన్నమేరంగి సీతానగరం వంటి ప్రాంతాల్లో చోటుచేసుకున్నాయి.పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి ఆదేశాల మేరకు, పాలకొండ డీఎస్పీ రాంబాబు , సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సీసీఎస్ సీఐ మల్ల అప్పారావు, పాలకొండ సీఐ చంద్రమౌళి, చిన్నమీరంగి సీఐ తిరుపతిరావు పర్యవేక్షణలో, వీరఘట్టం ఎస్ఐ కలాదర్, గరుగుబిల్లి ఎస్ఐ రమేష్ నాయుడు, చిన్నమీరంగి ఎస్ఐ అనీష్, సీసీఎస్ ఎస్ఐలు సూర్యారావు, తిరుపతిరావు, శ్రీనివాసరాజు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో, సదరు నిందితుడిని డ్రోన్ల సహాయంతో పట్టుకోవడానికి ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.సదరు వ్యక్తి గురించి ఎవరికైనా ఏమైనా సమాచారం తెలిసినట్లయితే, దయచేసి 100 లేదా 112 నంబర్లకు లేదా అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్ లకు కాల్ చేసి వెంటనే తెలియజేయవలసిందిగా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది. సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడుతుంది అని పోలీసులు ప్రకటించారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలి.




**నరసన్నపేట ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్:**

శ్రీకాకుళం జిల్లావ్యాప్తంగా, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు చేస్తూ రానున్న విద్యాసంవత్సరం ఫీజు ఇప్పుడే రిజర్వేషన్ కట్టించుకుంటున్న వ్యవహారంపై చర్యలు తీసు కోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిగిలిపల్లి మదన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్, కార్పొ రేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి రూ.2వేల నుంచి రూ.5వేలు రిజర్వేషన్ డబ్బులు వసూలు చేస్తూ, పుస్తకాలు కొనుక్కోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆదేశాలు జారీ చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రారంభ సమయానికి ఇంకా నాలుగైదు నెలలు గడువు ఉన్నప్పటికీ ఫిబ్రవరి నెల నుంచే విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ, పుస్తకాలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేయడం అన్యాయమని అయినా అన్నారు. ప్రధానంగా ప్రతి కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న చిన్న చితక ఉద్యోగస్తులను ఎండలను సైతం లెక్కచేయకుండా ప్రతి ఏరియాలో కాలనీలలో మండల కేంద్రాలలో పట్టణ కేంద్రాలలో ఇంటింటికి తిప్పుతున్నారు. అడ్మిషన్లు ప్రారంభిస్తున్నప్పటకీ జిల్లాలో అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. తక్షణమే ముందస్తు అడ్మిషన్లు ఆపాలని, రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించి రిజర్వేషన్ ఫీజు వసూలు చేస్తున్న విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఈ సంఘటనలపై విచారణ జరిపించాలని కోరారు. ఇప్పటికైనా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ముందస్తు అడ్మిషన్లు, రిజర్వేషన్ ఫీజులు, పుస్తకాల అమ్మకాలు ఆపకపోతే ఎబివిపి ఆధ్వర్యం లో విద్యాసంస్థల ఎదుట ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతుందని హెచ్చరించారు.

## ఫిబ్రవరి 27వ తేదీన పారిశుధ్య కార్మికులకు సెలవు .

### -జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్.



**విశాఖపట్నం, ఫిబ్రవరి-25:**

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పారిశుధ్య కార్మికులు ఫిబ్రవరి 26వ తేదీన (బుధవారం) శివరాత్రి సందర్భంగా విధులు నిర్వహించెదరని, తమ ఇంటి వద్దకు వచ్చే పారిశుధ్య సిబ్బందికి యధావిధిగా చెత్తను అందించాలని విశాఖ జిల్లా కలెక్టర్ జీవీఎంసీ కమిషనర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన వైద్యాధికారి మాట్లాడుతూ శివరాత్రి పర్వదినం రోజున అనగా ఫిబ్రవరి 26వ తేదీన పారిశుధ్య కార్మికులు విధులు ఒక హాజరై యధావిధిగా వ్యర్థాలను సేకరిస్తారని, మరుచటి రోజు అనగా ఫిబ్రవరి 27వ తేదీన (గురువారం) పారిశుధ్య సిబ్బందికి సెలవు దినముగా ప్రకటించడమైనదని తెలియజేసారు. నగర ప్రజలు ఫిబ్రవరి 27వ తేదీన తమ వద్ద వున్న వ్యర్థాలను వీధులలో, బహిరంగ ప్రదేశాలలో, పబ్లిక్ బిన్లలో పడవేయకుండా ఫిబ్రవరి 28వ తేదీన (శుక్రవారం) నాడు తమ ఇంటి వద్దకు వచ్చే పారిశుధ్య సిబ్బందికి విభజించిన వ్యర్థాలను అందించి సహకరించాలని నగర ప్రజలకు జివిఎంసి ప్రధాన వైద్యాధికారి విజ్ఞప్తి చేశారు.పౌర సంబంధాల అధికారిజివిఎంసి.

## ఎమ్మెల్సీ కోడ్ రీత్యా అన్నప్రసాదాలు అందించలేకపోతున్నాం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు



**రావికమతం ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్:**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రీత్యా ఏడాది భక్తులకు అన్నప్రసాదాలు అందించలేకపోతున్నామని చోడవరం ఎమ్మెల్యే కే. ఎస్ ఎన్ రాజు తెలిపారు. ఈనెల 26 నుంచి 28 వరకు ఉత్సవాలు నిర్వహించనున్న చీమలపాడు పంచాయతీ కళ్యాణలోవ పోతురాజు బాబు, పెద్దింటి అమ్మవార్ల ఆలయాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇ ఉత్సవాలకు ఉత్తరాంధ్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ప్రతి ఏటా అన్నప్రసాదాలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసింది అన్నారు. ఏడాది ఎన్నికల కోడ్ కారణంగా ప్రత్యక్షంగా ప్రజా ప్రతినిధులు ఎటువంటి ప్రసాదం, అన్న ప్రసాదం పంపిణీ చేయకూడదన్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి భోజనం ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఈ అసౌకర్యానికి మన్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు రాజానా కొండనాయుడు బంటు శ్రీనివాసరావు, గల్లా నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ పరిరక్షణకు ప్రతి రూపం పరమశివుడు

### -సేవాభావంతోనే సంపూర్ణ విజయాలు -శివజయంతి ఉత్సవాల్లో నగర పోలీస్ కమిషనర్ బాగ్చీ



**డాబాగార్డెన్స్, ఫిబ్రవరి25:**

ధర్మ పరిరక్షణకు ప్రతి రూపం ఆ పరమ శివుడేనని, రుద్రభూమిలో ప్రతక్ష్యమైనప్పటికీ నిస్వార్ధంగా లోకానికి వెలుగులు పంచేది కూడా ఆయనేనని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ అన్నారు. ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో మహాశివరాత్రి పర్వదిన వేడుకులు, శివజయంతి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన బాగ్చీ మాట్లాడుతూ నిస్వార్ధ సేవలకు ప్రతిరూపం శివుడేనన్నారు. ఆయన నిరంతరం విభూది ధరించి, సామాన్యుడిగానే భక్తులను అనుగ్రహించడం జరుగుతుందన్నారు. పరమ శివుడిని సేవా భావంతో స్మరించుకుంటే సంపూర్ణంగా ప్రతి ఒక్కరికి విజయాలు లభిస్తాయన్నారు.విభజన సమయంలో తనను తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో ఏక్కడ విధులు నిర్వహిస్తారని ఆప్షన్ అడిగారని, అయితే తాను ఏపీనే ఎంచుకోవడం జరిగిందన్నారు. అందుకు ప్రత్యేక కారణం కూడా ఉందన్నారు.తాను పరమశివుడు భక్తుడనని, ఏపీలో ఎక్కడ చూసినా అత్యంత ప్రాచుర్యం పొందిన శివాలయాలు ఉన్నాయని అందువల్లే ఏపీలో విధులు నిర్వహించడానికి ఇష్టపడటం జరిగిందన్నారు. తన సతీమణి కూడా శివ భక్తురాలేనన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందమయ జీవనం గడపాలని, అలాగే ఇతరుల పట్ల జాలి, కరుణ, దయ, ప్రేమ అన్ని కలిగి ఉండాలని ప్రతి రోజు ఒక్కరికైనా సహయం చేసే అలవాటు చేసుకోవాలన్నారు.అప్పికొండ సోమేశ్వర ఆలయంతో పాటు అనేక శివాలయాలు ఎంతో ప్రాచుర్యం పొందాయన్నారు. ఈ సందర్భంగా అందరికీ శివరాత్రి శుబాకాంక్షలు తెలియజేశారు. గౌరవ అతిధిగా హాజరైన కేజీహెచ్ సూపరిండింటెంట్ డాక్టర్ పి.శివానంద మాట్లాడుతూ తాను చిన్ననాటి నుంచి కష్టపడే తత్వంతో ముందుకు సాగానన్నారు. అలాగే భీమిలి ప్రాంతంలో చదువుకున్న సమయంలోనే ఆధ్మాత్మిక భక్తిభావం అలవర్చుకున్నట్లు చెప్పారు. నగర పోలీస్ కమిషనర్ మాదిరిగానే తాను కూడా నిరంతరం సహయం అందించడానికి సిద్దంగా ఉంటానన్నారు. తన వద్దకు వచ్చే రోగులకు నిరంతరం సేవలందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇటీవలే బ్రహ్మకుమారీలతో కలసి ప్రత్యేక కార్యక్రమం కూడా తాను నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమ నిర్వాహకురాలు బి.కె. రామేశ్వరి మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం లోకానికి అత్యంత పుణ్యప్రదంగా నిలుస్తుందన్నారు. శివుడిని పూజించే భక్తులందరికీ పాపాల నుంచి విముక్తి కల్పించడమే కాకుండా మంచి జీవితాన్ని ప్రసాదించే మహిమ గల స్వామిగా అభివర్ణించారు. జాతి,మత, కుల వైష్యమాలను తొలగించుకుని సర్వమానవ సౌభ్రాతత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. శివ జయంతి వేడుకులకు అధ్యక్ష్యత వహించిన సింహచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ పరమశివుడిని ఆరాధించడం వల్ల సర్వజీవులకు సంతోషం కలుగుతుందన్నారు. అందుకే శివరాధనకు అత్యంత ప్రాముఖ్యత ఉందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ పరమశివుడిని పూజించి ఉన్నంతలోనే సుఖ, సంతోషాలతో గడపాలని శ్రీనుబాబు ఆకాంక్షించారు. బ్రహ్మకుమారీస్ వివిధ సంస్థలకు చెందిన సత్యవతి, శివలీల, శశికళ తదితరులంతా మాట్లాడుతూ శివరాత్రి గొప్పతనాన్ని తెలియజేశారు. కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టు, స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ సీనియర్ కోరియోగ్రాఫర్ ఆర్.నాగరాజు పట్నాయక్ స్వాగతం పలికిన ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ నృత్య కళాకారిణీ ఆరేకె టీనాను అతిధులు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. అంతకు ముందు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆలరించాయి. కార్యక్రమంలో పాల్గొన్న బ్రహ్మకుమారీస్, జర్నలిస్టులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.





# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి





**పార్వతీపురం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :**

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పార్వతీపురం మండలం పెదబొండపల్లి గ్రామ కార్యదర్శి లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం కర్రీ వీధి , తెలగ వీధి లో ముమ్మరంగా అపరిశుధ్య నిర్మూలన చర్యలు చేపడుతున్నట్లు గ్రామ కార్యదర్శి లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అధికారి ఆదేశానుసారం గత ఐదు రోజుల నుంచి మెయిన్ రోడ్ ,కర్రీ వీధి ,తెలగ వీధి, చాకలి వీధి కాలనీ తదితర వీధులలో అపరిశుధ్య నిర్మూలన చర్యలు చేపడుతున్నామన్నారు. అలాగే ములుగు కాలువలలో సిల్ట్ ను తొలగించి, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగింపు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ తొలగించిన చెత్తను గ్రామానికి దూరంగా డంపింగ్ యార్డ్ వద్ద డంప్ చేస్తున్నామన్నారు. అనంతరం గ్రామంలో నీటి గుంటల వద్ద, ములుగు కాలువలో, బోరు బావుల వద్ద, పరిశుద్ధ పరిసరాల వద్ద బ్లీచింగ్ జల్లి క్లోరినేషన్ నేషన్ చేపడుతున్నా మన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలందరికీ ఇంటి చుట్టూ రోడ్డుపైన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను వేసి ఉంచాలన్నారు. ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు దరిచేరకుండా ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ఉంటారని అవగాహన కల్పించారు. గ్రామంలో సీసీ రోడ్ల పైన పశువులను కట్టడం గాని వ్యవసాయతర వ్యర్థాలను రోడ్లు పై వేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. అలాగే భోజనం చేసే ముందు కానీ అనంతరం కాళ్లు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





## ఇంటి పన్ను వసూలు లక్ష్యాలు చేరుకోవాలి ఈవోపిఆర్డి బానోజీ రావు



**రావికమతం ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్:**

పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను వసూలు లక్ష్యాలను చేరుకోవాలని ఈవో పి ఆర్ డి హెచ్ భానోజీరావు ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలని ఆదేశించారు. ప్రతి మూడవ శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి పంచాయతీ పారిశుధ్య సిబ్బంది వెళ్లి తడి పొడి చెత్తలను విడివిడిగా సేకరించి సంపద తయారీ కేంద్రానికి తరలించాలన్నారు. డిమాండ్ ఉంటే సంపద తయారీ కేంద్రం వద్ద ప్లాస్టిక్ వ్యర్ధాలను కిలో పది రూపాయల చొప్పున కూడా పంచాయతీ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం పంచాయతీలకు అధికారం ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపర్డెంట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలు పండించే అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి.

### -గిరిజన సహకార సంస్థకు ట్రైబల్ రైట్స్ ఫోరం నాయకులు డిమాండ్.

**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 25, (మేజర్ న్యూస్).**

గిరిజన కొండ ప్రాంతాల్లో ఆదివాసి గిరిజనులు పండించే ఉత్పత్తులు, కొండ శిఖరాలలో పండించే ఉత్పత్తులు పై సరైన గిట్టుబాటు ధరకు జిసిసి ద్వారా కొనుగోలు చేయాలని ట్రైబల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఇంటికుప్పల రామకృష్ణారావు డిమాండ్ చేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో గిరి శిఖర గ్రామాలలో గిరిజనులు పంటలను పండించుకుంటూ వారి జీవనాధారం సాగించుకుంటూ ఉంటున్నారని, వాళ్లు పండించే పంటకి జిసిసి ద్వారా కిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలని ఐటిడిఏ పిఓ ను కోరుతున్నామన్నారు. గిరిజనులు అటవీ ప్రాంతంలో సహకరించే పంటలు చింతపండు, కొండ చీపురులు, జీడి పిక్కలు, పసుపు, కందులు ఇలాంటి పంటలు పండించు కుంటూ ఉంటున్నారు కానీ, పండించిన పంటను దళారీలు వచ్చి గ్రామాలకు వెళ్లి వాళ్ళ దగ్గర తక్కువ రేటుకు కొనుగోలు చేయడం జరుగుతుందని వారిని మభ్యపెట్టి వారి దగ్గర పంటలు తక్కువ ధరకు కొనుగోలు చేసి వాళ్ళు తీసుకువెళ్లి ఎక్కువ రేటుకి అమ్మడం జరుగుతుందన్నారు. కనుక జిసిసి నుండి కొనుగోలు చేయించి అక్కడక్కడ జీసీసీ సెంటర్లు పెట్టి కొనుగోలు చేసినట్లయితే గిరిజన రైతులకు కిట్టుబాటు ధర కనిపించినట్లయితే జిసిసికి తెచ్చి వాలు అమ్ముకోవటం జరుగుతుందని అన్నారు. కెమెరాకు గిరిజన ప్రాంతాల్లో దళారీ వ్యవస్థను లేకుండా చేయొచ్చని అన్నారు.

## శ్రీ నీలమ్మ వేప చెట్టు అమ్మవారి జాతరోత్సవాలు ప్రారంభం.

**విశాఖపట్నం, ఫిబ్రవరి 25.**



అస్సాం గార్డెన్స్ లోని శ్రీ నీలమ్మ వేపచెట్టు అమ్మవారి దేవస్థానం జాతర మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి..ఉదయం 5గంటల నుండి నీలాభిషేకం, సారె సమర్పణ కార్యక్రమం జరిగింది. మధ్యాహ్నం పల్లకీ సేవ,సాయంత్రం అగ్నిగుండాలు తొక్కే కార్యక్రమం జరిగింది. మంగళవారం తోలేళ్ళ మహోత్సవం ఘనంగా నిర్వహించామని బుధవారం మహాశివరాత్రి పర్వదినంను వేడుకగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జీవీ రమాబాయి చెప్పారు.మహాశివరాత్రి సందర్భంగా ఉదయం 5 నుండి శ్రీ అమ్మవారికి క్షీరాభిషేకాలు , కుంకుమ పూజలు, దర్శనాలు ఉంటాయని సాయంత్రం 4 నుండి వరస మహోత్సవం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.శ్రీ నీలమ్మ అమ్మవారి దేవస్థానంను అధునాతన విద్యుత్ దీపాలతో అలంకరించినట్లు పేర్కొన్నారు. మార్చి 9వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుండి దేవస్థానం వద్ద అన్న సమారాధన జరుగుతుందని ఆలయ ఈవో జీవీ రమాబాయి పేర్కొన్నారు. భక్తులు వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు ప్రీతిపాత్రులు కావాలని కోరారు

## విద్యార్థి శ్యాంప్రసాద్ నిజాయితీ కి నిలువుటద్దం.

### -దొరికిన బంగారాన్ని అప్పగించిన విద్యార్థి రాంప్రసాద్.! -అభినందించిన ఎంఇఓ, హెచ్ ఎం, అంగన్వాడి సూపర్ వైజర్లు.!



**మెరకముడిదాం ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్.**

ఆ విద్యార్థి నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం. నిజాయితీకి మారు పేరు గంట్యాడ.శ్యామప్రసాద్. పరులు సొత్తుకు ఆశపడకుండా తనకు దొరికిన బంగారాన్ని తను చదివిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట్ల. యల్లం నాయుడు కు అప్పగించిన సంఘటన మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగింది. వివారాలు ఇలా ఉన్నాయి. ఊటపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గంట్యాడ.శంకర్రావు కుమారుడు శ్యాంప్రసాద్ పాఠశాల ఆవరణలో ఆడుకుంటుండగా, అదే పాఠశాల లో ''ఞాన జ్యోతి శిక్షణ ''పొందు తూ పోగొట్టుకొన్న బైరిపురం అంగన్వాడీ టీచర్ సుజాత చెవు దిద్దీ విద్యార్థి శ్యాంప్రసాద్ కు దొరికింది. దానిని వెంటనే మండల విద్యాశ్ఖాధికారి ఎం. చంద్ర శేఖర్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షకులు తాడ్డి. శ్రీదేవి, లక్ష్మీల సమక్షం లో మంగళ వారం ప్రధానోపాధ్యాయులు కోట్ల.యల్లం నాయుడు కు అప్పగించి నిజాయితీని చాటుకున్నాడు శ్యాంప్రసాద్. విద్యార్థి శ్యాంప్రసాద్ నిజాయితీ పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట్ల. యల్లం నాయుడు, సహచర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



**విజయనగరం టౌన్ , ఫిబ్రవరి25, మేజర్ న్యూస్ :**

విజయనగరం యూత్ ఫౌండేషన్ సభ్యులుకీ?శే? చల్లా సతీష్ జయంతి సందర్భముగా మంగళవారం స్థానిక కోట జంక్షన్ లో గల విజయ రక్త నిధి కేంద్రంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ , స్నేహితుల ఆధ్వర్యంలోస్వచ్ఛంద రక్తదాన ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 22 మంది రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం తరువాత బదిరీలు విద్యార్థుల సమక్షంలో చల్లా సతీష్ జయంతి వేడుకలు జరిగాయి. తర్వాత స్థానిక నరవ జంక్షన్ వద్ద ఉన్న ఎ.ఎమ్.జి కాలనీలో వందమందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షుడు షేక్ ఇల్తమాష్ , కార్యవర్గ సభ్యులు అనకాపల్లి అశోక్, సాయికుమార్, రాయల్ క్యాబ్స్ శరత్, పి.రఘు, రాము, పి.రఘు, విజయ్, వినయ్, సాయి ప్రసాద్, విజయ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ పుణ్యమంతుల శివ, గణేష్, హరీష్, అశోక్, కిషోర్, ప్రసాద్, నాయుడుతదితరులు పాల్గొన్నారు

## ఎరుకుమాంబకు శివరాత్రి శోభ

**విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్**



దొండపర్తిలోని శ్రీ ఎరుకుమాంబ అమ్మవారి ఆలయంలో బుధవారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జీవీ రమాబాయి తెలిపారు. బుధవారం శివరాత్రి పండుగ నేపథ్యంలో అమ్మవారు అలంకారంలో ఉంటారని, భక్తుల రద్దీ దృష్ట్యా శ్రీ అమ్మవారికి పసుపు నీళ్ల అభిషేకాలు ఉండవని తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.శివరాత్రి సందర్భంగా ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు శ్రీ అమ్మవారికి కుంకుమ పూజలు, దర్శనాలు ఉంటాయన్నారు. సాయంత్రం 4 నుండి రాత్రి 10వరకు పురవీధుల్లో సాంస్కృతిక, నృత్య, వినోద కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. మార్చి 6గురువారం మారువారం పండుగ సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు నుండి మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు ప్రీతిపాతులు కావాలని రమాబాయి విజ్ఞప్తి చేశారు.

## జ్ఞాన జ్యోతి శిక్షణను అంగన్వాడీలు సద్వినియోగం చేసుకోవాలి.

### -ఆరు రోజులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను చిన్నారులకు నేర్పించాలి.-ఎంపీడీవో సల్మాన్ రాజు, ఎంఈఓ చంద్రశేఖర్, సిడిపిఓ రాజ్యలక్ష్మి.



**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 20, (మేజర్ న్యూస్).**

అంగన్వాడీలు ఆరు రోజులపాటు జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను చిన్నారులకు చక్కగా అందించే వారి పురోగతిని కాంక్షించాలని ఎంపీడీవో ఎస్.సాల్మన్ రాజు, ఎంఈఓ బి.చంద్రశేఖర్, ఇన్చార్జి సిడిపిఓ ఎన్. రాజ్యలక్ష్మి లు కోరారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా అంగన్వాడి వర్కర్లకు నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వీరు మాట్లాడారు. ఈసందర్భంగా సూక్ష్మ కండరాలు, స్థూల కండరాలు,అభివృదికి సంబందించిన అంగన్వాడీ సిబ్బంది తయారుచేసిన కృత్యాలు తయారు చేసే విధానంను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ, జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా బాల్య సంరక్షణ విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈశిక్షణా కార్యక్రమం ద్వారా అంగన్వాడీ వర్కర్ల సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యమన్నారు. అదేవిధంగా మూడు నుంచి 8 సంవత్సరాల వయస్సు లోపు పిల్లల యొక్క శారీరక మానసిక మేధోభివృద్ధికి కృషిలో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. రానున్న రోజుల్లో అంగనవాడి కేంద్రాలను అందుబాటులో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో కలిపి అంగన్వాడీలు, ఉపాధ్యాయులు సంయుక్తంగా బోధించాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. ఈకార్య క్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీదేవి, రేవతి, దౌలత్ వున్నీసా, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పేదలు పట్ల ఎమ్మెల్యే అండగా నిలవాలి.

### -అభివృద్ధి పేరుతో ఇళ్ల ను కూల్చడం సరికాదు. -సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ.



**పలాస,ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్.**

పేదలు పట్ల పలాస నియోజకవర్గ శాసనసభ్యులు గౌతు శిరీష అండగా నిలవాలని,కూటమి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో పేదల ఇల్లు కూల్చివేయడం సరికాదని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ ఆరోపించారు.ఈ సందర్భంగా కాశీబుగ్గ లో మంగళవారం ఆయన మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధిలో ఉన్న సూది కొండ ప్రాంతంలో దాదాపు 9 ఎకరాల భూమిలో పేద,మధ్యతరగతి ప్రజలు సుమారు 40 ఇల్లు కట్టుకుని జీవనాన్ని సాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఈ ప్రాంతంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం మంజూరు చేయబడిందని వారం రోజులు ముందు నోటీసులు తయారుచేసి జెసీబీ లతో ఇల్లును కూల్చి నేలమట్టం చేశారని అన్నారు.కనీసం ప్రజలతో సంప్రదించకుండా,వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా ప్రభుత్వం ఈ విధంగా చేయడం సమంజసం కాదని,ఇల్లును కూల్చి వేయడం వల్ల పేద,మధ్యతరగతి ప్రజలు రోడ్డు మీద పడిన పరిస్థితి వచ్చిందని అన్నారు.ఈ ప్రాంతం డి పట్టా భూమి అని అధికారులు చెబుతున్నారని ప్రభుత్వం అంటే ప్రజలు అని,ప్రజలు ఓట్లు ద్వారా ఈ రోజు అధికారం సంపాదించుకున్నారని తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అనేక అవస్థలకు తీసుకురావడం ప్రభుత్వానికి సరికాదని,గత 40 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఉంటున్న ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన అధికారులు,స్థానిక ఎమ్మెల్యే ప్రజలను కూర్చోబెట్టి మాట్లాడాలని,అదేవిధంగా మీరు కేంద్రీయ విశ్వవిద్యాలయం తెచ్చి అభివృద్ధి చేస్తారంటే భారత కమ్యూనిస్టు పార్టీగా మేము స్వాగతిస్తున్నామని అన్నారు.పేద ప్రజలు నివాసం ఉంటున్న భూములే మీకు అవసరమయ్యాయా అని ఆయన ప్రశ్నించారు.వైసీపీ పార్టీ,ఇప్పుడున్న తెలుగుదేశం పార్టీలు పేద ప్రజలు నివసిస్తున్న స్థలాల వద్దకు వచ్చి బుల్డోజర్ రాజకీయాలు చేస్తే సహించేది లేదని,స్థానిక ఎమ్మెల్యే అసెంబ్లీ నుంచి రాగానే ప్రజలతో సంప్రదించి ఈ స్థలం పరిశీలన చేసి పేద ప్రజలు నివసిస్తున్న స్థలంలో సెంట్రల్ స్కూల్ పెట్టినట్లయితే ప్రత్యామ్నాయంగా ఇక్కడ నివసిస్తున్న ప్రజలకు నష్ట పరిహారం,అదేవిధంగా ఇంటి స్థలాలు ఏర్పాటు చేసి,ఇల్లు నిర్మించి వారికి ఇవ్వాలని లేనిపక్షంలో ప్రజలతో దశల వారి పోరాటాన్ని నిర్వహిస్తామని అన్నారు.పై సమస్యపై ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని వారికి అండగా నిలవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని వారి ఇళ్లకు నష్టపరిహారం ఇవ్వాలని లేదా ప్రత్యామ్నాయ స్థలాలైనా ఇవ్వాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వారికి అండగా నిలిచి ఈ స్థలంలోనే పేదలకు అండగా ఇల్లు నిర్మాణం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చాపర.వేణుగోపాల్,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు గోపి,కుమార్,బాధితులు దాసరి రాజు,సంధ్య,రమ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు ని గెలిపించండి.



**కే కోటపాడు, ఫిబ్రవరి 25( మేజర్ న్యూస్)**

పి ఆర్ టి యు మరియు ఉమ్మడి సంఘాలు బలపరిచిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్,గాదె శ్రీనివాసులు నాయుడు నిత్యము అందుబాటులో ఉంటూ ఉపాధ్యాయ,అధ్యాపక సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండీ, ఏ ప్రభుత్వము అధికారంలో ఉన్నప్రభుత్వ పెద్దలను ఒప్పించి,మెప్పించి ఉపాధ్యాయు సమస్యల పరిష్కారానికి అపర చాణుక్యుని వలే కృషి చేయగలరని అనేక ఉపాధ్యాయ,అధ్యాపక,ఆచార్య,యాజమాన్య సంఘాలు ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరచడం జరిగిందని ఆ సంఘం నాయకుడు రావాడ త్రినాథ్ రావు (మాస్టారు) మంగళవారం స్థానిక విలేకరులకు తెలిపారు. కావున విజ్ఞులు అయిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ వర్గం అంతా కూడా బాలట్ పేపర్లో వరుస క్రమములో 3వ అభ్యర్థి అయిన గాదె శ్రీనివాసులు నాయుడు ఎదురుగా ఉన్న గడిలో ఎన్నికల అధికారి ఇచ్చిన పెన్ తో మీ పవిత్రమైన మొదటి ప్రాధాన్యత ఓటు(1) ,వేసి,అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. కె.కోటపాడు మండలము లోని అన్ని ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలను సందర్శించి ఓట్లను అభ్యర్థించదము జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా,వైష్ణవ కరుణానిధిమూర్తి,కాకినాడ జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు ప్రదీప్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి సత్యం నాయుడు ,జిల్లా కార్యదర్శి వరలక్ష్మి,మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు నాయుడుబాబు,ప్రవీణ్ ,త్రినాథ్, ఎస్ టి యు మండల అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శి లు ఎర్రి నాయుడు,లక్ష్మణ రావు,పూర్వ రాష్ట్ర కార్యదర్శి లు నారాయణ రావు,అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.


## పీఎం జేజేవై పథకంలో వ్యక్తికి ఆర్థిక సాయం



కే కోటపాడు. ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్)

మండలంలోని చౌడువాడ గ్రామానికి చెందిన ఎస్. కృష్ణ అనే వ్యక్తికి పీఎం జేజే వై పథకంలో ఆర్థిక సాయం అందింది. సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్లు కౌన్సిలర్ లు కసిరెడ్డి అప్పారావు. గణేష్ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో చౌడువాడ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ శ్రావణ్ బాబు ఫీల్డ్ ఆఫీసర్ మల్లికార్జున్ బాధ్యత కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందించారు.

## విలక్షణ దర్శకుడు డాక్టర్ పి సి ఆదిత్యకు ఇండియన్ అవార్డు.




కే కోటపాడు, ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్)

విలక్షణ దర్శకుడు నిత్యప్రయోగశాలి డాక్టర్ పిసి ఆదిత్య కు బెంగళూరుకు చెందిన ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఇండియన్ ఆర్ట్స్ అవార్డు 2025 అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక విలేకరులకు ప్రెస్ నోట్ ను విడుదల చేశారు. సినీ దర్శకుడిగా డాక్టర్ పి సి ఆదిత్య గత 30 సంవత్సరాలుగా తెలుగు సినీ రంగానికి ఎంతోమంది నూతన నటీనటులను సాంకేతిక నిపుణులను పరిచయం చేస్తూ కొత్తవారిని ప్రోత్సహిస్తున్నారు. నిత్య ప్రయోగశీలిగా అందరి అభినందనలు పొందుతూ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని సినీ ప్రయాణాన్ని సాగిస్తూ ఇప్పటికే సుమారు పది పూర్తిస్థాయి సినిమాలకు దర్శకత్వం వహించి ఎంతోమంది కొత్తవారికి అవకాశం కల్పించారు అదే రీతిలో సుమారు 150 లఘు చిత్రాలకు దర్శకత్వం వహించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఇప్పటికే సుమారు 200 పైగా అవార్డులు రికార్డులు సాధించి ప్రపంచ స్థాయిలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. పిసి ఆదిత్య అందిస్తున్న నిరంతర సినీ సేవలను గుర్తించినటువంటి బెంగళూరుకు చెందినటువంటి ప్రముఖ సంస్కృతిక సంస్థ ఇండియన్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు పంకజ్ కుమార్ మరియు కార్యదర్శి ఆనంద ప్రభాకర్ సంయుక్తంగా ఈ సర్టిఫికెట్ ఆదిత్య కు అందజేశారు. త్వరలోనే ఆదిత్యను బెంగళూరులో తమ సంస్థ కార్యాలయంలో సత్కరించనున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య స్పందిస్తూ జాతీయస్థాయిలో తనకు లభించిన ఈ సత్కారానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మాడుగుల మండల నాయి బ్రాహ్మణ సంఘ సమావేశంలి.



మాడుగుల మండల మేజర్ న్యూస్

మాడుగుల మండలం నాయి బ్రాహ్మణ సంఘ సమావేశం జంపన శివాలయం గుడి దగ్గర సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గౌరవ అధ్యక్షులు ద్రాక్ష వరపు అప్పారావు మండల అధ్యక్షులు గోల్కొండ సన్నీ వైస్ ప్రెసిడెంట్ కాదు లూరి శ్రీను కోశాధికారి సంగరపు సత్యనారాయణ సంఘ డైరెక్టర్లు సంఘ సభ్యులు పాల్గొన్నారు ఈ సమావేశం లో ముఖ్య ఉద్దేశం నాయి బ్రాహ్మణ కు మాడుగుల మండలంలో మీటింగ్ సమావేశాలు నిర్వహించుకోవడానికి హాలు నిర్వహించడానికి ప్రభుత్వం తరపున గ్రాంట్ ఇప్పి%శీ% చ మనీ గౌరవ శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి దృష్టికి తీసుకు వెళ్దాము అని వినతపత్ర%శీ%రూపంలో అందజేద్దామన సభ్యులు తీర్మానించారు నాయి బ్రాహ్మణ యొక్క పలు సమస్యలు కోసం సమావేశంలో చర్చించుకున్నారు

## మార్చి 1న ప్రధమ, 3న ద్వితీయ ఇంటర్ పరీక్షలు.!

### -ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు.!

మెరకముడిదాం ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్.




ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పబ్లిక్ పరీక్షలు మార్చి ఒకటవ తేదీ నుండి, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి మూడు నుండి జరుగుతాయని సోమలింగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఈ. శ్రీనివాసరావు ఒక ప్రకటన లో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని, అయితే ఒక గంట ముందు అనగా 8 గంటలు సమయానికి పరీక్షా కేంద్రానికి విద్యార్థులు హాజరు కావాలని కోరారు. ఈ పరీక్ష కేంద్రంలో గర్భాం ఆదర్శ పాఠశాల విద్యార్థులు, కేజీబీవీ విద్యార్థులు, ఎంఎన్ఆర్ కళాశాల విద్యార్థులు మొత్తం 240మంది విద్యార్థులు పరీక్షలుకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రం నకు విద్యార్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లును గానీ తీసుకు రావద్దని ప్రిన్సిపాల్ ఈ శ్రీనివాస రావు విద్యార్థులకు సూచించారు.

## సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాటుఎం- జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



విజయనగరం క్రైం , ఫిబ్రవరి25, మేజర్ న్యూస్ :

ఎస్.కోట మండలం పుణ్యగిరి శ్రీ ఉమా కోటిలింగేశ్వరర స్వామి మరియు సన్యాసయ్యపాలెం వద్ద సన్యాసేశ్వరస్వామి ఆలయాలకు ఫిబ్రవరి 26న జరిగే శివరాత్రి పర్వ దినాన భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పోలీసుశాఖఏర్పాటు చేస్తున్న బందోబస్తు, భద్రత ఏర్పాట్లును జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మంగళవారం స్వయంగా పర్యవేక్షించారు.ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ మరియు ఇతర పోలీసు అధికారులు పుణ్యగిరి కొండపైకి వెళ్ళి, శివుడ్ని దర్శించుకొని,పూజలు నిర్వహించారు. అనంతరం, ఆలయ పరిసరాల్లో క్యూ లైన్లు ఏర్పాటు, భద్రత ఏర్పాట్లును, సిసి కెమెరాల ఏర్పాటు, వాటి పని తీరును జిల్లా ఎస్పీ స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - శివరాత్రి పర్వదినాన పుణ్యగిరి మరియు సన్యాసయ్య పాలెంకు సుమారు లక్షన్నర భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున, సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు, భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. విజయనగరం మరియు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి నుండి పుణ్యగిరికి వచ్చే ప్రత్యేక ఆర్టీసి బస్సులను పుణ్యగిరి కొండ వరకు అనుమతిస్తామన్నారు. ఆటోలు మరియు వాహనాలను ఎస్.కోట వరకు అనుమతించి, వాటిని పార్కింగు చేసేందుకు ప్రత్యేకంగా కేటాయించిన ప్రాంతాల్లోకి అనుమతిస్తామన్నారు. వాహనాల పార్కింగుకు ఎస్.కోటలోని నందిత హెరిటల్ వెనుక భాగంలోను, పంచాయతీ పార్కు, జి.జె. కాలేజ్ గ్రౌండు, అలంకార్ థియేటరు, మయూరి ఇన్ స్టే హెూటల్ ఎదురుగాగల ఖాళీ స్థలం, ముత్యాలమ్మ దేవాలయం వద్ద ఖాళీ స్థలాలను వాహనాల పార్కింగుకు కేటాయించామన్నారు. పుణ్యగిరి కొండపైనప్రధాన ఆలయం, క్యూ లైన్లు, పుట్టదార, కోటి లింగాల రేవు, దారగంగమ్మ ప్రాంతాల వద్ద బందోబస్తు ఏర్పాటుపై అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేసారు. భద్రత ఏర్పాట్లును పోలీసు అధికారులు పర్యవేక్షించేందుకు పుణ్యగిరి కొండపైన, కొండ దిగువన తాత్కాలిక కంట్రోల్ రూంలను ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు.పుణ్యగిరి మార్గంలోను, ఎస్.కోట పట్టణంలోను ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనాలను డైవర్టు చేసేందుకుపాయింట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ రెగ్యులేషను చేసేందుకు దేవి బొమ్మ జంక్షను నుండి రైల్వే గేటు వరకు, రైల్వే గేటు నుండి పుణ్యగిరి వరకు, ఒన్ వే ట్రాఫిక్ జంక్షను నుండి ప్రకాశం పార్కు వరకు మూడు మూవింగు పార్టీలను ఏర్పాటు చేయాలన్నారు. ఎగ్జిబిషన్స్ నిర్వహించే రైతు బజారు, ఆకుల డిపోల వద్ద కూడాబందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. సుమారు 300మంది పోలీసులు, 100మందిఎన్.సి.సి. క్యాడట్లతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.జిల్లా ఎస్పీ వెంట విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎస్.కోట సిఐ వి.నారాయణమూర్తి, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఎస్.కోట ఎస్ఐలు సిహెచ్. గంగరాజు, శ్రీనివాసరావు, మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్.బి.ఐ. మాజీ గవర్నర్ కు జిల్లా కలెక్టర్ ఆత్మీయ స్వాగతంలి


విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :-



భారత రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావుకు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆత్మీయ స్వాగతం పలికారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్‌లోని డాక్టర్ వై.వి.ఎస్. మూర్తి ఆడిటోరియంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం నగరానికి వచ్చిన ఆయన్ని మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ఆహ్వానించారు. ఈ క్రమంలో దువ్వూరి సుబ్బారావు కలెక్టరేట్ కు వెళ్లి కాసేపు కలెక్టర్ తో వివిధ అంశాలపై మాట్లాడారు. అనంతరం ఏయూకు చేరుకున్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అభ్యర్థులు సహకరించాలి

### -రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్టణం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అభ్యర్థులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని రిటర్నింగ్ అధికారి విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హేరేంధిర ప్రసాద్ కోరారు. మంగళవారం మధ్యాహ్నం ప్రచార ప్రక్రియ గడువు ముగిసిన వెంటనే పోటీలో ఉన్న అభ్యర్థులు అనుసరించవలసిన విధానాలపై అభ్యర్థులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రవర్తనా నియమావళి, పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్ల నియామకంలో అనుమతుల విషయంలో అనుసరించాల్సిన విధానాలపై పలు సూచనలు చేశారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి వ్యవహరించాలని ఎలాంటి సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలింగ్ ఏజెంట్లకు సంబంధించి గుర్తింపు కార్డులు పొందేందుకు ముందుగా ధరఖాస్తు చేసుకుని గుర్తింపు కార్డులు పొందాలన్నారు. పోలింగ్ ఏజెంట్లు పోలింగ్ కేంద్రానికి ఉదయం 7.00 గంటల కల్లా చేరుకోవాలన్నారు. ఓటరు ఎపిక్ కార్డు గాని లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలియజేసిన గుర్తింపు కార్డులను ఓటు వేసే సమయంలో వెంట తెచ్చుకోవాలన్నారు. పోలింగ్ ఏజెంట్ గాని ఓటరు గాని పోలింగ్ బూత్ లోకి మొబైల్స్ , కెమెరాలను తీసుకురాకూడదన్నారు. ఈరోజు సాయంత్రం 4.00 గంటల నుంచి 27-2-2025వ తేది సాయంత్రం 4.00 గంటల వరకు సైలెంట్ పిరీయడ్ గా పరిగణించబడుతుందన్నారు. ఈ సమయంలో బల్క్ ఎస్ఎమ్ఎస్ ల ద్వారా గాని, వాట్సాప్ ల ద్వారా గాని ప్రచారం చేయకూడదన్నారు. అభ్యర్థుల తరపున ప్రచారానికి వచ్చిన వారు నియోజకవర్గంలో ఉండకూడదన్నారు. పోలింగ్ రోజు మరియు కౌంటింగ్ రోజును డ్రై డేగా పాటించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు రెండు వాహనాలను మాత్రమే వినియోగించుకోవాలని వాటికి సంబంధించి ముందస్తు పాసులు తీసుకోవాలన్నారు. అదే విధంగా పోలింగ్ బూత్ నకు 200 మీటర్ల దూరంలో ఓటరు స్లిప్పులను అందజేయువచ్చన్నారు. షామియాలను వేయరాదన్నారు. జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు అభ్యర్థులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి, ఏఆర్వో, బీహెచ్ భవానీ శంకర్, ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి, ఎన్నికల సెల్ అధికారులు, అభ్యర్థులు పాల్గొన్నారు

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రఘువర్మను గెలిపించండి



మునగపాక ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్

మండలంలో నాగులపల్లి, మునగపాక, వడ్రపల్లి, తోటాడ హైస్కూలలో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా రఘువర్మకు మీ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు ఉపాధ్యాయులను కోరారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీచర్స్ కి ఉన్న సమస్యలు తీరాలంటే అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికే చెల్లుతుందనే, రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ మన కూటమి ప్రభుత్వం ఉంది కనుక సమస్యను పరిష్కరించడంలోనూ, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు, కూటమి నాయకులు డొక్కా నాగభూషణం, ముసలి నాయుడు, హై స్కూల్ కమిటీ చైర్మన్ పాలమరశెట్టి మురళి నూకాలయ్య, నాగు, నూక అప్పారావు, వీర వెంకట్రావు, ఆడారి నాయుడు, రమేష్, శివ, శేషు,తదితరులు పాల్గొన్నారు

## అధ్యాపకులతో మద్యం అమ్మించిన చరిత్ర వైసీపీదిలి

### -ఎవరు మంచి చేస్తారో బేరీజు వేసుకుని ఓటేయ్యండి -

### కూటమి బలపరిచిన రఘువర్మను గెలిపించాలన్న గంటాలి



విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :

భవిష్యత్ తరాలకు విద్యా బుద్ధులు నేర్పాల్సిన అధ్యాపకులతో మద్యం షాపుల దగ్గర ఉద్యోగాలు చేయించిన ఘనత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. టీడీపీ కార్యాలయంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం నాడు గురువులను ఘనంగా సత్కరించుకునే సత్ సంప్రదాయాన్ని తెలుగుదేశం పార్టీ తీసుకు వచ్చిందని తెలిపారు. ఎవరి హయంలో విద్యారంగం అభివృద్ధి చెందిందో బేరీజు వేసుకుని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన పాకలపాటి రఘువర్మకు మొదటి ప్రాధాన్య ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అందుబాటులో ఉండే వర్మ పట్ల ఉపాధ్యాయ లోకం సానుకూలతతో ఉందన్నారు. అధ్యాపకుల అభిప్రాయాలకు విలువనిచ్చే విద్యా శాఖ మంత్రి లోకేష్ నేతృత్వంలో ఆ రంగం విశేష అభివృద్ధి చెందుతుందని చెప్పారు.ఊసరవెల్లి మాటల జగన్టీడీపీకి 23 మంది ఎమ్మెల్యేల బలం ఉన్నప్పుడు కనుసైగ చేస్తే ప్రతిపక్ష హెూదా పోతుందని వెటకారంగా మాట్లాడిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు కేవలం 11 మంది ఎమ్మెల్యేల బలంతో ప్రతిపక్ష హెూదా డిమాండ్ చేయడం ఊసరవెల్లిని గుర్తు చేస్తుందని గంటా శ్రీనివాసరావు మండిపడ్డారు. వై నాట్ 175 అంటూ ఎన్నికలకు వెళ్లి 11 సీట్లకు పరిమితమైన జగన్ ప్రజా తీర్పు నుంచి గుణపాఠం నేర్వకపోవడం విచారకరమన్నారు. సభ్యత్వం పోతుందనే తపనతోనే అసెంబ్లీకి హాజరయ్యారు తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాదని మాజీ సీఎం వైఖరిని తప్పు పట్టారు. అయిదేళ్ల అధికారంలో ఓకే ఒక్కసారి మీడియా సమావేశాన్ని నిర్వహించిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఆ మీడియా ద్వారానే ప్రభుత్వంపై పోరాడతానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకప్పుడు వైసీపీ అనే పార్టీ ఉండేదని, తర్వాత చరిత్ర పుటల్లో కలిసి పోయిందని భావితరాల వారు పుస్తకాల్లో చదువుకుంటారని తెలిపారు. వైసీపీ మునిగిపోయిన పడవ అని ఏరోజు ఎవరు ఆ పార్టీ వీడుతారో తెలీని పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. ఆఖరికి ఏ-2 విజయసాయి రెడ్డి కూడా ఆ పార్టీకి గుడ్ బై చెప్పారని, దీనంతటికీ జగన్మోహన్ రెడ్డి ఒక్కరే కారణమన్నారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి పాల్గొన్నారు.

## దోమల మందు పిచికారి

మునగపాక ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్



మండల కేంద్రమైన మునగపాకలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ, లపై సర్పంచ్ దిమ్మల అప్పారావు, మరియు పాలకవర్గం ప్రత్యేక దృష్టితో మంగళవారం ఎస్సీ కాలనీ, సంతబయల కాలువల్లో పూడికతీత పనులు దగ్గరుండి తీయించి, దోమల మందు పంచాయతీ సిబ్బందిచే పిచికారి చేస్తున్నామని సర్పంచ్ అప్పారావు తెలిపారు, మహాశివరాత్రి సందర్భంగా పలు వీధుల్లో అలాగే వీధిలైట్ లు పోయిన స్థానంలో కొత్త గా లైట్లు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు

## గాయపడిన వ్యక్తి మృతి

రామభద్రపురం మేజర్ న్యూస్

మండల పరిధిలో బూసాయవలస గ్రామం వద్ద సోమవారం రాత్రి ఆర్టీసీ బస్సు ఢీకొని గాయపడిన మడక కృష్ణ 60 సంవత్సరాలు చికిత్స పొందుతూ బాడింగి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం రాత్రి 11 గంటలకు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు విజయనగరం నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు రోడ్డు దాటుకుని ఇంటికి వెళ్తున్న మడక కృష్ణను ఢీకొని ఈ ప్రమాదం తలకు తీవ్ర గాయాలు కావడంతో ఇతను బాడింగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై వెలమల ప్రసాదరావు తెలిపారు కేసు నమోదు దర్యాప్తు చేసినట్లు అని తెలిపారు

# ప్రభుత్వ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్










**మునగపాక ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అన్ని ప్రభుత్వ శాఖ, సచివాలయ సిబ్బందితో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సమావేశంలో మండల తహసీల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు, ఎంపీడీవో ఎం ఉషారాణి, ఈఓఆర్డి ఎం సోమరాజు పాల్గొన్నారు, ఈ వీడియో కాన్ఫరెన్స్లో లో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో, వచ్చిన దరఖాస్తులు, రెవెన్యూ సంస్థలో వచ్చిన దరఖాస్తులు, త్వరగా పూర్తి చేయాలని అన్నారు, పెన్షన్ మంజూరు పంపిణీ విషయంలో మర్యాదగా ప్రవర్తించాలని, ప్రజాధికార సర్వే, చిన్న తరహా, కుటీర పరిశ్రమ, వ్యాపార సంస్థలలో సర్వేలు త్వరగా పూర్తి చేయాలని, భూ ఆధార్, రీ సర్వే, అన్ని సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు

# మహా శివరాత్రి కి పెదబొండపల్లి శివాలయం ఘనంగా ఏర్పాట్లు





**పార్వతీపురం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :**

మహా శివరాత్రి సందర్భంగా పార్వతీపురం మండలం, పెదబొండపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నందుఘనంగా ఏర్పాట్లు చేసారు. దర్శనం కు వచ్చే భక్తులందరికిపెద్ద ఎత్తున వేల సంఖ్యలో సుమారు 10 వేల మందికి మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న దాన కార్యక్రమం కూడా జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు . కావున భక్తులందరూ స్వామివారిని దర్శనము చేసుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి వారి యొక్క కరుణా కటాక్షములు పొందాలని మహాశివరాత్రి సందర్భంగా ఎంతో వైభవంగా శివరాత్రి మహోత్సవములు జరుపబడతాయి. బుధవారం కాపారపు వెంకటరమణ ఆధ్వర్యంలో అర్చన, బాస్మభిషేకం, పంచామృత నారికెలా అభిషేకం, భక్తులు కు ప్రత్యేక పసుపు కుంకుమల తోఅభి షేకం జరిపించబడును. భక్తులందరికీ ఎంతో వైభవముగా పూజా కార్యక్రమంలో జరిపింపబడతాయి. అలాగే దర్శనము కొబ్బరికాయలకు గాని, కార్యక్రమం కి గాని ఎటువంటి రుసుము లేదు. కొండపై కొన్ని వందల సంవత్సరాల క్రితం ఎంతో ఆహ్లాదకరమైన స్థలములో కొలువైవున్న శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి, భక్తులందరూ తమ యొక్క జన్మ ధన్యము చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము. సేవకులు కొప్పుల వెలమజిల్లా అధ్యక్షులు,యం పి టి సి మండల పకీరు నాయుడు, రామదండి శ్రీనివాసరావు,భక్తులు ఆలయకమిటీ సభ్యులు గ్రామం ప్రజలు పాల్గొన్నారు

# పోక్సో కేసులో నిందితుడికి 20సం.ల కఠిన కారాగారం, జరిమానా



**విజయనగరం క్రైం , ఫిబ్రవరి25, మేజర్ న్యూస్ :**

విజయనగరం జిల్లా పెదమానాపురం పోలీసు స్టేషనులో 2023 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడు దత్తిరాజేరు మండలం, పెదమానాపురం గ్రామానికి చెందిన మారోజు వెంకటేష్ (25సం.లు)కు పోక్సోప్రత్యేక న్యాయమూర్తి శ్రీమతి కే. నాగమణి గారు 20 సం.ల కఠిన కారాగార శిక్ష మరియు రూ.4000/-లు జరిమానా విధిస్తూ ఫిబ్రవరి 25న తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఐపిఎస్ తెలిపారు.వివరాల్లోకి వెళ్ళితే.. దత్తిరాజేరు మండలం, పెదమానాపురం గ్రామానికి చెందిన ఒక మైనరు బాలిక గజపతినగరం లో ఒక ప్రైవేటు కళాశాలో ఇంటర్ చదువుతున్నట్లు, బస్ పాస్ కోసం తే.29-06-2023దిన విజయనగరంవెళ్ళి తిరిగి ఇంటికి రాలేదని పెదమానాపురం పోలీసు స్టేషన్లో బాలిక తల్లి రిపోర్టు చేయగా పెదమానాపురం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసును పెదమానాపురం పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మిస్సింగ్కాబడిన బాలికను ట్రేస్ చేసి స్టేషన్కు తీసుకువచ్చి, విచారణ చేయగా దత్తిరాజేరు మండలం పెదమానాపురం గ్రామానికి చెందిన నిందుతుడు మారోజు వెంకటేష్ గజపతినగరంలో ఒక ప్రైవేట్ కళాశాలలో టీచరుగా పనిచేస్తూ, పెదమానాపురం గ్రామంలో ట్యూషన్ చెప్పేవాడని, అతని వద్దకు స్కూల్ చదువుతున్న సమయంలో ట్యూషన్కు కోసం వెళ్ళే సమయంలో సదరు బాలికతో పరిచయం ఏర్పరుచుకొని, ఆమెను పెండ్లి చేసుకుంటానని నమ్మించి, ఆమెను తీసుకొని వేరే ప్రాంతానికి తీసుకొని వెళ్ళి హాస్టల్ మరియు అద్దె ఇంటిలో ఉంచినట్లు శారీరకంగా మోసగించినట్లు సదరు విద్యార్థినిపెదమానాపురం పోలీసు స్టేషనులో స్టేట్మెంటు ఇవ్వగా, పెదమానాపురం పోలీసులు పోక్సో చట్టం క్రింద కేసు నమోదుచేసి, దర్యాప్తు చేపట్టారు. ఈ కేసును అప్పటి డిఎస్పీ పి.శ్రీనివాసరావు దర్యాప్తు చేసి, నిందితుడిని అరెస్టు చేసి, కోర్టులోఅభియోగ పత్రంను తే.12-11-2023 దిన దాఖలు చేసారన్నారు.ఈ కేసులో ప్రాసిక్యూషను పూర్తి అయ్యే విధంగా డిఎస్పీ పి.శ్రీనివాసరావు చర్యలు చేపట్టగా, నిందితుడు మారోజు వెంకటేష్ (25 సం.లు) మైనరు బాలికను అపహరణకు గురిచేసి, అత్యాచారంకు పాల్పడినట్లుగా నేరంరుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె. నాగమణి గారు నిందితుడికి 20సం.లు కఠిన కారాగారం మరియు రూ.4000/-ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఐపిఎస్ తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున పోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు మెట్టా ఖజానారావు వాదనలు వినిపించగా, అప్పటి బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో గజపతినగరం జి.ఎ.వి.రమణ, కోర్టు హెడ్ కానిస్టేబుల్ ఎన్. చిన్నయ్య, సి.ఎం.ఎన్. హెచ్ సి సిహెచ్.రామకృష్ణత్వరితగతిన సాక్షులను కోర్టులో హాజరు పర్చారన్నారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష త్వరితగతిన పడే విధంగా పోలీసువారి తరుపున వాదనలు వినిపించి పోక్సో కోర్టు ఇన్చార్జ్ పిపి మెట్టా ఖజానారావు ఇతర అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

# రఘువర్మ గెలుపు ఉపాధ్యాయలకు అవసరం-"కొప్పిశెట్టి"



**నక్కపల్లి ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్:**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కూటమి మద్దతుతో పోటీలో ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ గెలుపు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయులకు ఎంతో అవసరమని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బాలుర ,బాలికల, అంబేద్కర్ గురుకుల పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాల లలో ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో వెంకటేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగుల పక్షాన ఎప్పుడు కట్టుబడి ఉండేదని అందులో ప్రధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటతో కట్టుబడే వ్యక్తిని అన్నారు. ఒక ఉపాధ్యాయురాలుగా పనిచేసిన అనితమ్మను రాష్ట్ర హోం మంత్రిగా గుర్తింపు ఇచ్చారంటే ఆమె పట్ల మీ అందరూ చూపించిన ఆదరభిమానాలేలని అన్నారు. అదే స్ఫూర్తితో రఘువర్మను మరోసారి ఎమ్మెల్సీగా శాసన మండల కి పంపించండి తను ఉపాధ్యాయ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో వారధిగా పనిచేస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏవైతే హామీలు ఇచ్చారో హామీలను తప్పనిసరిగా ఈ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని అందులో సందేహ పడాల్సిన అవసరం లేదని అన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటును రఘువర్మకు వేయాలని కోరారు. ఆయనతోపాటు ప్రచారంలో రాష్ట్ర మహిళ నాయకురాలు, పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల పరిశీలకురాలు ఈతలపాక సుజాత, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురం దాసు నూకరాజు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, టిడిపి నాయకులు వెలగా శ్రీనివాసరావు, మీగడ సత్యనారాయణమూర్తి, ఆకేటి శాంతి, దేవవరపు లోవరాజు, అడ్డూరి లోవరాజు, సర్పంచ్ రెడ్డి వరహాలు, కొప్పిశెట్టి వీరబాబు, నాగిరెడ్డి నరేష్ ,దార్ల కృష్ణ ,ఆకేటి సత్యనారాయణ, స్కూల్ చైర్మన్ శ్రీను పేదిరెడ్డి రమేష్ లతోపాటు పలువురు ఉన్నారు.

# శివరాత్రి సంబరాలలో ఆకతాయిలు - చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు- ఎస్ ఐ పి ప్రసాద్ రావు

**మునగపాక మేజర్ న్యూస్ ఫిబ్రవరి 25**



మండలంలో పలు గ్రామాలలో మహాశివరాత్రి సందర్భంగా ఉదయం పూజలు, మధ్యాహ్నం భారీ అన్న సమారాధనలు, రాత్రి జాగరాలు తో ఎస్సై పి ప్రసాద్ రావు ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు, మహాశివరాత్రి బుధ వారం రాత్రి సమయంలో యువత అనుమతి లేకుండా మైక్ సెట్, డీజే, యువకులు త్రిబుల్ రైడింగ్, ఇవి టీజింగ్, రాత్రి సమయంలో గ్రామాలలో జాగరాలలో యువకులు ఎటువంటి న్యూసెన్స్ చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు, ఎమ్మెల్సీ ఎన్నికలు 27వ తేదీ గురువారం కావున, ఎక్సైజ్ అధికారులు ఆదేశానుసారం 26, 27 బ్రాందీ షాపులు మూసివేత కారణంగా ఎవరైనా అక్రమ మద్యం, బెల్ట్ షాపుల్లో దాడుల్లో దొరికితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ పీ ప్రసాదరావు తెలిపారు, చట్ట వ్యతిరేక పనులు , అసాంఘిక కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తే,100 ఫోన్ నెంబర్ గాని, మునగపాక పోలీస్ స్టేషన్ గాని ఫిర్యాదు చేయాలన్నారు

# శివరాత్రి సందర్భంగా ముస్తాబవుతున్న శివాలయాలు.



**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 25, (మేజర్ న్యూస్).**

నేడు మహా శివరాత్రి సందర్భంగా మండలంలో పలు శివాలయాలు ముస్తాబవుతున్నాయి. ఈ మేరకు మండల కేంద్రంలో ఉన్న శ్రీశ్రీశ్రీ నామాలేశ్వరుని శివాలయం, కైలాసనాథ స్వామి శివాలయం, డుమ్మంగి పంచాయతీ బుద్ధడి గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ పంచముఖేశ్వర స్వామి శివాలయం, బొమ్మ గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ నీలకంటేశ్వర స్వామి శివాలయాలు శివరాత్రి సందర్భంగా ముస్తాబవుతున్నాయి. శివరాత్రి సందర్భంగా భక్తులు రద్దీని తట్టుకునేందుకు వీలుగా శివాలయాల దగ్గర భారికేడ్లను కమిటీ సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి నుండి బుధవారం అర్ధరాత్రి వరకు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు అందుబాటులో ఉన్న శివాలయాలను దర్శించుకుంటారు.





# నేడు, రేపు ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా బ్రాందీ షాపులు సెలవు



**మునగపాక ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా 26వ తేదీ, 27 తేదీలలో బ్రాందీ షాపులను పూర్తిగా బంద్ చేస్తున్నట్లు ఎక్సైంజ్ సి ఐ వై ఎల్ నాయుడు, ఎక్సైంజ్ ఎస్ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు మునగపాక మండలంలో మునగపాక, తోటాడ, నాగవరం, చూచుకొండ గ్రామాలలో బ్రాందీ షాపులు ఉన్నాయని షాప్ నిర్వాహకులు బుధ గురువారాలలో ఎవరైనా అక్రమ మద్యం, బెల్ట్ షాపులు, నిర్వహించిన, దాడులలో దొరికిన వారిపై కఠిన చర్యలు తప్పవని మరియు అక్రమ మద్యం బెల్ట్ షాపు ఎక్కడనుంచి సరుకు తెచ్చారు ఆ షాపును సీజ్ చేస్తామని హెచ్చరించారు, రేపు మహాశివరాత్రి సందర్భంగా రాత్రి సమయంలో మా సిబ్బంది, రైడ్ చేస్తారని దొరికినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సేంజ్ సిఐ వై ఎల్ నాయుడు, ఎక్సైంజ్ ఎస్సై గణేష్ తెలిపారు

# రాజయ్యపేటలో నూకతాత పండుగ

## -రేపే నూకతాత జాతర ..ఘనంగా ఏర్పాట్లు... తరలివస్తున్న కుటుంబాలు... పటిష్టమైన భద్రత.!





నక్కపల్లి : (మేజర్ న్యూస్)

మత్స్యకారుల కులదైవం నూక తాత జాతర కు ఘనంగా ఏర్పాట్లు చేశారు ఉత్తరాంధ్రలో మత్స్యకారులకి అతిపెద్ద జాతర గా చెప్పుకుంటారు ఈ జాతరకు మత్స్యకారులు విద్యుత్ దీపాలంకరణ సంస్కృతి కార్యక్రమాలు క్రీడా పోటీలు సాంఘిక నాటకాలు, పూలరంకరణ, బాణాసంచా కాల్చి చాలా గొప్పగా జాతర చేయడం పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారం. ఆ విధంగా ఈ ఏడాది కూడా మహాశివరాత్రి సందర్భంగా ప్రతి ఏడాది జరుగుతున్న నూక తాత జాతర కు అన్ని ఏర్పాట్లు పెద్ద ఎత్తున గ్రామ పెద్దలు ఆలయ నిర్వాహకులు చేశారు మహాశిరాత్రి తరువాత రోజు బుధవారం అమావాస్య కావడంతో అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలో నూక తాత జాతరను అంగరంగ వైభవంగా జరిపిస్తారు ఈ మేరకు నూకతాత నేపధ్య కథంశ తప్పించెను. మత్స్యకారులు కులదైవంగా భావించి ఈ ఉత్సవమును ఘనంగా నిర్వహిస్తారు. నూక తాత అనగా నూక తాత అనే ఒక సామాన్య మానవుడు ఇతను దైవం సంభూతుడని చెప్పితిరి. నూక తాత ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నక్కపల్లి మండలం బుచ్చిరాజుపేట తాలూకా గ్రామంలో చెందినటువంటి వ్యక్తిగా పూర్వీకులు నుండి చెప్పుకొని వస్తారు. ఇతను ఇంటి పేరు పిక్కి నూకతాత వీరుకు ఇద్దరు అన్నదమ్ములు వాళ్ల పేరు మూలయ్య, పేరయ్య. అప్పుడు ఆ పక్కనే ఉన్నటువంటి మత్స్యకారులు వారిని పిలిచి సాయం పట్టమని మత్స్యకారులు అడిగిరి అప్పుడు నూకతాత వాళ్లు అన్నదమ్ములు అందరూ కలిసి వెళ్లి ఆ వలను లాగితే వల బయటకు వచ్చి ఎక్కువ మొత్తంలో చేపలు సమకూరడం అప్పట్నుంచి దైవంగా భావిస్తారు నూకతాత వారు బుచ్చిరాజుపేట గ్రామంలో దుర్గామాత ఇంటి కుల దైవంగా బావించి పూజలు చేసుకొని నూకతాత వారు ఉండిరి. కొన్నాళ్ళకు ఆ దుర్గామాత నూక తాత ఇంటి దేవత అయింది. నూక తాత వారు పూజారిగా ఉండేవాడు. తదనంతరం పూజారిఅవ్వట వలన పిక్కి నూకతాత వారికి శక్తులన్నీ దుర్గాలమ్మ అమ్మవారు ద్వారా రావడం జరిగినది. కనుక అప్పటితో నూక తాత ఒక దైవ సంభూతుడుగా మారడం అప్పటినుంచి శివరాత్రి సందర్భంగా పండగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న పరిస్థితి. కొన్నాళ్ళకు నూక తాత ఏమి చెబితే అది జరుగుతూ ఉండేది అని ప్రజల్లో ఉన్న నానుడి. ప్రస్తుతం నూకతాత ఇల్లు ఇప్పుడు కూడా అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట నూక తాత ఇంటిలో దుర్గ దేవత గుడి అయింది. అక్కడ ఇంటిలో పుట్ట ఉంటుంది. అందులో పాము పుట్టలో ఉంటుంది చుట్టుప్రక్కల అన్ని ఊరులు, గ్రామాలు నుండి అక్కడికి వెళ్ళి ప్రజలు పూజలు చేస్తారు. కనుక ప్రస్తుతం నూక తాత వారి ఇంటి పేరు వంశీయులందరూ పిక్కి అనే నామం గల వారు తప్పనిసరిగా అక్కడకి వెళ్ళాలి. దుర్గామాత ద్వారా నూకతాత వారికి శక్తులు రావడం జరిగిందని కుల పెద్దలు చెప్పినట్లు నానుడి. కనుక కొన్నిరోజుల తర్వాత అన్నదమ్ములు మరణిస్తారు. అప్పుడు నూక తాత కి రెండు ఎద్దులు ఒక బండి ఉండేది. ఇతను బుచ్చిరాజుపేట చందనాడ గ్రామాల్లో నివాసం ఉండి జీవనాన్ని గడిపేవాడు. నూక తాతకు దుర్గామాత శక్తుల ద్వారా దైవాంసు సంభూతుడు అయినాడు. ఈ వృత్తాంతం ఇలా జరగగా అక్కడ ఉన్నటువంటి కొంతమంది గ్రామస్తుల పిక్కి ఇంటి నామంతో ఉన్నటువంటి వంశస్థులు అందరూ పరిణామ క్రమంలో బ్రతుకుతెరువు కోసం చేపల బండిని నడుపుటకు వృత్తి నేర్చుకుని వేట చేసుకుని జీవనాన్ని గడుపు వస్తున్నారు. వంశస్థులు పితృదేవతలుగా భావించి శ్రీ నూకతాత వారిని, ప్రతి సంవత్సరం దండం పెట్టుకోవడం అనావాయితీగా జరిగినది. ఇలా జరుగుతూ ఉండగా నూకతాత కుటుంబం పిక్కి వారి ఇంటి పితృదేవుడు అయినా శ్రీ నూకతాత అన్నిట్లో కష్టాల్లో సుఖాల్లో ముందు ఉండి ఆదుకోవడం వలన కొన్ని రోజులకు ఇంటి దేవుడు కాస్త రాజయ్యపేట 500 గడపకు ప్రజలకు గ్రామదేవుడు అయినారు. తదనంతరం కొన్ని రోజులు తర్వాత శిష్ట దేవుడు ప్రసిద్ధి చెందిన శ్రీ నూక తాత వారు 20వ శతాబ్దంలో యావత్ విశిష్ట దేవుడైనాడు. ప్రస్తుతం ఈ జాతరను ప్రతి సంవత్సరం మత్స్యకారుల రెండు రోజులు పాటు ఒక గొప్ప జాతరగా చేయడం జరుపుకుంటారు. దేశంలో నలుమూలల నుంచి ఎక్కడ ఉన్నా ఈ పండక్కు కుటుంబాల కుటుంబాలుగా చేరుకుంటారునూకతాత జాతర విశేషం :"పిక్కి నూకతాత జాతరను ఫిబ్రవరి నెల మహాశివరాత్రి దగ్గర పడుతున్న తరుణంలో వారం రోజుల క్రితం ఒక చందనాడ గ్రామానికి శిల్పకారుడుకి శ్రీ నూకతాత ఇచ్చి ప్రతిమను ఇచ్చి రంగు వేయుటకు ముస్తాబు చేయుటకు నూక తాత మూలయ్య పేరయ్య ముగ్గురు విగ్రహాలను ఇచ్చితిరి. ఈ కార్యక్రమం గ్రామానికి ఒక పూజారి నిర్వహించెదరు. మత్స్యకారులు మహాశివరాత్రి తరువాత అమావాస్య రోజున నూకతాతను చందనాడ నుంచి బోయపాడు మీదుగా గరిడీ దాసుడు. భక్తురాలు భక్తుడు మరియు పక్క ఊరి భక్తులు దాసుళ్ళు భజనం బృందం అందరూఅందరూ సమక్షంలో సముద్రం తీరానికి స్నానం చేయించడం కోసం తీసుకొని వెళితిరి. తరువాత నూకతాతని స్నానం చేయించిన తన తదనంతరం యధాతధంగా కార్యక్రమం జరగడం కోసం నూకతాతను గర్భగుడికి తీసుకురావడం జరుగును. కాబట్టి బోయపాడు మీద నుంచి రాజయ్యపేట బొలుసూరు బండి అని ఊరు ప్రారంభం దగ్గరికి తీసుకువచ్చి ఇంటి సాంప్రదాయం ప్రకారం పిక్కి వారి వంశస్థులు ఒక షాపు అరటిపళ్ళు శనపప్పు సమర్పించిన తర్వాత శ్రీ పిక్కి నూకతాత వారిని వంశస్థులు ప్రతిమలను మోసుకొని వస్తారు. ఈ సమయంలో గ్రామస్తులు గ్రామంలోఉన్న మత్స్యకారులు చుట్టుప్రక్కల మండలాలు జిల్లాల నుంచి వచ్చిన భక్తులు, ప్రజలు అందరూ ఒక పంచి నేలమీద పరిచి దాని మీద సపం అనే పేరుతో పక్కకి పండుకొని నిద్రలో ఉంటే వారి మీద శ్రీ నూకతాత ప్రతిమలు పట్టుకొని నూకతాత వంశస్థులు నడుచుకుని వచ్చితిరి. అప్పుడు వీరితో పాటు భక్తులు, భక్తురాలు కూడా శ్రీ రాములు వారి భజన బృందం గ్రామ కమిటీ పెద్దలు నడుచుకుని వచ్చెను. రెండు కిలోమీటర్ల మేర ఈ యాత్ర జరుగుతుంది. నూకతాత భగవత్స్వరూప్ దేవుడు కనుక ఇలా తొక్కుకుంటూ వెళ్ళడం వలన మత్స్యకారులకు కష్టాలు రోగాలు అన్నీ పోయి సంవత్సరకాలంలో జీవితమంతా ఆనందంగా, ఉత్సాహంగా ఉంటామని మత్స్యకారుల్లో చాలా గట్టి నమ్మకం. ఈ ఉత్సవమునకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేస్తుంది. ఈ ఉత్సవమునకు కనీసం 2 లక్షల మంది భక్తుల వరకు వస్తారని నమ్మకం . ఈ నూకతాత జాతరకు మత్స్యకారులు ఎక్కడ ఏ ప్రదేశంలో ఉ న్న తప్పనిసరిగా వచ్చితిరి, ఉత్తరాంధ్రలో అతి పెద్ద మత్స్యకార సాంప్రదాయ జాతర అని చెప్పవచ్చును. కనుక వీరు ఆంత్రోపాలజిస్ట్ శాస్త్రవేత్తలు చేత పూర్తి సమగ్ర పరిశోధన జరిపి ఇలాంటి దైవాంశ సంభూతుడు ఆయన మత్స్యకారుడు ఆయన నూకతాతను ప్రపంచానికి తెలియపరిచే అవసరం ఎంతైనా ఉన్నదని స్థానిక మత్స్యకారులు కుల పెద్దలు చెబుతారు. ఎందుకు సంబంధించి ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా సీఐ కె. కుమార్ స్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.






## కక్షసాధింపుల గురించి మాజీ ఎమ్మెల్యే గణేష్ మాట్లాడటం ఆశ్చర్యకరం

### -జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్



కక్షసాధింపుల గురించి నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మాట్లాడటం చాలా ఆశ్చర్యకరంగా ఉందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ. గత వైసీపీ హయాంలో తాను అనేక సమస్యలపై మాట్లాడితే తన ఇంటి వద్ద గల పందిరిని కూల్చేశారన్నారు. తనకు గల ఫ్యాక్టరీ వద్ద అల్లర్లు సృష్టించలేదా అని ప్రశ్నించారు. తాను గ్రామాల్లో పర్యటించినప్పుడు సమస్యలపై మాట్లాడితే ఆ గ్రామ మహిళలు, చిల్లర వ్యక్తుల చేత బూతులు తిట్టించారన్నారు. కూటమి హయాంలో గత ఎనిమిది నెలల కాలంలో రూ.78 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. ఏళ్ల కాలం అభివృద్ధికి నోచుకోని రోడ్లు ప్రస్తుతం దాని రూపురేఖలు మారాయని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు కక్ష సాధింపులు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు పగల్భాలు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గత ఐదేళ్ల కాలంలో మమ్మల్ని అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టారని, తనపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కేసులను కొట్టివేయడం జరిగిందని వివరించారు. మీ ఐదేళ్ల పాలనలో నర్సీపట్నంలో ఏం అభివృద్ధి చేశారని చెప్పాలని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టేందుకు చూస్తున్నారన్నారు. ఐదేళ్ల పరిపాలనలో మీ నాయకులు, చిల్లర వ్యక్తులతో తిట్టించడం జరిగిందన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే ధ్యేయంగా ముందుకు వెళుతున్నారు తప్పా కక్షసాధింపులు చేయడం ఆయనకు అవసరం లేదని చెప్పారు. అభివృద్ధి కోసం మాట్లాడే అర్హత, స్పీకర్ అయ్యన్నపాత్రుడును విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే గణేష్ కు లేదని, ఇప్పటికైనా చౌకబారు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో పాఠశాల కు మంచి పేరు తీసుకురావాలి.

### -ప్రధానోపాధ్యాయులు ఎస్ వి రమణ రావు.



పలాస,ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్,

విద్యార్థులు చదువు కుంటున్న తమ పాఠశాల కు, వారి తల్లిదండ్రులు కు మంచి పేరు తీసుకురావాలని పలాస మండలం బ్రాహ్మణ తర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వి రమణ రావు కోరారు.బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం మరియు పదవ తరగతి,ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ.. జీవితంలో ఏదైనా సాధించాలంటే పక్కా ప్రణాళికతో పాటు నిరంతర శ్రమ అవసరమని,ఒక్కొక్కరిలో ఒక్కో టాలెంట్ ఉంటుందని దాన్ని తెలుసుకోగలిగితే ఆయా రంగాల్లో మీరే గొప్ప వ్యక్తులు కాగలరని ఎవరూ మిమ్మల్ని మీరు తక్కువుగా అంచనా వేసుకోవద్దని అన్నారు. ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ వి రమణ రావు ఆధ్వర్యంలో జరగగా.. ఉపాధ్యాయ సిబ్బంది ఈశ్వర రావు,మధుబాబు,రమేష్, కొయ్యల శ్రీనివాసరావు,సుధాకుమారి,పద్మలోచనం, జనార్ధన రావు,పద్మ,చంద్రశేఖర్,శివప్రసాద్, యామిని,మెహర్ సుధా,కిషోర్,రజని కుమారి,జ్యోతమ్మ,అరుణకుమారి,క్రిష్ణవేణి, చిన్నారావు,లక్ష్మి భాయి,విష్ణాచారి,మధుసూదన్,రవితేజ,కోటేశ్వరరావు, తులసీరాణి తదితరులు పాల్గొన్నారు

## జయమ్మ వలస మండలంలో ఏనుగులతో భయం చెందుతున్న ప్రజలు.

### -మిల్లులో ధాన్యము బియ్యం బియ్యం తినేస్తున్న వైనం.

గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్).

జియమ్మ వలస మండలం, పెదమేరంగి కూడలి సమీపానగల శ్రీ సాయి గాయత్రి మినీ మోడరన్ రైస్ మిల్లులో సోమవారం అర్ధరాత్రి ఏనుగులు గుంపు బీభత్సం సృష్టించాయి. మిల్లులోకి ప్రవేశించి కిటికీలు, తలుపులు ధ్వంసం చేసి మిల్లులో ఆడించి తినడానికి ఉంచిన బియ్యాన్ని, ఆడించడానికి ఉంచిన దాన్యాన్ని తిని చిందరవందర చేసి వెళ్లిపోయాయి. ఎప్పటి లాగానే మంగళవారం ఉదయం మిల్లు యజమాని అక్కడకు వెళ్లి పరిస్థితిని చూసి తీవ్ర భయాందోళన చెందారు. ఏనుగుల కదలికలపై పరిశీలనల చేయాల్సిన అటవీ శాఖ సిబ్బంది పగలు మాత్రమే గమనించి రాత్రి వేళల్లో అసలు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇది ఇలా ఉంటే ఆ రైస్ మిల్లు పక్కనే జనావాసం నివసించే కాలనీ ఉందని, జరగరానిది ఏమైనా జరిగితే దీనికి భాద్యులు ఎవరని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఏనుగులు తరలిస్తామన్న కూటమి ప్రభుత్వం ఇంకెప్పుడు తరలిస్తారో అని దుయ్యబడుతున్నారు. ఇప్పటికే చాలామంది ప్రాణాలు కోల్పోయారని, చేతికి అందివచ్చిన పంటలను కూడా నాశనం చేసేసాయని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా

### -పోలీస్ అధికారి అధికారి పి రామారావు భారీ బందోబస్తు



గొలుగొండ మండలం ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో పాత మల్లంపేట పంచాయతీ లో శ్రీ శ్రీ ఉమా దార మల్లేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు పుణ్య స్నానాలుచేసేందుకు పాత మల్లంపేట పంచాయతీ ప్రెసిడెంట్ దేవాదాయ శాఖ మరియు పాత మల్లంపేట పంచాయతీ తెలుగుదేశం నాయకులు గడ్డం ఆనంద్ మరియు కమిటీ వారు కలసి ఈ కార్యక్రమం నాకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గొలుగొండ పోలీస్ అధికారి పి రామారావు భారీ బందోబస్తు చేస్తూ బందోబస్తుకొచ్చిన పోలీసు వారికి గుడి ప్రాంగణంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తన తోటి సిబ్బందికి సూచనలు తెలిపినారు

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అభ్యర్థులు సహకరించాలి

### -రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్టణం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అభ్యర్థులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని రిటర్నింగ్ అధికారి విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హేరేంధిర ప్రసాద్ కోరారు. మంగళవారం మధ్యాహ్నం ప్రచార ప్రక్రియ గడువు ముగిసిన వెంటనే పోటీలో ఉన్న అభ్యర్థులు అనుసరించవలసిన విధానాలపై అభ్యర్థులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రవర్తనా నియమావళి, పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్ల నియామకంలో అనుమతుల విషయంలో అనుసరించాల్సిన విధానాలపై పలు సూచనలు చేశారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి వ్యవహరించాలని ఎలాంటి సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలింగ్ ఏజెంట్లకు సంబంధించి గుర్తింపు కార్డులు పొందేందుకు ముందుగా ధరఖాస్తు చేసుకుని గుర్తింపు కార్డులు పొందాలన్నారు. పోలింగ్ ఏజెంట్లు పోలింగ్ కేంద్రానికి ఉదయం 7.00 గంటల కల్లా చేరుకోవాలన్నారు. ఓటరు ఎపిక్ కార్డు గాని లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలియజేసిన గుర్తింపు కార్డులను ఓటు వేసే సమయంలో వెంట తెచ్చుకోవాలన్నారు. పోలింగ్ ఏజెంట్ గాని ఓటరు గాని పోలింగ్ బూత్ లోకి మొబైల్స్ , కెమెరాలను తీసుకురాకూడదన్నారు. ఈరోజు సాయంత్రం 4.00 గంటల నుంచి 27-2-2025వ తేది సాయంత్రం 4.00 గంటల వరకు సైలెంట్ పీరియడ్ గా పరిగణించబడుతుందన్నారు. ఈ సమయంలో బల్క్ ఎస్ఎమ్ఎస్ ల ద్వారా గాని, వాట్సాప్ ల ద్వారా గాని ప్రచారం చేయకూడదన్నారు. అభ్యర్ధుల తరపున ప్రచారానికి వచ్చిన వారు నియోజకవర్గంలో ఉండకూడదన్నారు. పోలింగ్ రోజు మరియు కౌంటింగ్ రోజును డ్రై డేగా పాటించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు రెండు వాహనాలను మాత్రమే వినియోగించుకోవాలని వాటికి సంబంధించి ముందస్తు పాసులు తీసుకోవాలన్నారు. అదే విధంగా పోలింగ్ బూత్ నకు 200 మీటర్ల దూరంలో ఓటరు స్లిప్పులను అందజేయువచ్చన్నారు. షామియాలను వేయరాదన్నారు. జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు అభ్యర్థులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి, ఏఆర్వో, బీహెచ్ భవానీ శంకర్, ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి, ఎన్నికల సెల్ అధికారులు, అభ్యర్థులు పాల్గొన్నారు

## జీడి పరిశ్రమ అనుమతులపై త్వరపడండి

### -ఐటీడిఎ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ





పార్వతీపురం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :

పార్వతీపురం పట్టణ కేంద్రంలో జీడి పరిశ్రమ స్థాపనకు అవసరమైన అనుమతులపై త్వరపడాలని ఐటీడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం తన కార్యాలయంలో జీడీ పరిశ్రమ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో జీడీ పరిశ్రమ ఏర్పాటుకు నిమిత్తం సొసైటీ రిజిస్ట్రేషన్, ఉద్యమ్ ఆధార్, ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ సర్టిఫికేట్ మరియు కావలసిన వసతులను త్వరితగతిన ఏర్పాట్లు చేయాలని అన్నారు..వెలుగు సిబ్బందితో వీడివీకేలన్ని 365 రోజులు పని చేసే విదంగా ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. ప్రస్తుతం చింతపండు,జీడీ బాగా దొరుకుతున్నందున, ప్రతి మండలానికి ఇచ్చిన లక్ష్యాల మేరకు కొనుగోలు చేసి అన్ని వీడివీకేలు లాభాల బాటలో ఉండేలా చూడాలని చెప్పారు. పసుపును కొనుగోలు చేసి ప్రాసెసింగ్ చేసి పసుపు పౌడర్ ను విక్రయించాలని తెలిపారు. జీడీ పప్పు తయారీ కేంద్రానికి జీడిపిక్కలను కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ బి.రాంబాబు, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ కె.చలపతిరావు, ఏపీపీసిబి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బి.కరుణ, జీసీసీ డీఎం .మహేంద్ర కుమార్ , వెలుగు ఏపీడి వై.సత్యంనాయుడు , మునిసిపల్ కమీషనర్ సిహెచ్. వెంకటేశ్వర్లు, ఐటీడిఎ ఏపీఓ మురళీధర్ , వెలుగు ఏపీఎంలు పాల్గొన్నారు.

# హలీం ప్రియులకు గుడ్‌న్యూస్..

## -ఈనెల 27న దిల్ సే హైదరాబాదీ హలీమ్ ప్రారంభం -జగదాంబ వద్ద జుబేర్ సారథ్యంలో ఏర్పాటు






**విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :**

రంజాన్ పండగ వస్తుందంటే చాలు.. అందరి మదిలోను ముందుగా మెదిలేది హలీమ్. హలీమ్ రుచులను ఆస్వాదించే ప్రేమికులున్నారు. విశాఖలో హలీం లవర్స్ కు ప్రముఖ దిల్ సే హైదరాబాదీ హలీం సెంటర్ గుడ్ న్యూస్ చెప్పింది.ఈ ఏడాది హలీమ్ ను ఫిబ్రవరి 27వ తేదీ నుంచి రెడీ చేస్తుంది. దీంతో హలీమ్ రుచులను విశాఖ వాసులు ఆస్వాదించ వచ్చు. మహా విశాఖ నగరంలో హలీమ్ అంటే గుర్తుకు వచ్చేది జగదాంబలోని దిల్ సే హైదరాబాది హలీమ్ సెంటర్ మాత్రమే.ఈనెల 27 నుంచి హలీం సెంటర్ జగదాంబ సెంటర్ లో ప్రారంభించడానికి దిల్ సే హైదరాబాదీ హలీం యజమాని జుబేర్ నేతృత్వంలో అట్టహాసంగా ఏర్పాట్లు పూర్తయ్యాయి.రంజాన్ మాసంలో ముస్లిం సోదరలు ఉపవాసం చేశాక ఎక్కువగా మాంసకృత్తులు నిండిన ఆహారం తింటుంటారు. అందుకే హలీమ్ లో వేసే పదార్థాలలో చిన్న చిన్న మార్పులు అభిరుచికి తగినట్లు మార్చుకుంటారు. హలీమ్ దాదాపుగా ముస్లిం దేశాలన్నింటితో పాటు భారతదేశం లో చాలా చోట్ల చేస్తారు. కానీ హైదరాబాదీ హలీమ్ చాలా ప్రత్యేకం. హైదరాబాద్ హలీం మిగిలిన చోట్ల దొరికే హలీమ్ ల కంటే కారంగా, ఘాటుగా నెయ్యిలో ఊరుతూ మరింత రుచిగా ఉంటుంది. అందుకే దిల్ సే హైదరాబాద్ హలీమ్ బెస్ట్ హలీమ్ అంటుంటారు హలీమ్ ప్రియులు. రంజాన్ నెల మొత్తం విశాఖ నగరంలో ఎక్కడ చూసిన హలీమ్ సెంటర్ లు కనిపిస్తూంటాయి. రోడ్డుపై వెళ్తుంటేనే.. హలీమ్ వాసనకు నోట్లో నీళ్లూరుతూ.. తినేందుకు ఆకర్షిస్తుంటాయి అయితే. విశాఖలో ఎంతమంది ఎన్ని హలీం సెంటర్లు నెలకొల్పినా...... జగదాంబలోని దిల్ సే హైదరాబాద్ హలీం సెంటర్ ప్రత్యేకతే వేరు. మూడు దశాబ్దాలకు పైగా విశాఖవాసుల మనసు దోచుకున్న ఈ హలీం సెంటర్ ఈ ఏడాది కూడా సరికొత్త రుచులతో నగరవాసులను అలరించనుంది. తమ వద్ద లభించే పౌష్టిక విలువలతో కూడిన హలీమ్ ముస్లింలతో పాటు ఇతరులు కూడా ఇష్టంగా తింటుంటారని దిల్ సే హైదరాబాది హలీం యజమాని జుబేర్ చెప్పారు. ఈ ఏడాది చికెన్ మటన్ హలీమ్ రుచులను అందుబాటు ధరల్లో విశాఖ వాసులకు అందజేయనున్నట్లు ప్రకటించారు.



# ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం.



**కొయ్యూరు ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్:**

జ్ఞాన జ్యోతి ఆరు రోజుల శిక్షణ కార్య క్రమము మంగళవారం తో ముగిసింది కార్యకర్తలకు ఐదు రకాల అభివృద్ధి అంశాల మీద పిల్లల యొక్క భావాలు తెలుస్కోవటం లో మెలుకువలు నేర్పించారు.కార్యకర్తలకు ప్రీ రెస్ట్, పోస్ట్ టెస్ట్ పెట్టటం, మరియు ఈ శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్ లను అందించామని సిడిపిఓ విజయ కుమారి తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఏ ఎం ఓ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కె భాస్కర్ రావు హాజరయ్యారని సిడిపిఓ తెలిపారు.అలాగే ఎంఈఓ రాంబాబు, రిసోర్స్ పర్సన్ సురేష్ మాస్టారు,తలుపులు మాస్టారు,నారాయణ మాస్టారు ,సూపర్వైజర్ లు సునీత,కొండమ్మ,మహా లక్ష్మి ,బాలమణి సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ డీఈవో భాను, తదితరులు హాజరయ్యారు.

# ఏపీ స్టేట్ మాస్టర్ బ్యాడ్మింటన్ చాంపియన్ గా ఉష శ్రీ పెద్ది శెట్టి

**అక్కయ్యపాలెం ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్**




విజయవాడ క్లబ్ మైదానం హోరాహోరీగా మారింది. ఏపీ స్టేట్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు జరుగుతున్నాయి. ఎవరూ ఊహించని విధంగా, సింగిల్స్, మిక్స్ డబుల్స్, ఉమెన్స్ డబుల్స్.. మూడింటిలోనూ విజయం సాధించి ట్రిపుల్ క్రౌన్‌ను దక్కించుకుంది ఉక్కు మహిళ %–% పెద్దిశెట్టి ఉషశ్రీఉమెన్స్ సింగిల్స్, మిక్స్ డబుల్స్, ఉమెన్స్ డబుల్స్.. మూడు విభాగాల్లోనూ ఆమె తన అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించింది. విజయం సాధించడమే లక్ష్యంగా ఆమె అడుగులేశిన ప్రతి క్షణం, బాడ్మింటన్ అభిమానులకు ఆదర్శంగా నిలిచింది. ఉమెన్ సింగిల్స్ 50ం లో విజయవాడకు చెందిన ఇంద్రాణిని ఓడించి టైటిల్ గెలుచుకుంది. మిక్స్ డబుల్స్ 50ం లో బి.వి.ఎస్.కె లింగేశ్వరరావుతో కలిసి బరిలోకి దిగిన ఉష, తన నైపుణ్యంతో మళ్లీ విజయాన్ని సాధించింది. ఇక ఉమెన్స్ డబుల్స్‌లో విజయవాడకు చెందిన పద్మతో జతకట్టి, టైటిల్ గెలుచుకోవడం గర్వకారణం.క్రీడల్లోనే కాదు, రాజకీయాల్లోనూ శక్తివంతమైన నాయకత్వం క్రీడారంగంలో అద్భుత ప్రతిభను చూపించిన ఉషశ్రీ, విశాఖపట్నం నగరపాలక సంస్థలో 43వ వార్డు కార్పొరేటర్‌గా కూడా ప్రజాసేవలో రాణిస్తున్నారు. నిస్వార్థ సేవ, నిజాయితీ, పట్టుదలతో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ, విశాఖలో తనదైన ముద్ర వేస్తోంది.జాతీయ స్థాయికి అర్హత %–% మరో మెట్టు ఎదుగురాష్ట్ర స్థాయిలో అద్భుతంగా రాణించిన ఉషశ్రీ, ఇప్పుడు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించింది. గతంలో భారత దేశం తరఫున ఆడిన అనుభవం ఉన్న ఆమె, మళ్లీ జాతీయ స్థాయిలో పతకాలను గెలుచుకునేందుకు సిద్ధమవుతోంది. ఆమె సమర్థమైన శిక్షణ, కఠోర సాధన, మునుపటి అనుభవం.. ఇవన్నీ కలిసి ఆమెను మరింత ఎత్తుకు తీసుకెళ్లనున్నాయి మార్గదర్శకంగా నిలుస్తున్న ఉషస్పోర్ట్స్ అంటే కేవలం ఆటకాదు, అది మన జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తుంది అని ఉషశ్రీ నమ్మకంగా చెబుతుంది. యువ క్రీడాకారులకు ప్రోత్సాహకంగా నిలుస్తూ, తన విజయ గాథతో వారికి స్ఫూర్తిగా నిలుస్తోంది. క్రీడా రంగంలో రాణించాలంటే పట్టుదల, సమయం, శ్రమ ఎంతో అవసరమని ఆమె పేర్కొంటూ, తన అనుభవాలను పంచుకుంటుంది. భవిష్యత్తు లక్ష్యాలు ఉషశ్రీ క్రీడా ప్రస్థానం, రాజకీయ సేవా కలిసి ఆమెను ప్రజల అభిమాన నాయికగా నిలిపాయి. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ బాడ్మింటన్ టోర్నమెంట్లలో పాల్గొని, భారతదేశానికి మరెన్నో పతకాలను అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతోంది. అదే విధంగా, విశాఖ నగర ప్రజల అభివృద్ధికి కొత్త ప్రణాళికలతో పనిచేస్తోంది.ఒక్క మాటలో చెప్పాలంటే.. క్రీడా ప్రపంచంలో, రాజకీయాల్లో, ప్రజాసేవలో ఉషశ్రీ ఓ స్ఫూర్తిదాయకమైన మహిళ. ఆమె ప్రయాణం మరోమందికి మార్గదర్శకంగా నిలిచేలా చేస్తోంది!

# .జ్ఞాన జ్యోతి పై శిక్షణ ఎంతో ఉపయోగకరం.!

## - శిక్షణ తో జ్ఞానం, నైపుణ్యం మెరుగు: ఎంపీడీఓ జి. భాస్కర రావు.!



**మెరకముడిదాం ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్.**

ఆరు రోజులపాటు అంగన్వాడి కార్యకర్తలు ఇస్తున్న జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం విద్యార్థుల సమగ్ర విధ్యాభి వృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు ఎంత జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని పొందాలని అన్నారు. ఎంపీడీఓ భాస్కరరావు శిక్షణ కార్యక్రమం పై పులు సలహాలు సూచనలు అందించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కోర్స్ డైరెక్టర్లు అయిన మండల విద్యాశాఖ అధికారులు ఎం చంద్రశేఖర్, టీ ధర్మ శ్రీను అలాగే మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట్ల.యల్లం నాయుడు, తో పాటు సిడిపిఓ రాజేశ్వరి కి అభినందనలు తెలిపారు. అలాగే తమ విలువైన జ్ఞానాన్ని పంచిన రిసోర్స్ పర్సన్ ఎం. రమేష్ కె.వి కామేష్, ఎ. చంద్రశేఖర్, ముత్యాలప్పుడు, అంగన్వాడి సూపర్వైజర్లు టి శ్రీదేవి లక్ష్మీ లకు ధన్యవాదాలు తెలిపారు. సిఆర్ఎంటి శంకర్రావు కృషిని అభినందించారు. అనంతరం ఎంపీడీవో జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం ఆవశ్యకతను తెలుపుతూ, జ్ఞాన జ్యోతి శిక్షణ శిశు వికాసానికి అవసరమని అన్నారు. పిల్లలు శారీరక మానసిక సామాజిక ఎదుగుదలకు అంగన్వాడీ టీచర్లు పాత్ర కీలకమని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం లో పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు అవసరమైన ఆధునిక పద్ధతులు పైనా, బోధనా సామాగ్రిపై అవగాహన కల్పించడం జరిగింది. పిల్లల ఆరోగ్యం పై అవగాహన కల్పించడం పౌష్టిక ఆహారం అందించడం, ఆరోగ్యకరమైన అపార్ట్మెంట్ ప్రార్థించడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. అంగన్వాడి కార్యకర్తలు ఈ శిక్షణ ద్వారా తమ బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి సిద్ధం కావడం హర్షణీయమని ఎంపీడీఓ భాస్కరరావు అన్నారు.

# 40 కిలోల గంజాయి తో ఇద్దరు నిందితులు అరెస్ట్.మరో ఇద్దరు పరార్.



**పలాస,ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్.**

పలాస రైల్వే స్టేషన్ కు వెళ్లే దారిలో 40 కేజీల గంజాయిని ఇద్దరు వ్యక్తులు అక్రమంగా రవాణా చేస్తుండగా వారిని పట్టుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నామని కాశీబుగ్గ సీఐ పి.సూర్యనారాయణ తెలిపారు.మంగళవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు.ఒడిశా మోహన గ్రామానికి చెందిన బబుల్లా అనే వ్యక్తి ఉదయగిరిలో గంజాయి పండిస్తూ బెంగళూరుకి చెందిన పార్టీలకు కొంతమంది యువకులు ద్వారా పలాస రైల్వే స్టేషన్ నుండి ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తుంటారని తెలిపారు.రాయగడ జిల్లా,జిరా గ్రామానికి చెందిన నరేంద్ర లీమ, గజపతి జిల్లా,సుందర దంగా గ్రామానికి చెందిన లిట్టు రాయిత్,జిల్లు సుందర, ఒరిస్సా గజపతి జిల్లాకు చెందిన బబులా లు ఈ కేసులో నిందితులుగా ఉండగా మంగళవారం నరేంద్ర లిమా,లిట్టు రాయత్ లను అరెస్టు చేయగా మరో ఇద్దరు పరారీలో ఉండడంతో వారిని అరెస్టు చేయాల్సి ఉందన్నారు.వీరి వద్ద నుంచి 19 ప్యాకెట్లలో 40 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.వీరిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నామని సిఐ సూర్య నారాయణ తెలిపారు.

# ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారానికి గాదాకల్పించాలి



**రామభద్రపురం మేజర్ న్యూస్**

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అపరిస్కృత సమస్యలు పరిష్కారానికి ఏపీటీఎఫ్ తరుపున పోటీ చేస్తున్న తనను గెలిపించాలని గాదా శ్రీనివాస్ నాయుడు కోరారు మండలంలో ఏపీ కార్యంలో మంగళవారం ప్రసారం ముగింపు కార్యక్రమం ఏపీ టీఫ్ మండల అధ్యక్షులు బొప్పా రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి తను ఎంతో కృషి చేశానని అంతేకాకుండా తను ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేనని అన్నారు విజయనగరం విశాఖపట్నం శ్రీకాకుళం పార్వతిపురం మన్యం జిల్లాలో ఉపాధ్యాయులు నాకు సంపూర్ణ మద్దతు ఉందని అన్నారు తన విజయానికి డోకా లేదని ఆయన అభిప్రాయం పడ్డారు ఉపాధ్యాయ సంఘ నాయకుడు గణపతి రావు మాట్లాడుతూ శ్రీనివాస్ నాయుడు గెలుపు వలనే ఉపాధ్యాయుల సమస్య పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ ఎన్నికలో మొదట ప్రాధాన్యత ఓటు గాద శ్రీనివాస్ నాయుడుకు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు కే సత్య రావు వసంతల అప్పారావు చింతల వెంకటరావు డోకల రఘురామ నాయుడు విశ్వేశ్వరరావు కాళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు

# కృష్ణ దేవి పేట వైద్య అధికారి ఎన్ హరిప్రవీణ్ వీడ్కోలు కార్యక్రమం

## -పీహెచ్ సీ వైద్య అధికారిణి డాక్టర్ ఎస్ గాయత్రి ఆధ్వర్యంలో



**గొలుగొండ మండలం ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్**

గొలుగొండ మండలంలో పంచాయితీలోకృష్ణాదేవిపేట పీహెచ్ సీ ఐదేళ్ల గా వైద్యాధికారి విధులు నిర్వహిస్తున్న ఎన్.హరిప్రవీణ్ పీజీ మత్తు వైద్యవిద్యార్థిగా సీటు విశాఖపట్నం అంధ్ర మెడికల్ కళాశాలలో ప్రవేశం పొందుటకు అర్హత సాదించారు. దీంతో మంగళవారం అల్లూరిసీతారామరాజు పార్కులో పీహెచ్ సీ వైద్యాధికారిణి డాక్టర్ ఎస్.గ్రాయత్రి ఆద్వర్యంలో వైద్యాధికారికి అత్మీయ అభినందన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పీహెచ్ సీ పరిధిలో గిరిజన మైదాన ప్రాంతాల రోగులకు ఆయన అంకిత భావంతో సేవలందించారని కోనియాడారు. సహోద్యోగులతో కుటుంబ సభ్యులుగా కలిసి మెలిసి సోదరిభావంతో మెరుగైన వైద్యసేవలందించేలా సూచనలు సలహాలు అందించేవారన్నారు. ఈ ప్రాంతంలో వైద్యాధికారి హరిప్రవీణ్ ప్రజలు ,రోగులు మన్ననలు పొందుతూ అందిరి సుపరిచితుడుగా మారారన్నారు. రోగులకు వైద్య సేవలు అందించడమే కాకుండా రోగి పూర్తిగా మెరిగెయ్యేవరకు వైద్య సేవలు అందే విధంగా చర్యలు చేపట్టే వారిని అందరూ కొనియాడారు. అనంతరం పలువురు ఆయనను దుస్సాల్వాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలోస్థానిక వైద్యాధికారిణి ఎస్. గ్రాయత్రి, గొలుగొండ వైద్యాధికారులు శ్యామ్ కుమార్,కీర్తి, డౌనూరు వైద్యాధికారి వరప్రసాద్, హరి ప్రవీణ్ సతీమణి సౌమ్య, విరామ ఆర్ అండ్ బీ ఈఈ కేశవరావు , విరామ హెచ్ ఎం జి.రత్నాజీ, పీహెచ్ ఎన్ ఎల్. సావిత్రి, హెచ్ వీ వరలక్ష్మి, పి.లక్ష్మి, ఎంపీహెచ్వో సత్యనారాయణ, పీహెచ్ సీ వీరితోపాటు చిడిగుమ్మల పి హెచ్చి వైద్యాధికారి మధుసూదన్ రావు ధనుం జయలుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా సాగాలి

## -తహాశీల్దార్ కళ్యాణ చక్రవర్తి. -సిబ్బందికి దిశా నిర్దేశం.



**పలాస,ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్.**

ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా సాగేందుకు సిబ్బంది తగు జాగ్రత్తలు పాటించాలని పలాస మండల తహసిల్దార్ టి కల్యాణ చక్రవర్తి కోరారు.ఈనెల 27వ తేదీన జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అధికారులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు.పలాస మండలంలో తహసిల్దార్ టి కళ్యాణ్ చక్రవర్తి పలాస జూనియర్ కళాశాలలో పోలింగ్ బూత్ ను మంగళవారం పరిశీలించి,ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు ఎలా ఉండాలి ఏమి చేయాలని సిబ్బందికి దిశ నిర్దేశం చేసి ఏర్పాట్లను పక్కాగా చేయాలని ఆదేశించారు.ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పలాస నియోజకవర్గం లో పలాస మండలంలో 280 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 195 మంది,85 మంది మహిళలు ఉన్నారు. వజ్రపుకొత్తూరు మండలంలో 78 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 63 మంది,మహిళలు 15 మంది ఉన్నారు. మందస మండలంలో 178 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 146,మహిళలు 33 మంది ఉన్నారు.పలాస కేంద్రంగా డివిజన్ లోని 8 మండలాలలో ఎమ్మెల్సీ ఎన్నికలు ఏ మండలానికి ఆ మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి నిర్వహించనున్నారు. అయితే డివిజన్ లో 8 మండలాల్లో ఈ ఎన్నికలు జరగనుండగా బుధవారం ఎన్నికలకు సంబంధించి సామాగ్రిని పలాస కేంద్రం నుంచి ఆయా మండలాలకు తరలించనున్నారని తహసిల్దార్ టి కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.దీనికి సంబంధించి ఏర్పాట్లను పక్కాగా చేపడుతున్నామని ఆయన చెప్పారు.ఈ పరిశీలనలో ఆయనతోపాటు ఆర్ఐ ఖగేశ్వరరావు,ఎలక్షన్ డి టి గిరి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ గా రఘువర్మను శాసన మండలికి పంపించండి

## -ఉపాధ్యాయులను అభ్యర్థించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్సీ గా పోటీచేస్తున్న పాకలపాటి రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటు ఏడవ నెంబర్ పై వేసి అత్యధిక ఓట్ల మెజారిటీ తో గెలిపించి శాసన మండలికి పంపించాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర కోరారు. నియోజకవర్గం పట్టణంలోని భాస్కర్ డిగ్రీ కాలేజీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఈరోజు సాయంత్రం స్వయంగా కలుసుకొని ఎన్డీఏ కూటమి మద్దతు తెలిపిన ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటు గా 7వ నంబర్ పై వేసి అత్యదిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు కరపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో భాస్కర్ కాలేజ్ కరస్పాండెంట్ చుక్కా భాస్కర్ రావు, ఉపాధ్యాయులు, టిడిపి సీనియర్ నాయకులు బార్నాల సీతారం, బోను చంటి, కౌన్సిలర్స్ బడే గౌరునాయుడు,కోరాడనారాయణరావు,నాయకులు గుండ్రెడ్డి రవికుమార్, కోలా మధు, డాక్టర్ భాను ప్రసాద్, సారిక గణేష్, సరళ, జనసేన నాయకులు చెందక ఆనీల్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# 20 మద్యం బాటిల్స్ స్వాదీనం: ఎస్సై లోకేష్ కుమార్.!

**మెరకముడిదాం ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్.**



అక్రమ మద్యం ను నిరోధించేందుకు బుదరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ జె.లోకేష్ కుమార్ నిరంతరం స్పెషల్ డ్రైవ్ లను నిర్వహిస్తూనే ఉన్నారు. ఇందులో భాగంగా మంగళవారం అక్రమంగా 20 మద్యం బాటిల్సును తరలిస్తున్న గాతాడ గ్రామానికి చెందిన వ్యక్తిని తమ సిబ్బంది శ్రీను, శ్రీశాంత్ తో కలిసి పట్టుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి ఉన్నట్లు ఎస్సై లోకేష్ కుమార్ తెలియజేశారు.

# రైతుల సంక్షేమం కోసమే ఏపీఎఫ్ఆర్

## ఆధార్‌కు మొబైల్ లింక్ లేకుంటే ఫేస్ అంథెంటికేషన్
## తోటాడ రైతు సేవా కేంద్రంలో జిల్లా వ్యవసాయాధికారి త్రినాధస్వామి



ఆమదాలవలస రూరల్, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్

రైతుల సంక్షేమమం కోసమే ఏపీఎఫ్ఆర్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా వ్యవసాయాధికారి కె.త్రినాధస్వామి అన్నారు. ఆమదాలవలస మండలం తోటాడ రైతు సేవా కేంద్రంలో రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఎఫ్ఆర్ మొబైల్ అప్లికేషన్ ద్వారా ఆధార్‌కు మొబైల్ లింక్ లేని రైతులకు ఫేస్ ఆధెంటికేషన్ చేయడం జరుగుతుందన్నారు. దీనివలన రైతుల రిజిస్ట్రేషన్ సులువుగా జరుగుతుందన్నారు. అందరు రైతులు ఏపీఎఫ్ఆర్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. పీఎం కిసాన్ 19వ విడత నిధులు రైతులకు ప్రభుత్వం జమ చేసినట్లు తెలిపారు. రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యను ప్రభుత్వం నమోదు చేస్తుందని దీనిని ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా పొందాలన్నారు. ప్రభుత్వ పథకాలు, రాయితీలు రైతులకు రావాలంటే ఈ నెంబర్ ఆధారంగానే వస్తావని వెల్లడించారు. గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల్లో ఈ నమోదు కార్యక్రమం చురుగ్గా జరుగుతుందన్నారు. ప్రతీ రైతు తమ వివరాలను అందజేసి నమోదు సంఖ్యను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ భవానీ శంకర్, ఏవో మెట్ట మోహనరావు, వీఏఏ బి.రేణుక, రైతులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి సర్వం సిద్ధం

## ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

శృంగవరపు కోట, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్

మహాశివరాత్రికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని తాసిల్దార్ అరుణ కుమారి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పుణ్యగిరి శ్రీ ఉమా కోటి లింగేశ్వర స్వామి ఆలయానికి, మండలంలోని ధర్మవరం గ్రామం సన్యాసయ్య పాలెం వద్ద గల సన్యాసేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఆర్టీసీ 18 బస్సులను ఏర్పాటు చేసిందని, అదే విధంగా 300 మంది పోలీసులతో సీఐ వి నారాయణమూర్తి భక్తులకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పర్యవేక్షిస్తారని విద్యుత్ శాఖ నిరంతరం విద్యుత్తును సరఫరా చేస్తుందని పంచాయతీ వారు మొబైల్ టాయిలెట్ లను, భక్తులకు మంచినీటిని ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు ఎటువంటి చెత్త ఏర్పడకుండా రోడ్లను శుభ్రం చేసేందుకు అదనపు పారిశుద్ధ సిబ్బందిని నియమించమన్నారు, శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ. మహాశివరాత్రి సందర్భముగా పుణ్యగిరి కి వచ్చే భక్తులకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పుణ్యగిరి గుడి పరిసరాలను, దార గంగమ్మ లోవ మార్గాన్ని భక్తులు దర్శనానికి వెళ్లే మార్గం దర్శనం చేసుకుని కిందకు దిగేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మరో మార్గాన్ని ఆయన పరిశీలించారు. పుణ్యగిరి కి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని శాంతిభద్రతలకు ఎక్కడ ఆటంకం కలగకుండా ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని ప్రతిక్షణం సీసీ కెమెరాలను పర్యవేక్షించాలని సిఐను ఆయన ఆదేశించారు.



# రఘువర్మరాజును అత్యధిక మెజార్టీతో ఆశీర్వదించండి



పూసపాటిరేగ, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:

నిస్వార్థపరుడు, నిరాడంబరుడు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పాకలపాటి రఘువర్మరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించే ఆశీర్వదించాలను కోరుతూ మండలానికి చెందిన తెదేపా, జనసేన పార్టీ కూటమి చెందిన నాయకులు విద్యాసంస్థల్లో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తెదేపాకు చెందిన నాయకులు దల్లి ముత్యాల రెడ్డి, వెంపడాపు సూర్యనారాయణ కూటమి నాయకులతో కలిసి కుమిలి, రెల్లివలస ప్రభుత్వ జక్తి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి ప్రస్తుత ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మరాజు సిట్టింగ్ ఎమ్మెల్సీగా మరలా పోటీ చేస్తున్నందున తిరిగి రఘువర్మరాజుకే మొదటి ప్రాధాన్యత ఓట్లను వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయులను అభ్యర్థించారు. ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న రఘువర్మరాజుకు చెందిన కరపత్రాలను కూడా ఉపాధ్యాయులకు అందించి అధికార పార్టీ తరపున పోటీ చేస్తున్న రఘువర్మరాజును గెలిపిస్తే ప్రభుత్వ పరంగా మరిన్ని కార్యక్రమాలను, ఉపాధ్యాయులకు అపరస్కృతంగా ఉన్న సమస్యలు కూడా పరిష్కారం అవుతాయి అన్న ఆశాభావాన్ని కూటమి నాయకులు ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రెల్లివలస, నడిపల్లి సర్పంచ్ ప్రతినిధులు ఇజ్రోతు ఈశ్వర రావు, లంకలపల్లి శ్రీనివాసరావు, గౌతమ్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ రామకృష్ణ, జనసేన నాయకుడు మహంతి శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ పై సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం



పూసపాటిరేగ, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:

ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ నేతలు వారి సింబల్స్ ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ స్థలాల్లో ఉండకూడదు అన్నది ఎన్నికల కమిషన్ ఆదేశం. కానీ పూసపాటిరేగ మండలంలోని కుంగిలి సచివాలయం వన్ లో సచివాలయం భవంతుపై మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి సింబలు ఉన్నప్పటికీ సచివాలయ కార్యదర్శి గాని, సిబ్బంది గాని తమకు పట్టదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. దీనితో కుమ్ములు పంచాయతీకి చెందిన తెదేపా నాయకుడు దల్లి గౌతమ్ రెడ్డి తన అనుచరులతో కలిసి సచివాలయం పై జగన్మోహన్ రెడ్డి సింబల్ ఉండడం కోడిగుల్లంగనే అవుతుందంటూ సచివాలయంలో మంగళవారం ఫిర్యాదు చేశారు. సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్ అయిన రేణుక కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ ఎందుకు తొలగించలేదంటూ నాయకులు సిబ్బంది ని ప్రశ్నించారు. కోడ్ మలు చేయకుండా ఇదే పక్షపాత వైకిరావాలనిపిస్తే ఉన్నతాధికారులు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు ఈ సందర్భంగా సిబ్బంది ముందు నాయకులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.



# తమ్మి నాయుడు విద్యాసంస్థలో మెగా రక్తదాన శిబిరం

పాలకొండ, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్

తమ్మి నాయుడు విద్యాసంస్థలు పాలకొండ జాతీయ సేవా శిబిరం కార్యక్రమం లో భాగంగా మెగా రక్తదాన శిబిరం ను సీతంపేట సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ యశ్వంత్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రజలకు రక్తం అవసరం చాలా ఎక్కువ అని ఆ లోటు పూడ్చటానికి ప్రభుత్వ ఆసుపత్రి పాలకొండ మరియు రెడ్ క్రాస్ శ్రీకాకుళం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన రోగులకు రక్తం అందించబడుతుందని అన్నారు. రక్త దానం చేసిన విద్యార్థిణీ, విద్యార్థులను, అధ్యాపకులను మరియు పశు వైద్య సిబ్బందిని అభినందించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శివ్వాల మన్మధరావు సమక్షంలో



తమ్మినాయుడు కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మరియు పాలకొండ నియోజకవర్గపు పశు సంవర్ధక శాఖ సిబ్బంది మొత్తం 126 మంది రక్తదానం చేశారు. జిల్లా కలెక్టర్ సూచనలు అనుసరించి నేను సైతం రక్తదాన కార్యక్రమంలో భాగంగా పాలకొండ లో చేపట్టటం జరిగిందని డా. మన్మధరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం చంద్రమౌళి,ఏ డి లు డా. పి. మాణిక్యారావు, బి శ్రీనివాస్,కళాశాల ప్రిన్సిపాల్ ఏ తిరుపతిరావు, జి అశోక్ కుమార్, ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఎన్ సన్యాసిరావు, రెడ్ క్రాస్ ప్రతినిధులు కే సత్యనారాయణ, పెంకి చైతన్య కుమార్, డాక్టర్ రవీంద్ర,డాక్టర్ చిరంజీవి, డా. చైతన్య శంకర్, డా. సిద్ధార్థ, డా. శంకరరావు, డా. సంతోష్ కుమార్,ఎన్. ఎస్. ఎస్ పిఓలు జి.సత్యనారాయణ, బి నారాయణరావు, వి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణ



ఆమదాలవలస, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్

ఆమదాలవలస పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహిస్తున్న జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమాలను మంగళవారం డీఈవో తిరుమల చైతన్య పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో విద్యను అందించాలని సూచించారు. ప్రాథమిక విద్యను చిన్నారులకు అందించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. పిల్లల్లో సమగ్ర అభివృద్ధి ప్రాముఖ్యత పెంపొందించే వివిధ సామర్థ్యాలపై శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు. సెక్షన్ లో నేర్చుకున్న అంశాలను చిన్నారులకు తెలియజేయాలని తెలిపారు. ప్రాథమిక విద్యలో అంగన్వాడి కేంద్రాల పాత్ర ఎంతో ఉందన్నారు. ఈ పరిశీలనలో ఎంఈఓ రాజేంద్రప్రసాద్, టింగ రాజు, ఐ సి డి ఎస్ పి ఓ అనూరాధ, సూపర్ వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థి రఘువర్మ ను గెలిపించండి

పాలకొండ, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్

కూటమి అభ్యర్థి పాకాలపాటి రఘువర్మ ఎమ్మెల్సీగా గెలిపించండి అని పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా వివిధ పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి కూటమి అభ్యర్థి పాకలపాటి రఘువర్మ తరపున ప్రచారం చేసిన ఆయన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మీ గొంతుకగా పనిచేసే వ్యక్తి అయిన రఘువర్మ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వెయ్యాలని కోరారు అనంతరం కూటమి కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ప్రజాసమస్యలపై మాట్లాడాలంటే ప్రతిపక్ష నాయకుడి హోదా కోసం మాట్లాడటం వైసీపీ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి సబబు కాదు అని నిమ్మక జయకృష్ణ అన్నారు అసెంబ్లీకి వచ్చిన జగన్ మెహన్ రెడ్డి 15 నిముషాలు కూడా అసెంబ్లీలో ఉండకపోవడం దారుణమని అన్నారు వైసీపీ అధినేత జగన్ అసెంబ్లీ లో వ్యవహరించిన తీరుపై విమర్శలు గుప్పించారు గవర్నర్ ప్రసంగం అవుతుండగా ప్రతిపక్ష హోదాకోసం వైసీపీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పోడియం వద్దకు రావడం ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అని నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే అసెంబ్లీలో చర్చించాలని వైసీపీ అధినేత జగన్ కు హితవు పలికారు.



# అమ్మ పాదస్పర్శకు పరితపించిన భక్తకోటి

## ఐదో వారం కూడా అంతులేని జనం
## భక్త జనంతో పోటెక్కిన శంబర గ్రామం
## వనం గుడి వేప చెట్టుకు ప్రత్యేక పూజలు



మక్కువ, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:-

శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో భాగంగా ఐదో మంగళవారం కూడా శ్రీ పోలమాంబ అమ్మవారిని దర్శించుకునేందుకు అంతులేని జనం శంబర గ్రామం విచ్చేశారు. శ్రీ పోలమాంబ అమ్మవారి పాదస్పర్శకు భక్తజనం పరితపించి పోయారు. ఐదవ మంగళవారం కూడా భక్తులతో వనం గుడి , చదురు గుడులు కిటికిటలాడాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో శంబర గ్రామం పోటెత్తింది. పవిత్ర గోముఖీ నదిలో స్నానమారించి , అమ్మవారికి భక్తుల ప్రత్యేక పూజ అందించారు. వనం గుడి వద్ద గల అమ్మవారి ప్రతిరూపమైన వేప చెట్టుకు భక్తులు ప్రత్యేక పూజలు సమర్పించారు. మహిళా భక్తులు అమ్మవారి వేప చెట్టు వద్ద భక్తి శ్రద్ధలతో దీపాలు వెలిగించారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు దేవదాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. ఉచిత దర్శనం, ప్రత్యేక దర్శనం, శీఘ్ర దర్శనం క్యూ లైన్ల ద్వారా భక్తులు వెళ్లి పోలమాంబను దర్శించుకున్నారు. క్యూ లైన్లు ఇంకా కొనసాగించడంతో భక్తులు సౌకర్యవంతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకునే భక్తులతో వనం గుడి , చదురుకుడిల వద్ద క్యూలైన్లు కిటకిటలాడాయి. తల నీలాలు సమర్పించుకునే భక్తులు దేవదాయ ధర్మాదాయ శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక కేశఖండన ప్రదేశంలో సమర్పించుకున్నారు. అధిక శాతం మంది మహిళా భక్తులు అమ్మవారికి ముడుపులు మొక్కుబడులు చెల్లించుకున్నారు. సాలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్, రామకృష్ణ భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించారు. మక్కువ ఎస్ఐ, వెంకటరమణ తమ సిబ్బందితో కలిసి ట్రాఫిక్ నియంత్రణ చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఐదవ వారాన్ని పురస్కరించుకొని ఆలయ కార్యనిర్వహణాధికారి వివి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది భక్తులకు తాగునీటి సరఫరా చేశారు.



# జాబ్ మేళాలో 35మంది ఎంపిక



సీతంపేట ఫిబ్రవరి 25మేజర్ న్యూస్

సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో మంగళవారం సీతంపేట వైటీసీలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు 50 అభ్యర్థులు హాజరయ్యారు. వీరికి కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి 35 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన వారు నెల్లూరు, హైదరాబాద్ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేయవలసి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్ కాలేజ్ కోఆర్డినేటర్ వెంకట రమణ, కంపెనీల హెచ్ఆర్ లు తదితరులు పాల్గొన్నారు.

# గాజువాకలో పతివాడ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్

పూసపాటి రగ' నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన తెదేపా నాయకుడు, రాష్ట్ర దేదేపా కార్యదర్శి పతివాడ తమ్మి నాయుడు తెదేపా కూటమి మద్దతుతో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కి పోటీ చేస్తున్న పాకలపాటి రఘువర్మరాజును గెలిపించాలను కోరుతూ గాజువాకలో ఎమ్మెల్సీ సహచర నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్సీ రఘువర్మరాజును గెలిపిస్తే కూటమి ప్రభుత్వం తరపున ఉపాధ్యాయ సమస్యలను సానుకూలంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా పలు విద్యాసంస్థల్లో ఉన్న ఉపాధ్యాయులు కలిసి అభ్యర్థించారు. మొదటి ప్రాధాన్యత ఓటును రఘువర్మరాజుకు వేసి అత్యధిక మెజార్టీని సాధించేందుకు ఉపాధ్యాయులు తమ వంతు సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా తమ్మి నాయుడు కోరారు.



# పరిశుభ్రత పాటించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం
## ఎంపీడీవో ఎస్ రామకృష్ణ



బాడంగి, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:

మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లోన గల ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం, వేడి నీళ్లు త్రాగడం, పరిశుభ్రమైన వేడి వేడి ఆహారమును తీసుకోవడం ద్వారా ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు మంగళవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈమధ్య విలియం గులియన్ బారి సింద్రోమ్ ఒక అరుదైన తీవ్రమైన నాడీ సంబంధిత వ్యాధి మన శరీరంలో రోగనిరోధక వ్యవస్థ నరాలపై దాడి చేయడం వలన వచ్చే వ్యాధి దీని కారణంగా కాళ్లు చేతులు బలహీనపడటం,చలనం తగ్గిపోవడం కొన్నిసార్లు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కలుగుతాయని ఈ వ్యాధి బ్యాక్టీరియా మరియు వైరస్ ద్వారా సంక్రమిస్తుంది కలుషితమైన ఆహారం కలుషితమైన నీరు త్రాగటం వలన వచ్చే అవకాశం ఉన్నదని. పైన తెలిపిన లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించాలి అని ఆయన అన్నారు చికిత్సలో అశ్రద్ధ కనపరిచిన యెడల ఊపిరితిత్తుల మీద బ్యాక్టీరియా మరియు వైరస్ దాడి చేయడం వలన మనిషి మరణించడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నవి అని చికిత్స ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తిస్తే దీని ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు అని ఆయన సూచించారు ప్లాస్మా ఎస్పే%శీ%జీ థెరపీ. ఇమ్యునో గ్లోబల్ థెరపీ వంటి పద్ధతులు ఉపయోగిస్తారు. చికిత్స పూర్తిస్థాయిలో తీసుకున్న ఎడల నరాల బలహీనత నుండి నెమ్మదిగా పూర్తిస్థాయిలో కోలుకోగలరు అని ఆయన అన్నారు తీసుకోవలసిన జాగ్రత్తలు మొదటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య పరీక్ష చేయించుకోవాలి. చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. పరిశుభ్రమైన ఆహారాన్ని మరియు త్రాగునీటిని తీసుకోవాలి. 100 డిగ్రీల సెల్సియస్ వరకు కాచి చల్లార్చిన నీరు తాగడం ద్వారా 100% ఈ వ్యాధిని నివారించవచ్చు అని తెలిపారు.

## పోలాకి మండలం జొన్నం గ్రామంలో యువ నాయకులు
# డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పర్యటన



పోలాకి ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :-

పోలాకి మండలం జొన్నం గ్రామంలో ఇటీవల పెళ్లి వేడుకలు జరుపుకున్న కంబాల హరి దంపతులను యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఆశీర్వదించారు. అలాగే జొన్నం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బోర శ్రీరామ్మూర్తి ని మరియు దిర్గాశి రామారావు ని పరామర్శించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అలాగే మాజీ డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరావు, ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు,ఎంపీటీసీ బావన వైకుంఠరావు, సర్పంచ్ యెన్ని వెంకటేష్, సోమరాజు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## పిఎం కిసాన్ 19వ విడత నిధులు విడుదలపై
# పూడివానిపాలెం గ్రామం రైతులు హర్షం

లక్కవరపుకోట, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:

పిఎం కిసాన్ 19వ విడత నిధులు విడుదలడంతో లక్కవరపుకోడ మండలం పూడివాని పాలెం గ్రామానికి చెందిన రైతులు గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎల్ కోట మండల బిజెపి అధ్యక్షులు కోన మోహన్ రావు పాల్గొని మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతులు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో పెట్టుబడి సాయం లేక సకాలంలో పంట చేతికి రాక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉండేదని కానీ



మోడీ మోడీ ప్రభుత్వం పీఎం కిసాన్ పథకాన్ని ఒక యజ్ఞంలో అమలు చేసి సకాలంలో రైతులకు ఆర్థిక సాయం చేసి ప్రతి రైతుకు అండగా నిలుస్తుందని తెలియజేశారు. అంతేకాకుండా ఈ ఆర్థిక సహాయాన్ని ఈ మధ్యకాలంలో 6000 నుంచి10000 వరకు పెంచినందుకు ఒక రైతుగా నేను కూడా మోడీ ప్రభుత్వానికి రుణపడి ఉంటానని తెలియజేశారు. ఈ సమావేశంలో లక్కవరపుకోట మండల బిజెపి అధ్యక్షులు కోన మోహన్ రావు, మరియు మండల ప్రధాన కార్యదర్శులు ఎల్ చంద్రరావు , టివివి సత్యనారాయణ , సీనియర్ నాయకులు మరియు మాజీ స్టేట్ కౌన్సిలర్ మెంబర్ జి సత్యనారాయణ, మండల కార్యదర్శులు ఎస్ కిరణ్ , ఎస్ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అంగన్వాడి శిక్షణా శిబిరంజ్ఞానజ్యోతి పైన
# శిక్షణ ఇచ్చిన రిసోర్స్ పర్సన్‌లు



తెర్లాం ఫిబ్రవరి 25(మేజర్ న్యూస్):

ఈనెల 18 నుంచి ప్రారంభమైన అంగన్వాడీ శిక్షణా శిబిరం మంగళ వారం తో ముగిసింది. స్థానిక జెడ్.పి. ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన జ్ఞాన జ్యోతి శిక్షణలో 5గురు రిసోర్స్ పర్సన్ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యా శాఖాధికారి జె. త్రినాథ్ రావు మాట్లాడుతూ పూర్వ శిశు విద్యపై న ప్రీస్కూల్ పిల్లలకు ఏ విధమైన విధ్య అందించాలన్న పలు అవింశా లను తెలియ జేశారు. అదేవిధంగా రిసోర్స్ పర్సన్ లు పలు రకాల అంశాలను ఎ. శ్రీనివాస రావు ఎం. త్రినాథ నాయుడు కె. సత్య నారాయణ ఉషారాణి వెంకటలక్ష్మి లుఅందించారు. ప్రైమరీ స్కూల్ పిల్లలకు అభ్యాసన సామర్థ్యం పెంపొందించే దిశగా చర్య లు తీసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా అంగ్నవాడి కేంద్రాలు బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఈ శిక్షను అందించిందని బాడంగి ఐ.సి.డి.ఎస్. పి. ఓ రాజ్యలక్ష్మి తెలియ జేశారు. మంచి ఫలితాలు వస్తాయని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఐసీడీఎస్ సూపర్ వైజర్ లు ఉషారాణి వెంకటలక్ష్మి 87 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామరాజు ట్రస్ట్ వారు ఉచితంగా పరీక్ష సామగ్రి పంపిణీ



సారవకోట, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:

సారవకోట మండలం చిన్న కిట్టాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుకుంటున్న 10వ తరగతి విద్యార్థులకు మార్చే నెలలో జరగబోవు పబ్లిక్ పరీక్షలకు పరీక్ష సామాగ్రి ఉచితంగా పాతపట్నం కు చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారసెల్లిరామరాజు ట్రస్ట్ వారు మంగళవారం పంపిణీ చేశారు పాతపట్నం మండలం రొంపి వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల ఇండాస్ పరీక్షలో ప్రతిభ కనబరిచి తృతీయ స్థానం సంపాదించినందున చిన్న కిట్టాలపాడు హై స్కూల్ 9వ తరగతి చదువుకున్న విద్యార్థి కే హర్షవర్ధన్ ఈ ట్రస్ట్ తరఫున తల్లిదండ్రులకు విద్యార్థికి అభినందించారు అలాగే విశ్రాంత గ్రేడ్ వన్ తెలుగు పండితులు వందన శ్రీనివాసరావుకు సాలువ కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల హెచ్ఎం ఏ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఎంఈఓ ఎంవి రమణ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందివిద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని ఉపాధ్యాయులకు పాదాభివం దనాలు చేయడం జరిగింది.

## భక్తి శ్రద్ధలతో శ్రీ స్వయం వర కళాపార్వతి హెూమం నేడు అన్నసమారాధన

లక్కవరపుకోట, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:

మండల కేంద్రం లోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయములో శివరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యములో ఉదయం భక్తి శ్రద్ధలతో శ్రీ స్వయం వర కళా పార్వతి (కాత్యాయని మాత ) హెూమాన్ని నిర్వహించారు కాత్యాయని మాత



వ్రతాన్ని ఆచరించడము వలన వివాహం సంతానలోపము భార్యాభర్తల మధ్య అన్యోన్యతా కుజగ్రహ దోషాల నివారణకు శ్రేయాస్కారం అని శ్రీహరి శర్మ తెలిపారు అలాగే సుబ్రమణ్యస్వామి స్వామి అభిషేఖం అర్చన నిర్వహించారు సాయంత్రం ఆదిత్య హృదయ పారాయణం నిర్వహించారు బుధవారము మహా శివరాత్రి సందర్భంగా ఉదయం నుంచే సామూహిక రుద్రాభిషేకాలు రుద్ర హెూమం నిర్వహిస్తామని మధ్యాహ్నం శ్రీ గురుబృందం సభ్యులు గ్రామస్థుల సహకారంతో అన్నసమారాధన ఏర్పటు చేసామన్నారు అలాగే సాయంత్రం కోటి ద్వీప ప్రజ్వలన శివార్చన బిల్వార్చన వంటి పూజాకార్యక్రమాలు వుంటాయని ఆయన తెలిపారు.

## కొట్యాడ వున్నత పాఠశాల విద్యార్థులకు విశాఖ కంటి ఆసుపత్రి ఆద్వర్యములో
# వైద్య పరీక్షలు

లక్కవరపుకోట, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:



మండలములోని కొట్యాడ జిల్లా పరిషత్ వున్నత పాటశాలలో మంగళ వారం విశాఖ కంటి ఆశుపత్రి విశాఖ పట్నం వారిచే విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా కంటి కంటి చూపు లోపాలు వున్నవారిని గుర్తించి వారికీ ఉచిత కళ్లద్దాలు అందజేస్తామని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారని ఎచ్ ఎం పద్మావతి తెలిపారు పాఠశాలలో ఈ ఉచిత క్యాంపు ను ఏర్పాటు చేసిన విశాఖ కంటి ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.



**సారవకోట మండలం అవలంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ మల్లేశ్వర స్వామి వరాలయం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా సర్వాంగ సుందరముగా వివిధ రకాల పుష్పాలతో అలంకరించినట్లు అర్చకులు తెలియపరిచారు.**

# మహిళల ఆర్థికాభివృద్ధికి బ్యాంకులు తోడ్పాటు
## - యూనియన్ బ్యాంకు మేనేజర్ అశోక్ కుమార్ వెల్లడి
### లబ్బ గ్రామంలో ఆర్థిక అక్షరాశ్యత పై మహిళలకు అవగాహన

కొత్తూరు ఫిబ్రవరి 25(మేజర్ న్యూస్ )

కొత్తూరు మండలం లబ్బ పంచాయతీ కేంద్రం లో భారతీయరిజర్వ్ బ్యాంక్ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్మరియు కర్నూలు కు చెందిన సొసైటీ ఫర్ సోషల్ట్రాన్స్ఫర్ మేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ నేతృత్వం లోహిరమండలం కు చెందిన ఆర్థిక అక్షరాశ్యత కేంద్రంఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాశ్యత వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ అశోక్ కుమార్మాట్లాడుతూ పొదుపే లక్ష్యం గా మహిళలు ముందుసాగా లని, పొదుపు మహిళలు ఆర్థిక స్వాలంబన కుతోడ్పాటు చేకూరుతుందని అన్నారు. పొదుపు ఆవశ్యకతను ఆయన మహిళలు వివరించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి బ్యాంకులు ఎల్లప్పు డూ సహకరిస్తాయని, కానీబ్యాం కులు అందించే సహకారాన్ని ప్రణాళికా బద్ధం గా వినియోగిస్తే



ఆర్థికాభివృద్ధి వేగంగా జరుగుతుంద న్నారు.గ్రామంలో కొంతమంది మహిళలు సరైన ప్రణాళికతో ముందుకు వస్తే బ్యాంక్ నుండి రుణ రూపంలో ఆర్థిక సహాయం అందిస్తామని ఆయన వెల్లడించారు. గిరిజన ప్రాంతంలో చింతపండు ఎక్కువ లభించే చోట ఏదైనా ఒక యస్ హెచ్ జి పిక్కతీసి కేక్ ల రూపంలో వ్యాపారం చేయడానికి ముందు కు వస్తే యూనియన్ బ్యాంక్ ఋణం తోపాటు మిషనరీ కొనుగోలు, మార్కెటింగ్ సదుపాయంమేనేజర్ సభ్యులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు హేమలత, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రికి ముస్తాబైన ఉమా పాలేశ్వరుడు





సంతబొమ్మాళి, ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్ :

మండల కేంద్రం సంతబొమ్మాళి కోవెల జంక్షన్ లో వెలసిన శ్రీ ఉమా పాలేశ్వరస్వామి ఆలయం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రంగులతో సుందరంగా ముస్తా భయ్యాంది .ఉమా పాలేశ్వర స్వామి ఆలయం తో పాటు దుర్గా అమ్మవారు ఆలయం, నవ గ్రహాలు ఆలయం, రాహు కేతువు, పార్వతి ఆలయం లకు రంగులు వేసి విద్యుత్ దీపాలుతో సుందరంగా అలంకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో పలువురు భక్తులు సహకారం తో ఆలయం సుందరంగా రూపుదిద్దికుంది. శివరాత్రి వచ్చిందంటే శివునికి అభిషేకాలు, ఉపవాసాలు, జాగారాలు ఇక్కడ ప్రత్యేక తలు. దాదాపు 200 సంవత్సరాల క్రితం స్వయంబు లింగం తో వెలసిన శ్రీ ఉమాపలేశ్వరుడు ఆలయం గ్రామ పంచాయతీ పరిధిలో ని భక్తులు తోపాటు మండలం చుట్టూ పక్కల గ్రామాలకు చెందిన భక్తులు, ఇక్కడ నుండి వలస పోయి ఒడిస్సా లో నివాసం ఉంటున్న భక్తులు అందించిన సహకారం తో సుందరంగా రూపు దిద్దు కొంది. ఈ పర్వదినం సందర్భంగా ఉమా పాలేశ్వర స్వామికి బుధవారం ప్రత్యేక పూజలు,లింగోద్భావ కార్యక్రమం, భజనలు, సాంకృతిక కార్యక్రమాలు జరగనున్నాయి.

# అంగన్వాడీలకు 6 రోజుల శిక్షణ




లక్కవరపుకోట, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:

మండలములోని ఏపీ మోడల్ స్కూల్ లో అంగన్వాడీలకు 120 రోజుల శిక్షణలో భాగంగా 6 రోజులు ఆఫ్ లైన్ తరగతులు ఎల్ కోట ఎం ఈ ఓ 2 అదర్యములో మంగళ వారం తో ముగిసాయి ఈ ఆరు రోజుల్లో పిల్లలో అభ్యసన అభివృద్ధి మెరుగు పరుచుట 3 నుంచి 6 ఏండ్ల వయసు గల పిల్లల్లో సమగ్ర అభివృద్ధి ని ఎలా సాదించాలి అనే విషయాల పై ఈ నెల 18 నుంచి 25 వ తేదీ వరుకు ఐ సి డి ఎస్ మండల విద్యాశాఖ సంయుక్తముగా ఈ తరగతులు నిర్వహించినట్లు ఎం ఈ ఓ తెలిపారు ఈ కార్యక్రమం లో ఐ సి డి ఎస్ సూపర్వైసర్ మండల విద్యాశాఖ అధికారులు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోగేశ్వర ఆలయ రహదారిలో చెత్త తొలగింపు





పాతపట్నం మేజర్ న్యూస్:
ఫిబ్రవరి 25:

శివరాత్రి సందర్భంగా పాతపట్నం జోగి కొండపై వెలసిన జోగేశ్వర ఆలయానికి భక్తులు వెళ్లేందుకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందుస్తుగా రహదారిని పాతపట్నం నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ సలాన శరత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాదికూడా రహదారిని బాగు చేయించారు. మెట్లు మీద చెత్తను, పిచ్చి మొక్కలను తొలిగించారు. అలాగే వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అలాగే త్రాగునీరు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు

బొబ్బిలి ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి, రెవిన్యూ మరియు పంచాయతీరాజ్ కార్యాలయ సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించినట్లు బొబ్బిలి ఆర్డిఓ జే వి ఎస్ ఎస్ రామ్మోహన్ రావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం శ్రీ వేణుగోపాల మున్సిపల్ హైస్కూల్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎలక్షన్ డిటి గౌరీశంకర్, ఎంపిడిఓ పి రవికుమార్ తదితరులు హాజరయ్యారు.